తెలుగు మాసపత్రిక

# కమలవాణి
# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52


సంపుటి : 26 సంచిక : 9 సెప్టెంబరు 2025



● మోడీ సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



● భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం పర్యటనలు



● జీఎస్టీ సంస్కరణతో 140 కోట్ల మందికి లబ్ది

# భాజపా రాష్ట్ర నూతన కమిటి

**భాజపా రాష్ట్ర కమిటీని 42మందితో ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులు, వివిధ సెల్స్ కన్వీనర్లను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ ప్రకటించారు. నలుగురు ప్రధాన కార్యదర్శులు, పది మంది చొప్పున ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ మోర్చాలు, సెల్స్‌కు బాధ్యులను నియమించారు.**

## రాష్ట్ర ఉపాధ్యక్షులు

బిట్ర శివన్నారాయణ (గుంటూరు), గారపాటి సీతారామాంజనేయ చౌదరి (ఏలూరు), కాపు రామచంద్రా రెడ్డి(అనంతపురం), పుట్టేటి సురేందర్ రెడ్డి (నెల్లూరు), పైడి వేణు గోపాలం (శ్రీకాకుళం), కోలా ఆనంద్ (తిరుపతి), బొల్లి నిర్మలా కిషోర్ (ఏలూరు), గుడిసె దేవానంద్ (శ్రీ సత్యసాయి), డాక్టర్ అశోక్ రాజు (చిత్తూరు), ఆడారి ఆనంద్ కుమార్ (అనకాపల్లి).

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు

సన్నారెడ్డి దయాకర్ రెడ్డి(తిరుపతి), నాగోతి రమేష్ నాయుడు (అన్నమయ్య), మట్టా ప్రసాద్ (కృష్ణా), సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న(కాకినాడ).

రాష్ట్ర కార్యదర్శులు : కే. సురేంద్ర మోహన్ (విశాఖపట్టణం), రెడ్డి పావని (విజయనగరం), బొమ్ముల దత్తు(తూర్పు గోదావరి), సురవరం గీతా మాధురి (కర్నూలు), బొడ్డు నాగలక్ష్మి(ఎన్టీఆర్-విజయవాడ), మేకల హనుమంతరావు (పల్నాడు). సందిరెడ్డి శ్రీనివాసులు (అనంతపురం), బోగిరెడ్డి ఆదిలక్ష్మి(పశ్చిమ గోదావరి), ఉమ్మడి సుజాత (విశాఖపట్టణం), ఈరోజి స్వప్న కుమారి(అల్లూరి సీతారామరాజు).

## కోశాధికారి

మొగళ్ల నాగేంద్రరావు (విశాఖపట్టణం), సంయుక్త కోశాధికారిగా కందుకూరి సత్యనారాయణ (నెల్లూరు).

## ఇన్‌ఛార్జులు

ప్రధాన కార్యాలయం ఇన్చార్జి : ఉప్పలపాటి శ్రీనివాస రాజు (విజయవాడ), రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ : ఏ. కేశవకాంత్ (విశాఖపట్టణం), రాష్ట్రఐటీ కన్వీనర్ : మకుటం శివ(గుంటూరు).

రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి: వల్లూరి జయప్రకాష్ నారాయణ (గుంటూరు), రాష్ట్ర మీడియా ఇన్చార్జి కిలారు దిలీప్ (విజయవాడ), రాష్ట్ర కార్యక్రమాలు, ప్రొటోకాల్ ఇన్చార్జి పాతూరి నాగ భూషణం(ఎన్టీఆర్).

## మోర్చా అధ్యక్షులు

రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు : ఎస్. సునీల్ కుమార్ రెడ్డి(కర్నూలు), రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎం. నిషిధ రాజు (చిత్తూరు), ఓబీసీ మోర్చా అధ్యక్షులు : రొంగల గోపీ శ్రీనివాస్ (తూర్పు గోదావరి), ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు : పనతల సురేష్ (అన్నమయ్య), రాష్ట్ర ఎస్టీమోర్చా అధ్యక్షులు : పాంగి రాజారావు(అల్లూరి సీతారామరాజు), కిసాన్ మోర్చా అధ్యక్షులు : చిగురుపాటి కుమార స్వామి (కృష్ణా), మైనారిటీ మోర్చా అధ్యక్షులు : సయ్యద్ భాషా(విజయవాడ). రాష్ట్రసెల్స్ కన్వీనర్ కే.చిరంజీవి రెడ్డి (అనంతపురం), కో-కన్వీనర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి (ప్రకాశం), రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి బీఎల్ఎన్ పవన్.

## రాష్ట్ర అధికార ప్రతినిధులు

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి - నెల్లూరు, శ్రీ పూడి తిరుపతి రావు - శ్రీకాకుళం, శ్రీమతి సాదినేని యామిని శర్మ - ఎన్టీఆర్ (విజయవాడ), శ్రీ పెద్దిరెడ్డి రవి కిరణ్ - కాకినాడ, శ్రీమతి ముల్లపూడి రేణుక - పశ్చిమ గోదావరి, డా. వినూషా రెడ్డి - కర్నూలు, డా. కె. సుహాసిని ఆనంద్ - విశాఖపట్నం, శ్రీ నల్ల పవన్ కుమార్ - డాక్టర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీ జల్లి మాధుసూదన్ - తిరుపతి, శ్రీ కె.బి.ఎన్.నరసింహారావు (బ్రహ్మం) - కర్నూలు, శ్రీ దర్సమం శ్రీనివాస్ - గుంటూరు, శ్రీ వనగల శశి భూషణ్ రెడ్డి - కడప, శ్రీ చిరువోలు బుచిరాజు - కృష్ణా (మచిలీపట్నం), షేక్ బాజీ - ఎన్టీఆర్ (విజయవాడ).

తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 26 సంచిక : 9 సెప్టెంబరు 2025


## లోపలి పేజీల్లో


- మోడీ-చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర పునరుజ్జీవనం 4
- 140 కోట్ల మందికి జీఎస్టీ లబ్ధి 10
- సంచార జాతుల సంక్షేమానికి కృషి 12
- అమరావతిలో విశ్వకర్మల ఆత్మగౌరవ పతాక 14
- ప్రజా సమస్యల పరిష్కారంతోనే భాజపా బలోపేతం 16
- జీఎస్టీ సంస్కరణలతో భారత వృద్ధి వేగవంతం 20
- ఉగ్రవాదంపై సమిష్టి పోరాటం అవసరం 24
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జపాన్ పర్యటన 26
- రాష్ట్ర పునర్ నిర్మాణమే లక్ష్యం 28
- ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ 30
- భాజపా క్షేత్ర స్థాయి బలోపేతానికి కొత్త ఊపు 32
- విజయనగరం సర్వతోముఖాభివృద్దే భాజపా లక్ష్యం 34
- జంఝావతి, తోటపల్లి జలాలతో సస్యశ్యామలం చేస్తాం 36
- పతి గ్రామాన కాషాయ జెండా ఎగరడమే లక్ష్యం 38
- గిరిజన సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం 40
- కేరళ స్ఫూర్తితో కోనసీమ సమగ్రాభివృద్ధి 42
- నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలి 44
- ప్రతి కార్యకర్త ప్రజాప్రతినిధిగా ఎదగాలి 46
- బూత్ స్థాయి నుంచే భాజపాకి పునాది పటిష్టం కావాలి 48
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపు 50
- ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకెళ్దాం 52
- స్వదేశీ ఉద్యమం చేపడదాం 54
- ఆక్వా ఎగుమతుల సమస్యకు త్వరలో పరిష్కారం 56
- మధ్యతరగతి ప్రజలకు దసరా, దీపావళి కానుక 58
- ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్‌తో స్వదేశీ ఉద్యమం 60
- భాజపా రాష్ట్రవ్యాప్త పక్షోత్సవాలు 62


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్ Kamalavani 2017@ gmail.com


Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor, Ch.Srinivas, Sub Editor


## సంపాదకీయం

# జీఎస్టీ 2.0: సామాన్యుడికి శుభవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో దీపావళి కానుకగా జీఎస్టీ రేట్ల తగ్గింపు హామీని ముందుగానే నెరవేర్చి, సామాన్య ప్రజలకు ఉత్సాహాన్ని, ఆర్థిక ఉపశమనాన్ని అందించారు. సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ 2.0 సంస్కరణలు, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి, దేశీయ వినియోగాన్ని పెంచే దిశగా భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం. నాలుగు స్లాబులను 5%, 18%గా కుదించి, 12%, 28% స్లాబులను రద్దు చేయడం ద్వారా పన్ను నిర్మాణం సరళీకరణ జరిగింది. 12% స్లాబులోని వస్తువులు 5% లేదా సున్నా పన్నులోకి, 18% స్లాబులోనివి 12%కి తగ్గాయి.

ఈ సంస్కరణలు తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తుల ధరలను తగ్గిస్తాయి. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై పన్నురద్దు. హస్తకళా ఉత్పత్తులు, పాలరాయి, గ్రానైట్‌పై 5% పన్ను విధించడం చిన్న వ్యాపారులకు, కళాకారులకు ఊతమిస్తుంది. సిమెంటుపై జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గడం నిర్మాణ రంగానికి బలాన్నిస్తుంది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ రద్దు కోట్ల మందికి బీమాను సులభతరం చేస్తుంది. గుట్కా, పొగాకు, సిగరెట్లు, ఖరీదైన కార్లపై 40% పన్ను స్లాబు సమాజానికి హానికరమైన ఉత్పత్తులను నియంత్రిస్తుంది. ఈ చర్యలు దేశీయ వాణిజ్యాన్ని పరుగులు పెట్టించి, అమెరికా సుంకాల భారం నుంచి ఉపశమనం కల్పిస్తాయి.

సెప్టెంబర్ 3, 2025న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ పాలకమండలి 56వ సమావేశంలో ఈ నిర్ణయాలు ఆమోదించారు. రూ.48,000 కోట్ల ఆదాయ నష్టం జరిగినప్పటికీ, ప్రజల శ్రేయస్సు కోసం మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 2000లో అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో ఎన్డీయే జీఎస్టీ ఆలోచనను ముందుకు తెచ్చినప్పటికీ, యూపీఏ ప్రభుత్వాలు దీనిని అమలు చేయలేకపోయాయి. 2017లో మోడీ నాయకత్వంలో జీఎస్టీ ప్రవేశపెట్టబడి, 17 పన్నులు, 13 సెస్సులను ఒకే విధానంలో విలీనం చేసింది. 2017లో 66.5 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండగా, 2025 నాటికి 1.51 కోట్లకు పెరిగింది. 2024-25లో రూ.22.08 లక్షల కోట్ల జీఎస్టీ వసూలై, 18% వృద్ధి నమోదైంది.

జీఎస్టీ 2.0 కేవలం పన్ను సంస్కరణే కాదు. సమైక్య భారతదేశ ఆర్థిక వ్యవస్థను నిర్మించే సర్దార్ వల్లభాయ్ పటేల్ కలను సాకారం చేసే మైలురాయి. ఆర్థిక విచ్ఛిన్నత నుంచి సమీకృత ఆర్థిక వ్యవస్థకు దారితీసిన ఈ విధానం, భాజపా నాయకత్వంలో భారత ఆర్థిక పురోగతికి బలమైన పునాది వేస్తోంది.

# మోడీ సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



ప్రధాని శ్రీ నరేంద్రమోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందని భాజపా జాతీయ అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా పేర్కొన్నారు. మోడీ సంకల్పం కారణంగానే ఆంధ్రప్రదేశ్ కు నిధులు వరదలా వస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సమన్వయ బలాన్ని అందిస్తూ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సంభవించిన అవినీతి, అసమర్థతలను అధిగమిస్తూ ముందుకు సాగుతోందని ఆయన స్పష్టంచేశారు. ఆర్థిక అస్థిరత, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తించాయని, తిరుపతి సందర్శన సమయంలో ఈ పరిస్థితులను స్వయంగా గమనించినట్లు నడ్డా తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలకు భారీ మెజారిటీతో మద్దతు ఇవ్వడం, రాజకీయ మార్పుతో పాటు ప్రజాస్వామ్య విజయంగా నిలిచిందని ఆయన అభివర్ణించారు. “ఆంధ్రప్రదేశ్ ప్రధాన మంత్రి మోడీ హృదయంలో ఉంది, అలాగే మోడీ రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు,” అని నడ్డా ఉద్ఘాటించారు.

## కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అపూర్వ మద్దతు

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో ఉందని నడ్డా వెల్లడించారు. మోడీ-చంద్రబాబు నాయకత్వంలో 9,000 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఇది కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను సులభతరం చేస్తుంది. స్మార్ట్ సిటీలు, సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం వంటి 14 పోర్టుల అభివృద్ధి రాష్ట్రాన్ని ఎక్స్‌పోర్ట్ హబ్‌గా మారుస్తోంది.

అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక సాయం అందిస్తోంది. విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రూ.625 కోట్లతో భోగాపురం విమానాశ్రయ నిర్మాణం వంటివి రాష్ట్ర అభివృద్ధికి మైలురాళ్లుగా నిలుస్తున్నాయి. ఆరు కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేస్తోంది. ఈ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి, ప్రజల్లో అవగాహన కల్పించాలని నడ్డా కార్యకర్తలకు సూచించారు.



# సారథ్య యాత్ర కొత్త అధ్యాయం ప్రారంభం



గతఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్నామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్. మాధవ్ స్పష్టంగా పేర్కొన్నారు. 'సారథ్యం' ముగింపు సభలో ప్రసంగిస్తూ, ఈ కార్యక్రమం యాత్రకు ముగింపు కాదని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోకి విస్తరించడానికి ఇది ఒక కొత్త ప్రారంభమని ఆయన అన్నారు. త్వరలోనే 'సారథ్యం' పేరుతో మరో విడత యాత్రను ప్రారంభిస్తామని ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి స్ఫూర్తితోనే ఈ కార్యక్రమానికి 'సారథ్యం' అనే పేరు పెట్టామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు తమ ప్రాణాలు, సర్వస్వాలను సమర్పించిన మహానుభావుల త్యాగాలను గుర్తుంచుకోవడానికి ఈ 'సారథ్యం' యాత్ర ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనల సమయంలో చాయ్‌పే చర్చల ద్వారా స్థానిక సమస్యలను ముందుకు తీసుకువచ్చి, పరిష్కారాలకోసం కృషి చేశామని చెప్పారు. తాజాగా ప్రధానమంత్రిని కలిసిన సందర్భంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను ఎదుర్కొనేందుకు మరో స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన సూచించారని తెలిపారు. 'డబుల్ ఇంజన్' ప్రభుత్వంతో రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కొత్త బాటలు వేస్తున్నామని, జీఎస్టీ (వస్తు సేవా పన్ను) సరళీకరణ ద్వారా నిత్యావసర ద్రవ్యాల ధరలు మరింత తగ్గుతున్నాయని ఆయన ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా పేదరికాన్ని పూర్తిగా మరిచిపోయేలా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను రూపొందిస్తోందని, ముఖ్యంగా దక్షిణాంధ్ర తీరప్రాంతంలో 'సౌత్ కోస్టల్ రైల్వే జోన్'ను ఏర్పాటు చేసి ప్రజల కలలను మోడీగారు సాకారం చేశారని చెప్పారు. పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు అనేక ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని మాధవ్ ముగించారు.



# రాబోయే రోజుల్లో అసాధా రణ ప్రగతి : సత్యకుమార్



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై.సత్యకు మార్ యాదవ్ తనప్రసంగంలో, ఇతర పార్టీలు బీజేపీకి ఆంధ్రలో తక్కువబలం ఉం దని అనుకుంటున్నాయని, కానీ ఈ సభకు హాజరైన భారీ జనసమూహమే ఈ భ్రమకు సరైన సమాధానమని ఆయన స్పష్టం చేశా రు. ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రం అసాధారణ వృద్ధిని సాధి స్తుందని ఆయన నొక్కి చెప్పా రు. 2047 నాటికి 'వికసిత్ భారత్' నినా దంతో భారత దేశం విశ్వగురువుగా మారా లనే లక్ష్యంతో నే పాలన సాగుతోందని, ఇందు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. గత ఐదేళ్ల వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పాల నలో రాష్ట్రం ఎదుర్కొన్న విధ్వంసాల నుంచి బయటపడటానికి వేగంగా చర్యలు పడుతు న్నామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పార్టీ ని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసు కోవాల్సిన అవ-సరం ఉందని, ఈ బాధ్యత ను కార్యకర్తలు స్వీకరించాలని సత్యకుమార్ పిలుపునిచ్చా రు. పార్టీ కార్యకర్తలు రాష్ట్ర భవిష్యత్తు ప్రగతికి కట్టుబడి పనిచేయాలని ఆయన ఉద్బోధించారు.

♣♣♣

# విశాఖపట్నం అభివృద్ధికి మోడీ ప్రత్యేక శ్రద్ధ: శ్రీనివాస్ వర్మ



పధానమంత్రి మోడీ మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2 లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు అతి వేగంగా అమలవుతున్నాయని కేంద్ర ఇనుము ఉక్కుశాఖ సహాయ మంత్రి శ్రీభూపతి రాజు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం పట్టణానికి మోడీగారు అధిక ప్రాధాన్యత ఇచ్చి, రెండు సార్లు స్వయంగా వచ్చి అనేక ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారని ఆయన ప్రస్తావించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భం గా విశాఖలో నిర్వహించిన కార్యక్రమాన్ని గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో నమోదు చేయించారని తెలిపారు. అమరావతి రాజధాని, పోలవరం పెద్ద ప్రాజెక్టులకు భారీ నిధులను కేటాయించడంతో పాటు, స్టీల్ ఫ్యాక్టరీలకు రూ. 11,500 కోట్ల ప్యాకేజీని అందించామని చెప్పారు. నక్కపల్లిలో ఆర్.ఎస్.ఎల్. మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఇది ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి బలమైన మొగ్గు చూపుతుందని ఆయన అన్నారు. దేశంలోని అనేక పార్టీలు కేవలం నాయకుల ఆధారంగా నడుస్తున్నాయని, కానీ బీజేపీ లోనే కార్యకర్తల బలంతోనే కార్యక్రవ ాలు, నాయకులు, నాయకత్వం ఏర్పడుతున్నాయని ఆయన వివరిం చారు. ఈ పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప గౌరవం కార్యకర్తలకే దక్కుతుందని అన్నారు.

♣♣♣




అసెంబ్లీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, ఏ రాష్ట్రానికైనా అందించ లేనంత నిధులను కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అందిస్తోందని చెప్పారు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధ్వాన్న, అసమర్థ పాలనతో ఐదేళ్లపాటు రాష్ట్రం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని , 20 ఏళ్లు వెనక్కి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పుడు భవిష్యత్తును బంగారు యుగంగా మలచే దిశగా ముందుకు సాగుతున్నామని, ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలయికతో 'వికసిత్ ఏపీ'గా రాష్ట్రం మారుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ, కూటమి పార్టీల గెలుపుతో భాజపా ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 2024 ఎన్నికల్లో భాజపా తన సత్తాను చాటింది. పదేళ్లలో ఇచ్చిన నిధులతో పోలిస్తే ఈ ఏడాదిన్నరలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రెట్టింపు నిధులిచ్చింది. రాష్ట్రానికి ప్రధాని మోదీ ఎప్పుడూ లేనంతగా నిధులు ఇస్తున్నారు. ఈ నిధుల వరదతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.



### ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ

భాజపాని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ సంస్థగా వర్ణిస్తూ, 18 కోట్ల సభ్యులు, 2 కోట్ల క్రియాశీల కార్యకర్తలతో విస్తరించిన శక్తిగా నడ్డా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా అత్యధిక ఎంపీలు, 1,500 ఎమ్మెల్యేలు, వివిధ జిల్లాల్లో ప్రజా ప్రతినిధులతో పార్టీ బలంగా ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు అవినీతి, వారసత్వ రాజకీయాలతో నడవగా, మోదీ ప్రభుత్వం హామీలను నెరవేర్చేదిశగా పనిచేస్తోందని పేర్కొన్నారు. మాధవ్ సారథ్యంలో చేపట్టిన ఈ యాత్ర పార్టీ విస్తరణకు ఒక గొప్ప అవకాశంగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రతి గ్రామంలో పార్టీ

## రాష్ట్ర పునరుజ్జీవనం

జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

### జీఎస్టీ 2.0: ఆర్థిక సంస్కరణల ద్వారా భవిష్యత్తు శ్రేయస్సు

జీఎస్టీ 2.0ను భవిష్యత్ తరాలకు మేలు చేసే సంస్కరణగా నడ్డా అభివర్ణించారు. రెండు స్లాబులతో పన్ను విధానం సామాన్యులకు భారాన్ని తగ్గిస్తుందని, ఆరోగ్య బీమాపై పన్ను ఎత్తివేయడం ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. వ్యవసాయం, చిన్న పరిశ్రమలపై ఆధారపడిన ఆంధ్రప్రదేశ్‌కు ఈ సంస్కరణలు ఊతమిస్తాయని వివరించారు. మోదీ నాయకత్వంలో గత 11 ఏళ్లలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని, ఔషధ రంగంలో భారత్ గ్లోబల్ హబ్‌గా మారిందని, 92% మొబైల్ ఫోన్‌లు దేశంలోనే తయారవుతున్నాయని నడ్డా గుర్తు చేశారు. 'మేక్ ఇన్ ఇండియా' చొరవతో సామ్‌సంగ్, ఆపిల్ వంటి కంపెనీలు భారత్‌లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశాయని, తిరుపతి, విశాఖలో పారిశ్రామిక యూనిట్లు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు.

# విశాఖలో రాష్ట్ర పదాధికారుల సమావేశం









# 140 కోట్ల మందికి జీఎస్టీ లబ్ధి




దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు లబ్ధి చేకూర్చేలా జీఎస్టీ 2.0 సంస్కరణలు తెచ్చామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ మహిళాపక్షపాతి అని, వారికోసం ప్రత్యేకంగా ఆయన కార్యక్రమాలు రూపొందిస్తున్నారని తెలిపారు. విశాఖలోని 'వి' కన్వెన్షన్ సెంటర్‌లో నెక్ట్స్ జనరేషన్ జీఎస్టీ రిఫార్మ్స్ (తర్వాతి తరం జీఎస్టీ సంస్కరణలు) పేరుతో జరిగిన అవగాహన సదస్సులోను, ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'స్వస్థ్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్' ప్రారంభ కార్యక్రమంలోనూ శ్రీమతి నిర్మలా సీతారామన్ పాల్గొని ప్రసంగించారు. దేశంలో నాలుగు స్లాబ్‌లలో ఉన్న జీఎస్టీని రెండు స్లాబ్‌లకు పరిమితం చేయడం ద్వారా ప్రజలపై భారాన్ని తగ్గించామన్నారు. ఈ సంస్కరణలు వికసిత్ భారత్‌కు పునాదులు వేసేందుకు దోహదం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుందని, దానికంటే ముందే చాలామంది అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారన్నారు. ప్రస్తుతం 12 శాతం జీఎస్టీ ఉండే వస్తువుల్లో 99 శాతం ఐదు శాతం జీఎస్టీలోకి, 28 శాతంలో ఉన్న వస్తువుల్లో 90 శాతం వరకూ 18 శాతం స్లాబ్‌లోకి వెళతాయని వివరించారు. దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఖర్చుతగ్గి, కొనుగోలు శక్తి పెరుగుతుందని, చేతుల్లో డబ్బులు కూడా ఉంటాయన్నారు. నిర్మలా సీతారామన్ ఇంకా ఏమన్నారంటే..

## జీఎస్టీ ఫలాలు అనుభవిస్తున్నాం..

గతంలో 17 రకాల ట్యాక్స్‌లు, 8 రకాల సెస్‌ల పేరుతో దేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా పన్నులు వసూలు చేశారు. వాటన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి నాలుగు స్లాబ్‌లను దేశమంతా అమలు చేసేలా జీఎస్టీ విధానం తీసుకువచ్చాం. దాని అమలుకు ముందు దేశంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవారు. జీఎస్టీ వచ్చాక 1.5 కోట్ల మందికి పెరిగారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటివరకు ఏర్పాటైన రాజ్యాంగ వ్యవస్థ ఏదైనా ఉందంటే అది జీఎస్టీ కౌన్సిల్ మాత్రమే. జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయంతో దేశంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రజలకు సంక్షేమ



పథకాలను అందించాం. ఎయిర్‌పోర్టులు పెరిగాయి. 60 శాతం జాతీయ రహదారులు నిర్మాణమయ్యాయి. డిఫెన్స్ రంగంలో 34 శాతం ఎగుమతులు పెరిగాయి."

## రూ.3లక్షల కోట్లు ఆదా

"తాజా జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యావసర వస్తువులు, అవసరమైన సామగ్రి, రైతులకు అవసరమైన వస్తువులు, ఎంఎస్‌ఎంఈ పరిశ్రమలకు ఉపయుక్తమయ్యే వస్తువులు, దేశానికి ఉపయోగపడే సెక్టార్లకు వినియోగమయ్యే పరికరాలు, వస్తువులపై జీఎస్టీని తగ్గించడం ద్వారా ఆయా వర్గాలకు మేలు జరుగుతోంది. బోగస్ లబ్ధిదా రులను ఆధార్ ద్వారా ఏరివేయడం ద్వారా మూడు లక్షల కోట్ల రూపాయలను అనర్హులకు అందకుండా మిగిల్చాం. పన్ను చెల్లింపుదారుల డబ్బు సరిగా వినియోగించాలనుకునే ప్రభుత్వం మాది. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా జీఎస్టీ తీసుకువస్తామని చెప్పి తేలేదు. ప్రతిపక్షాలకు అప్పట్లో సర్దిచెప్పలేకపోయారు" అని నిర్మలా సీతారామన్ అన్నారు. అనంతరం నూతన స్లాబ్‌ల ప్రకారం ఏయే వస్తువులు జీరో, ఐదుశాతం, 18 శాతం స్లాబుల్లోకి వచ్చాయో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సదస్సుకు హాజరైన మంత్రి వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు సమాధానాలు ఇవ్వడంతోపాటు ప్రతినిధుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. జీఎస్టీ సంస్కరణలు అకస్మాత్తుగా తీసుకొచ్చినవి కావని, రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో పెద్ద ఎత్తున కసరత్తు జరిగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మోడీ నిర్మాణాత్మక చర్యల వల్ల ప్రపంచంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆరోగ్య మంత్రి సత్యకుమార్ అన్నారు.

## మహిళల గురించే మోడీ ఆలోచనలు..

మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని నిర్మలా సీతారామన్ అన్నారు. విశాఖ ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'స్వస్త్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్' ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. "ప్రధాని మోడీకి మహిళలంటే ప్రత్యేక అభిమానం. సీఎంగా ఉండగా గుజరాత్‌లో బాలికా విద్యను ఆయన ప్రోత్సహించారు. ఆయనకు వచ్చిన అనేక బహుమతులకు బహిరంగ వేలం వేసి వచ్చిన సొమ్మును బాలికల చదువుకు కేటాయించేవారు. ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ప్రతి మహిళ పేరిట బ్యాంకుల్లో జనధన్ ఖాతాలు తెరిపించిన ఘనత ఆయనదే.

కేంద్రం మహిళలకు ఇచ్చిన పథకాల సొమ్ములు నేరుగా వారి ఖాతాలో పడ్డాయి. ఉజ్వల పథకం ద్వారా ఎనిమిది కోట్ల మందికి నేరుగా గ్యాస్ సబ్సిడీ జమ అవుతోంది. స్టార్టప్‌ల ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలను ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు కరస్పాండెంట్లుగా రెండు లక్షల మంది మహిళలకు ఉపాధి దొరికింది." అని తెలిపారు. రాష్ట్రంలోని 10,572 ఆరోగ్య కేంద్రాల్లో 'స్వస్త్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 17 నుంచి అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సత్యకుమార్ వెల్లడించారు. ఆయా కార్యకమాల్లో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, విశాఖ ఎమ్మెల్యేలు, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సంచార జాతుల సంక్షేమానికి కృషి : కె.లక్ష్మణ్ వెల్లడి



# సంచార జాతుల విముక్తి దినోత్సవ సభ

సంచార, అర్ధ సంచార జాతుల అభివృద్ధి, సంక్షేమం కోసం భాజపా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని రాజ్యసభ సభ్యులు, భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు శ్రీ కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. విజయవాడలో నిర్వహించిన సంచార జాతుల విముక్తి దినోత్సవం సందర్భంగా కె.లక్ష్మ ణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయ న మాట్లాడుతూ ఈజాతులకు అభివృద్ధి ఫలాల ను అందజేయడం తమప్రభుత్వ లక్ష్యమని ఆయ న ఉద్ఘాటించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ జాతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని, దీని కారణంగా వారు సామాజిక, ఆర్థికంగా వెను కబడి ఉన్నారని ఆయన విమర్శించారు. కె.లక్ష్మ ణ్ మాట్లాడుతూ, "గరీబీ హటావో" నినాదాలతో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు సంచార జాతుల కోసం గతంలో ఎలాంటి చర్యలూ తీసు కోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత రాహు ల్ గాంధీ కులం, మతం, ప్రాంతం, భాష పేరు తో దేశంలో చీలికలు తీసుకొచ్చేందుకు ప్రయత్ని స్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## సంచార జాతులకు ప్రాధాన్యం

శ్రీలక్ష్మణ్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో సంచార జాతుల పై దేశవ్యాప్త అధ్యయనం జరిగిందని, వారి సంక్షేమం కోసం మొట్టమొదటి చర్యలు చేపట్టిన ప్రభుత్వం భాజపాదేనని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో సంచార, అర్ధ సంచార జాతులకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డులు:

సంచార జాతుల సభ్యులకు 5 లక్షల ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. సంచార జాతులను రకరకాల పేర్లతో పిలవడం వల్ల కలిగే గందరగోళాన్ని తొలగించేందుకు వీటిని మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 31న సంచార జాతుల సంక్షేమం కోసం అద్భుతమైన రాయితీలను కేంద్రం ప్రకటించనుందన్నారు.

## సంచార జాతులకు న్యాయం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం సంచార జాతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కేంద్రం కేటాయించిన నిధులను కూడా దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. సంచార జాతులకు గుర్తింపు సర్టిఫికెట్లు (ఎన్‌టీ, డీఎన్‌టీ) ఇవ్వడానికి త్వరలో చర్యలు తీసుకుంటామని, వీటిని కలెక్టర్ల ద్వారా స్వయంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, దేవాలయాల్లో వీరి ప్రదర్శనలకు, తిరుమల బ్రహ్మోత్సవాల్లో వీరి నృత్యాలకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంచార, అర్ధ సంచార జాతుల సంక్షేమం, అభివృద్ధికోసం భాజపా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఈ జాతులకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయి. వీరి సామాజిక, ఆర్థిక ఉన్నతికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు భవిష్యత్తులో ఫలవంతం కానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దుర్భర పరిస్థితుల్లో సంచార జాతులు

ఎంపీ పాకా సత్యనారాయణ మాట్లాడుతూ, 1939 జనాభా లెక్కల్లో సంచార జాతుల గుర్తింపు లేకపోవడం వల్ల వారు నేటికీ సమాజంలో అట్టడుగున ఉండిపోయారని తెలిపారు. దాని ఫలితంగానే నేటికీ వారు అభివృద్ధికి దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని సంచార, అర్ధ సంచార జాతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## వెనుకబాటుతనం

ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల్లో సంచార జాతులు ఎంతో మంది ఉన్నప్పటికీ, వారు ఆర్థికంగా, సామాజికంగా





వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుతున్న ఈ జాతులకు సమాజం రుణపడి ఉందని, గత రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల వారు మరింత వెనుకబడ్డారని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోనే సంచార జాతులకు న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



### ఆకట్టుకున్న ప్రదర్శనలు

తొలుత గంగిరెద్దుల, దొమ్మర్ల, పంబల విన్యాసాలు నడుమ భాజపా నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బాలసంతు, బండార, బుడబుక్కల, దాసరి, దొమ్మర, గంగిరెద్దుల, జంగం, జోగి, కాటికాపరి, కొర్చ, మొండివారు, పిచ్చిగుంట్ల, పాముల, పార్ధి, పంబల, దమ్మాలి, వీరముష్టి, గూడల, కంజార, కాప్మారే, మొండిపట్ట, నొక్కార్, పరికి, మగ్గుల, యాట, చోపేమారి, కైకాడి, జోషినం దివాలా, మందుల, కునపులి, పట్రా, రాజనాల, కాసికపాడి జాతులవారు చేసిన ప్రదర్శలు, పాటలు ఆకట్టుకు న్నాయి. పలు రకాల డప్పు వాయిద్యాలు, సన్నాయిలు, ఇతర సంగీత సాధనాలతో తరతరాల వారసత్వంగా వస్తున్న కట్టుబాట్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు రామకృష్ణారెడ్డి, విష్ణుకుమార్ రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అమరావతిలో విశ్వకర్మల ఆత్మగౌరవ పతాక - మాధవ్



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం, విశ్వకర్మ జయంతి ఒకే రోజున రావడం ఒక అపురూపమైన సందర్భం. ఈ పవిత్రమైన రోజును పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిలో, సరిగ్గా ప్రధానమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఉద్దండ రాయునిపాలెం పుణ్యభూమిలో, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో "విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం" అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఇది కేవలం ఒక వేడుక కాదు. తరతరాలుగా సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తూ, కాలక్రమేణా గుర్తింపునకు, గౌరవానికి దూరమైన విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని పునఃప్రతిష్ఠించే ఒక మహోద్యమానికి నాంది. ఈ కార్యక్రమం, వారి నైపుణ్యానికి ఆధునికతను జోడించి, వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిలువుటద్దం పట్టింది.

## యజ్ఞశాలలో ప్రతిధ్వనించిన హామీలు, ఆకాంక్షలు

వేదమంత్రోచ్ఛారణల మధ్య, హోమ గుండం నుంచి వెలువడుతున్న పవిత్ర ధూమం సాక్షిగా విశ్వకర్మలు నిర్వహించిన యాగంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పాల్గొని, వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ, విశ్వబ్రాహ్మణ సమాజంలో నూతనోత్తేజాన్ని నింపారు. "అమరావతిలో భవ్యమైన, ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం జరిగి తీరుతుంది. ఆనాడు మన ప్రధానమంత్రి ఈ గడ్డపైకి మట్టి-నీరు తీసుకు వచ్చి శంకుస్థాపన చేయడం మన సనాతన సంప్రదాయానికి, ఈ భూమి పట్ల ఆయనకున్న మమకారానికి నిదర్శనం. భగవంతుని ఆశీస్సులతో, విశ్వకర్మల శ్రమశక్తితో ఆ కల సాకారమవుతుంది" అని ఆయన అన్నారు.

ఈ పవిత్రభూమిలో విశ్వకర్మ జయంతిని నిర్వహించడం కేవలం యాదృచ్ఛికం కాదని, అది ఒక దైవ నిర్ణయమని మాధవ్ అభివర్ణించారు. భారతదేశం తిరిగి "విశ్వగురు" స్థానాన్ని అధిరోహించాలని, అందుకు విశ్వకర్మల నైపుణ్యం, వారి సృజనాత్మకత పునాది కావాలని ఆకాంక్షించారు. "సృష్టిని అందంగా, నివాసయోగ్యంగా మలచిన ఆదిశిల్పులు విశ్వకర్మలు. వారి వారసులైన మీరు ఈ దేశానికి వెన్నెముక. ప్రపంచమంతా విశ్వకర్మ జయంతిని జరుపుకునే రోజు రావాలి," అని ఆయన పేర్కొన్నారు.

## ప్రపంచాన్ని అబ్బుర పరిచారు

చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, "14వ శతాబ్దంలో ప్రపంచ వాణిజ్యంలో 40 శాతం వాటా భారతదేశానిదే. మన చేతివృత్తుల వారి నైపుణ్యం ప్రపంచాన్ని అబ్బురపరిచింది. కానీ, బ్రిటిష్ వలస పాలకులు మన ఆర్థిక మూలాలను దెబ్బ తీసి, మనల్ని అత్యంత పేదదేశంగా మార్చేశారు. సర్వప్రాణులు భగవత్స్వరూపాలని విశ్వసించే మన సనాతన ధర్మంపై, మన సంపదపై వారు దాడి చేశారు. మన సంస్కృతిని, మన మూలా



లను మనమే మరిచిపోయేలా చేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ వ్యవస్థల గురించి మాట్లాడుతూ, "దేవాలయాలు కేవలం బ్రాహ్మణులకు సంబంధించినవిగా చాలామంది పొరబడతారు. కానీ, గర్భగుడిలోని మూలవిరాట్టు నుంచి గాలిగోపురం వరకు, ప్రతి అణువును తన ఉలితో, తన మేధస్సుతో సృష్టించేవాడు విశ్వబ్రాహ్మణుడు. వారి పాత్ర లేకుండా దేవాలయాలకు అస్తిత్వమే లేదు. దురదృష్టవశాత్తు, కొందరి ఆధిపత్య ధోరణుల వల్ల, వారు చరిత్రలో వెనక్కి నెట్టబడ్డారు. ఇప్పుడు, వారి గోత్రాల ఆధారంగా, వారి ఋషి పరంపరను, వారి అద్భుత నైపుణ్యాన్ని తిరిగి లోకానికి తెలియజేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. ఈ సందర్భంగా, అమరావతిలో విశ్వకర్మలందరికీ స్ఫూర్తి నిచ్చేలా ఒక భారీ విశ్వకర్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సామాజిక వివక్ష నుంచి సాధికారత వైపు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు శ్రీ పాకా సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణులు చారిత్రకంగా ఎదుర్కొన్న సామాజిక వివక్షపై గళమెత్తారు. "స్త్రీ మెడలో పవిత్రమైన మంగళసూత్రాన్ని తయారు చేసే కంసాలి నుంచి, రైతు చేతిలోని నాగలి కర్రను చెక్కే వడ్రంగి వరకు, ప్రతి పనిలోనూ పవిత్రతను, దేశభక్తిని నింపుకున్న వారు విశ్వబ్రాహ్మణులు. అయినప్పటికీ, వారు వివక్షకు గురయ్యారు. విదేశీ పాలకుల కాలంలో వారి తత్త్వాన్ని, వారి ప్రాముఖ్యతను తగ్గించేందుకు కుట్రపూరిత ప్రయత్నాలు జరిగాయి" అని ఆయన పేర్కొన్నారు.

ఇలాంటి చారిత్రక తప్పిదాలను సరిదిద్దడానికే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వంటి సంస్థలు దేశ అస్తిత్వాన్ని, సాంస్కృతిక మూలాలను కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ పునరుజ్జీవన యజ్ఞం పతాక స్థాయికి చేరిందన్నారు. "మేక్ ఇన్ ఇండియా", "మేడ్ ఇన్ ఇండియా" వంటి నినాదాలు కేవలం పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించినవి కావని, అవి మన దేశంలోని చేతివృత్తుల వారికి, కళాకారులకు భరోసానిచ్చే మహామంత్రాలని ఆయన అభివర్ణించారు. "స్కిల్ ఇండియా" మిషన్ ద్వారా వారి సాంప్రదాయ నైపుణ్యాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, మార్కెటింగ్ మెళకువలను జోడించే బృహత్కార్యం జరుగుతోందని వివరించారు.

## విశ్వకర్మ యోజన : ఒక చారిత్రక ముందడుగు

విశ్వబ్రాహ్మణుల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన "పీఎం విశ్వకర్మ యోజన" గురించి సత్యనారాయణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది కేవలం ఒకరుణ పథకం కాదని, విశ్వకర్మల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే ఒక చారిత్రక కార్యక్రమమని కొనియాడారు. "నరేంద్ర మోడీ భారత ప్రధాని అయ్యేంత వరకు, ఏ నాయకుడు, ఏ ప్రభుత్వం విశ్వకర్మల గురించి ఇంత సమగ్రంగా ఆలోచించలేదు. ఈ పథకం ద్వారా వారికి గుర్తింపు కార్డులు, నైపుణ్య శిక్షణ, ఆధునిక పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం, ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.3 లక్షల వరకు రుణం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహం, తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను సృష్టించడం వంటి బహుముఖ ప్రయోజనాలు అందుతున్నాయి. ఇది వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువస్తుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## శుభపరిణామం

ఎమ్మెల్యే డాక్టర్ శ్రీపార్థసారథి మాట్లాడుతూ, రాజధాని నగరంలో విశ్వకర్మ యజ్ఞం నిర్వహించడం శుభపరిణామమని, దేశవ్యాప్తంగా చేతివృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి విశ్వకర్మ యోజన ఒక వరం లాంటిదని అన్నారు. హైందవ ధర్మంలో విశ్వకర్మల పాత్ర విశిష్టమైనదని కొనియాడారు.

## ధర్మానికి, సంస్కృతికి రక్షకులు

ఈ కార్యక్రమానికి హాజరైన తాళ్లాయపాలెం పీఠాధిపతి శ్రీశివస్వామి, "మన సంస్కృతి, మన దేవాలయాలు, మన జీవన విధానం వేల సంవత్సరాలుగా నిలిచి ఉన్నాయంటే, దాని వెనుక విశ్వకర్మల త్యాగం, వారి అంకితభావం ఉన్నాయి. వారి పాత్రను విస్మరించి మనం మన సంస్కృతిని కాపాడుకోలేం. వారిని గౌరవించుకోవడం అంటే మన ధర్మాన్ని మనమే గౌరవించుకోవడం" అని ఆయన ఉద్బోధించారు.

కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివన్నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, భాజపా మీడియా ఇంఛార్జి కిలారు దిలీప్, చీఫ్ స్పోక్స్‌పర్సన్ వల్లూరు జయప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, గుంటూరు, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, అడ్డూరి శ్రీరాం, బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంతోనే భాజపా బలోపేతం






## భాజపా వర్క్‌షాప్‌లో నేతలకు మాధవ్ దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే ఏకైక లక్ష్యం కావాలని, అందుకు పార్టీ పదవులు చేపట్టిన నాయకులు తమ సమయాన్ని, శక్తిని పూర్తిస్థాయిలో వెచ్చించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ పిలుపునిచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిరంతరం పనిచేయడం ద్వారానే ప్రజల మనసులను గెలుచుకోగలమని, తద్వారా పార్టీకి పటిష్టమైన పునాదులు వేయగలమని ఆయన స్పష్టంచేశారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర పదాధికారులు, మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, అధికార ప్రతినిధుల కోసం నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యవక్తగా ప్రసంగించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీమాధవ్ మాట్లాడుతూ, “భాజపాలో మన పనితీరు పార్టీ మనకిచ్చిన బాధ్యతలకు ఎంత సమయం కేటాయిస్తున్నామన్న దానిపైనే ఆధారపడి ఉంటుంది. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను మన సమస్యలుగా భావించి పనిచేసినప్పుడే పార్టీ బలోపేతం సాధ్యమవుతుంది” అని అన్నారు.

### ప్రజా సమస్యలే మన అజెండా కావాలి

ప్రజలకు చేరువయ్యేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే ‘స్పందన’ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక అవకాశంగా మలుచుకోవాలని శ్రీమాధవ్ సూచించారు. “జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలతో పాటు, ప్రతి నెలా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్యను గుర్తించి, దాని పరిష్కారం కోసం పోరాడాలి. ఇలా చేయడం ద్వారా స్థానిక ప్రజల దృష్టి భాజపా వైపు మళ్లుతుంది. వారిలో మనపై నమ్మకం పెరుగుతుంది” అని వివరించారు. ‘మన జెండా.. మన ఊరు’ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించాలని, ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది పొడవునా ఒక ఉద్యమంలా కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా, ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని కేవలం పార్టీ కార్యాలయాలకే పరిమితం చేయకుండా, విద్యా సంస్థలు, యువజన సంఘాల వద్ద నిర్వహించేలా చొరవ చూపాలని అన్నారు. “గత 118 ‘మన్ కీ బాత్’ ఎపిసోడ్లలో ప్రధాని మోడీ 40 సార్లు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అంశాలను



ప్రస్తావించారు. ఇది మన రాష్ట్రంపై ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని శ్రీమాధవ్ పేర్కొన్నారు.

## గుజరాత్, కర్ణాటక స్ఫూర్తితో ముందుకు

గతంలో తాను ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీని కలిసినప్పుడు, 1996-98 ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలలో భాజపాకు దాదాపు ఒకే రకమైన బలం ఉండేదని, కానీ నేడు గుజరాత్, కర్ణాటకలు పార్టీకి కంచుకోటలుగా మారాయని ప్రధాని గుర్తుచేశారని శ్రీమాధవ్ తెలిపారు. ఆ రాష్ట్రాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీని తిరుగులేని శక్తిగా నిర్మించాల్సిన చారిత్రక అవసరం మనపై ఉందని ఆయన నొక్కిచెప్పారు.

అంతర్జాతీయ వాణిజ్య సవాళ్లను అధిగమించేందుకు దేశీయ మార్కెట్లను బలోపేతం చేయాలని, స్వదేశీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని శ్రీమాధవ్ అన్నారు. "మన రాష్ట్రంలో తయారైన ఉత్పత్తులను, ముఖ్యంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేయూతనివ్వాలి" అని కోరారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రతి జిల్లాలో 'స్వదేశీ వస్తు భాండాగారం' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు.

పార్టీ నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత 'డినోటిఫైడ్ ట్రైబ్స్' (సంచార జాతులు) కోసం 'స్ఫూర్తి' పేరుతో ఒక భారీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. "సంస్కృతికి వారధులైన సంచార జాతుల అభ్యున్నతి కోసం ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరే లా మనం కృషి చేయాలి" అని అన్నారు.

## 'సారథ్యం' యాత్రకు అద్భుత స్పందన

ఇటీవల 19 జిల్లాల్లో పూర్తి చేసిన 'సారథ్యం' యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని శ్రీమాధవ్ హర్షం వ్యక్తం చేశారు. "కొన్ని జిల్లాల్లో వర్షం కురుస్తున్నా, శోభాయాత్ర ప్రారంభమయ్యే సమయానికి వాన ఆగిపోయింది. ప్రకృతి కూడా భాజపా బలపడాలని ఆశీర్వదిస్తోంది. రాయచోటి వంటి సున్నితమైన ప్రాంతంలో కూడా మన శోభా యాత్ర విజయవంతం కావడం, అక్కడి ప్రజలు భాజపా కార్యాలయం కావాలని కోరడం మనపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. యాత్రలో భాగంగా అనేకమంది మహనీయుల విగ్రహాలు మరుగునపడి ఉండటం బాధ కలిగించిందని, వాటిని పరిరక్షించే బాధ్యతను పార్టీ తీసుకుంటుందని తెలిపారు.



ఈ సందర్భంగా జాతీయ సహసంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్‌జీకి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని మాధవ్ పరిచయం చేశారు. వేదికపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, భాజపా జాతీయ కార్యదర్శి వై. సత్యకుమార్ యాదవ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సి.ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ పార్థ సారథి, ఎన్. ఈశ్వరరావు తదితర ప్రముఖులు ఆసీనులయ్యారు. ఈ వర్క్‌షాప్ నిర్వహణను భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పర్యవేక్షించారు.



# జీఎస్టీ సవరణతో ప్రజలకు మేలు




## విలేకరుల సమావేశంలో డాక్టర్ ఇస్లాం

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించాయని భాజపా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీసయ్యద్ జాఫర్ ఇస్లాం అన్నారు. ముఖ్యంగా, జీఎస్టీ సవరణల ద్వారా అనేక అవసరమైన వస్తువులను 5 శాతం పన్ను శ్లాబుల్లోకి తీసుకురావడం జరిగిందని, ఇది సామాన్య ప్రజలకు ఆర్థిక ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ఈ సంస్కరణలు దేశపౌరుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. ఇవి ప్రజల కొనుగోలుశక్తిని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టంచేశారు. 2014లో బలహీనంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందడం మోడీ ప్రభుత్వ విధానాల బలానికి నిదర్శనమని ఆయన వివరించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఇస్లాం మాట్లాడుతూ, జీఎస్టీ సవరణలు వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థను బలో




పేతం చేస్తాయని, అవసరమైన వస్తువులపై పన్ను రేట్ల తగ్గింపు డిమాండ్‌ను పెంచడం ద్వారా మార్కెట్‌ను బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ చర్యలు దేశ ఆర్థిక రంగంలో కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) వృద్ధికి చోదక శక్తిగా పనిచేస్తాయని ఆయన ఉద్ఘాటించారు. ఎంఎస్ఎంఇలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం నిరంతరం విధానపరమైన సంస్కరణలు చేపడుతోందని, ఈ క్రమంలో జీఎస్టీ 2.0 ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చని ఆయన అన్నారు. 1991లో జరిగిన ఆర్థిక సరళీకరణ సంస్కరణలతో పోలిస్తే, ఈ కొత్త సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థపై మరింత గాఢమైన, దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. జీఎస్టీ సంస్కరణలతో పాటు, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలు దేశాన్ని స్వావలంబన, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వైపు నడిపిస్తాయని ఆయన నొక్కిచెప్పారు. ప్రధాని మోడీ లక్ష్యం మధ్యతరగతి సాధికారత, పారిశ్రామికరంగ బలోపేతం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. అదనంగా, ఈ సవరణలు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సహాయపడి, ఉపాధి అవకాశాలను పెంచుతాయని, ప్రజల ఆదాయాన్ని పరోక్షంగా పెంచేలా రూపొందించబడ్డాయని ఆయన వివరించారు. మరోవైపు, ఇటువంటి సంస్కరణలు డిజిటల్ ఎకానమీని ప్రోత్సహించి, భవిష్యత్ ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి దేశాన్ని సిద్ధం చేస్తాయని, ఇది సమగ్ర ఆర్థిక వికాసానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. భాజపా ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి కిలారు దిలీప్ పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలతో ప్రజాధనం వృధాను అరికట్టొచ్చు




## ఒకే దేశం-ఒకే ఎన్నిక వర్క్‌షాప్

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజాధనం గణనీయంగా ఆదా అవుతుందని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి శ్రీ అనిల్ ఆంటోని, అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీ సయ్యద్ జాఫర్ అస్లాం అభిప్రాయపడ్డారు. ఈ ఆదా అయిన నిధులను రాష్ట్రాల అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజా సంక్షేమ పథకాల అమలుకు సమర్థవంతంగా ఉపయోగించవచ్చని వారు స్పష్టం చేశారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనే భావనను ప్రచారం చేసేందుకు విజయవాడలో ఎంపిక చేసిన విద్యార్థి నాయకులతో నిర్వహించిన ఒక వర్క్‌షాప్‌లో ఈ అంశంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంటోని, అస్లాం మాట్లాడుతూ, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం భారతదేశంలో కొత్త విషయం కాదని, 1951 నుంచి 1967 వరకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించిన చరిత్ర ఉందని వివరించారు. అయితే, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక రీతిలో రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, ఎమర్జెన్సీ విధించడం వంటి చర్యల వల్ల ఈ విధానం నిలిచి




పోయిందని, ఫలితంగా ఎన్నికల షెడ్యూల్‌లో తారతమ్యాలు ఏర్పడ్డాయని వారు విమర్శించారు. ప్రస్తుతం, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏటా ఎన్నికలు జరుగుతుండటం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎన్నికల విధులతోనే ఎక్కువగా బిజీగా ఉంటున్నారని, దీనివల్ల వారి ఇతర బాధ్యతలు నిర్వర్తించడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. అంతేకాక, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులోఉన్న సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వపథకాలు స్తంభించిపోతున్నాయని, ఇది దేశ పురోగతికి ప్రతిబంధకంగా మారుతోందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితి కారణంగా ప్రజాధనం పెద్ద ఎత్తున వృథా అవుతోందని, జమిలి ఎన్నికల విధానం దీనికి పరిష్కారమని వారు సూచించారు. జమిలి ఎన్నికల వల్ల ఎన్నికల ఖర్చు తగ్గడమే కాక, పరిపాలనా సామర్థ్యం పెరగడం, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అదనంగా, ఈ విధానం రాజకీయ స్థిరత్వాన్ని పెంచి, ప్రభుత్వాలు దీర్ఘకాలిక విధానాలపై దృష్టి సారించేందుకు సహాయపడుతుందని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా ఉపయోగపడుతుందని వారు ఉద్ఘాటించారు. మరోవైపు, ఎన్నికల సమయంలో ఏర్పడే సామాజిక ఉద్రిక్తతలను తగ్గించి, జాతీయ సమైక్యతను బలోపేతం చేస్తుందని, ఇది భవిష్యత్ తరాలకు మేలు చేసే ముఖ్యమైన సంస్కరణగా పరిగణించాలని వారు సూచించారు. ఈ వర్క్‌షాప్‌ను 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అభియాన్ రాష్ట్ర కన్వీనర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాజ పా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీమధు కర్ జీ, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, పూర్వ అధ్యక్షుడు మిట్టా వంశీ, విద్యార్థి నాయకులు మాల్యాద్రి యాదవ్, నాగోతు హరి కృష్ణ, నవనీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో భారత వృద్ధి వేగవంతం



**జీఎస్టీ సంస్కరణ అమలు సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్రమోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం**

దేశం ఆత్మనిర్భర్ భారత్ వైపు మరో ముఖ్యమైన ముందడుగు వేస్తోంది. సెప్టెంబర్ 22న జీఎస్టీ పొదుపు అనే పండగ ప్రారంభం కానుంది. ఈ జీఎస్టీ పండగ మీ పొదుపులను పెంచుతుంది.. మీరు కావలసిన వస్తువులను మరింత తక్కువ ధరకు కొనుక్కునేలా చూసుకుంటుంది. మన దేశంలోని పేదలు, మధ్యతరగతి ప్రజలు, యువత, రైతులు, మహిళలు, దుకాణ దారులు, వ్యాపారవేత్తలు, వ్యవస్థాపకులు.. ఇలా ప్రతి ఒక్కరూ ఈ పొదుపు అనే పండగ నుంచి చాలా ప్రయోజనం పొందుతారు. ఈ పండగ సమ-యంలో ప్రతి ఒక్కరు తీపి కబురు ఉండటం తో పాటు దేశంలోని ప్రతి కుటుంబం ఆశీర్వా దం పొందుతుందన్నమాట. తదుపరితరం జీఎస్టీ సంస్కరణలతో పాటు పొదుపనే ఈ పండగ విషయంలో దేశంలోని కోట్లాది కుటుంబాలకు నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయి. వ్యాపార సౌలభ్యాన్ని మరింత పెంచుతాయి.. పెట్టుబడులు పెట్టటాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చుతుంది.. అభివృద్ధికి సంబంధించిన పోటీలో ప్రతి రాష్ట్రాన్ని సమానంగా నిలబెడుతుంది.

2017లో జీఎస్టీ సంస్కరణ దిశగా భారత్ అడుగులు వేసినప్పుడు.. చరిత్రలో ఒక మార్పునకు, కొత్త చరిత్రను సృష్టించేందుకు పునాది పడింది. దశాబ్దాలుగా మీ అందరితో పాటు మన దేశ ప్రజలు, దేశంలోని వ్యాపారవేత్తలు ..వివిధ పన్నులనే చిక్కులో పడిఉన్నారు. ఆక్ట్రాయ్, ప్రవేశ పన్ను, విక్రయపన్ను, ఎక్సైజ్, వ్యాట్, సేవా పన్ను తదితర డజన్ల కొద్దీ పన్నులు మన దేశంలో ఉండేవి. ఒక నగరం నుంచి మరో నగరానికి వస్తువులను పంపాల్సి వస్తే చాలా చెక్ పోస్టు లను దాటటంతో పాటు చాలా కాగితాలను నింపాల్సి వచ్చేది..చాలా అడ్డంకులు ఎదుర్కోవల్సి వచ్చేది.. ప్రతిచోటా వేర్వేరు పన్ను నియమాలు ఉండేవి. పన్నులు, టోల్‌ల సంక్లిష్టత కారణంగా పరిస్థితి ఇలా ఉండేది. వివిధ రకాల పన్నులనే చిక్కుముడుల కారణంగా లక్షలాది కంపెనీలు, కోట్లాది దేశప్రజలు రోజూ సమస్యలను ఎదుర్కొనేవారు. ఒక నగరం నుంచి మరొక నగరానికి వస్తు రవాణా చేయటంలో అయ్యే




ఖర్చును కూడా పేదలే భరించేవారు.. ఆ మొత్తాన్ని మీలాంటి వినియోగదారుల నుంచి తిరిగి పొందేవారు.

ఈ పరిస్థితి నుంచి దేశాన్ని బయట పడేయటం చాలా ముఖ్యమైన విషయం. అందుకే 2014లో మీరు మాకు అవకాశం ఇచ్చినప్పుడు.. ప్రజా, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జీఎస్టీని మేం ప్రాధాన్యత తీసుకున్నాం. ప్రతి ఒక్క భాగస్వామి తో చర్చించాం..రాష్ట్రాలన్నీ వెలిబుచ్చిన సందేహాలను నివృత్తం చేశాం.. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు వెతికాం. అన్ని రాష్ట్రాలను ఏకతాటికి తీసుకురావటం వలన స్వతంత్ర భారతదేశంలో ఇంతపెద్ద పన్నుసంస్కరణ సాధ్యమైంది. కేంద్రం తో పాటు రాష్ట్రాలు చేసిన కృషి ఫలితంగా డజన్ల కొద్దీపన్నులనే వలనుంచి దేశం విముక్తి పొందింది.. దేశం మొత్తానికి ఒకే విధమైన పన్ను వ్యవస్థ వచ్చింది..ఒకే దేశం-ఒకే పన్ను కల నెరవేరింది.

సంస్కరణలు అనేవి నిరంతరం కొనసాగే ప్రక్రియ. కాలం మారుతున్న కొద్దీ, దేశ అవసరాలు పెరుగుతున్న కొద్దీ తదుపరి తరం సంస్కరణలు కూడా అంతే అవసరం అవుతాయి. అందుకే దేశానికి ఉన్న ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తుకు సంబంధించిన కలలను దృష్టిలో పెట్టుకొని ఈ కొత్త జీఎస్టీ సంస్కరణలను తీసుకొచ్చాం.

కొత్త జీఎస్టీలో ఇప్పుడు ఐదు, పద్దెనిమిది శాతం పన్ను రేట్లు మాత్రమే ఉంటాయి. దీనివల్ల రోజువారీగా ఉపయోగించే చాలా వస్తువులధర మరింత అందుబాటులోకి వస్తుంది. ఆహార పదార్థాలు, వివిధ వస్తువులు, మందులు, సబ్బు, బ్రష్‌లు, టూత్ పేస్టులు, ఆరోగ్యం- జీవిత బీమా తదితర అనేక వస్తు సేవలపై సున్నా లేదా ఐదు శాతం పన్ను మాత్రమే ఉంటుంది. గతంలో 12 శాతం పన్ను ఉన్న వస్తువులలో 99 శాతం.. అంటే దాదాపు 100 శాతం ఇప్పుడు 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయి.

గత 11 సంవత్సరాల్లో దేశంలోని 25 కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని జయించారు. పేదరికం నుంచి బయటపడటం ద్వారా ఈ 25 కోట్ల జన సమూహం నేడు నవ-మధ్యతరగతిగా దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నవ మధ్యతరగతికి సొంత ఆకాంక్షలు, కలలు ఉన్నాయి. రూ. 12 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేస్తూ ప్రభుత్వం వారికి బహుమతిని ఇచ్చింది.

12 లక్షల రూపాయల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉండటం మధ్యతరగతి ప్రజల జీవితాల్లో భారీ మార్పు తీసుకొస్తుంది. వాళ్ల జీవితం సులభతరంగా మరింత సౌకర్యవంతంగా మారుతుంది. ఇప్పుడు పేదల వంతు, నవ మధ్యతరగతి వంతు. ఇప్పుడు పేదలు, మధ్య తరగతి వాళ్లకు రెట్టింపు బోనాంజా లభిస్తుంది. జీఎస్టీ తగ్గింపు వలన దేశ ప్రజలు.. వారి కలలను నెరవేర్చుకోవడం అనేది ఇప్పుడు సులభతరం అవుతుంది. ఇల్లు కట్టుకోవ డం అయినా.. టీవీ, రిఫ్రిజిరేటర్, స్కూటర్, బైక్, కారు వంటివి కొనుగోలు చేయటం అయినా తక్కువ ఖర్చు అవుతుంది. హోటళ్లలో చాలా వాటిపై జీఎస్టీ తగ్గినందుకు ప్రయాణాలు కూడా చౌకగా మా-రుతాయి.

జీఎస్టీ సంస్కరణ పట్ల దుకాణ సోదరీసోదరులు కూడా చాలా ఉత్సహాన్ని చూపిస్తుండటం నాకు సంతోషంగా ఉంది. తగ్గిన జీఎస్టీ ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయటంలో వాళ్లు చాలా బిజీగా ఉన్నారు. పాత, కొత్త ధరలను తెలిపే బోర్డులు చాలా చోట్ల పెడుతున్నారు. మనం పాటిస్తోన్న 'నాగరిక దేవో భవ:' అనే సూత్రం.. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలో స్పష్టంగా కనిపిస్తోంది. ఆదాయపు పన్ను, జీఎస్టీ మినహాయింపును కలిపిచూస్తే.. ఒక సంవత్సరం లోనే తీసుకున్న నిర్ణయాల వల్ల దేశ ప్రజలకు రూ. 2.5 లక్షల కోట్లకు పైగా ఆదా కానున్నాయి. అందుకే ఇది పొదుపు పండగ అని నేను చెబుతున్నాను.



జీఎస్టీ రేట్ల తగ్గింపు, నియమాలు- విధానాల సరళీకరణతో మన ఎంఎస్ఎంఈలు.. మన చిన్న తరహా, కుటీర పరిశ్రమలు చాలా ప్రయోజనం పొందుతాయి. వాటి విక్రయాలు పెరగటంతోపాటు అవి తక్కువపన్ను చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఇవి కూడా రెట్టింపు ప్రయోజనం పొందుతాయి. ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమలు లేదా కుటీర పరిశ్రమలు ఇలా ఏవైనా కావొచ్చు.. ఇవాళ నాకు వీటన్నింటిపైన గొప్ప అంచనాలు ఉన్నాయి. భారత్‌లో తయారైన, దేశంలో ఉత్పత్తైన వస్తువుల నాణ్యత ఒకప్పుడు చాలా బాగుండేది. మనం ఆ గౌరవాన్ని తిరిగి పొందాలి. మన చిన్న పరిశ్రమలు ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క వస్తువు అన్ని రకాల ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా, ఉత్తమమైన వాటిలోనే ఉత్తమమైనదిగా ఉండాలి. మనం తయారు చేసేవి.. గర్వం, ప్రతిష్ఠను ప్రదర్శిస్తూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన పారామితులన్నింటిని అధిగమించాలి.

దేశ స్వాతంత్ర్యం స్వదేశీ మంత్రం ద్వారా బలపడినట్లే.. దేశసుసంపన్నత కూడా స్వదేశీ మంత్రం ద్వారా బలపడుతుంది. తెలిసి తెలియకుండానే అనేక విదేశీ వస్తువులు నేటి మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. మనకు దీని గురించి తెలియదు. మన జేబులో ఉన్న దువ్వెన స్వదేశీనా లేక విదేశీనా అన్న విషయం కూడా మనకు తెలియదు. మన యువత, కుమారులు- కుమార్తెలు చెమటోడ్చి తయారు చేసిన స్వదేశీ వస్తువులనే కొనాలి. మనం ప్రతి ఇంటిని స్వదేశీకి చిహ్నంగా మార్చాలి. ప్రతి దుకాణ అలంకరణ స్వదేశీతో జరగాలి. ఇది స్వదేశీ అని గర్వంగా చెప్పండి. 'నేను స్వదేశీని కొంటాను- నేను స్వదేశీని విక్రయిస్తాను' అని సగర్వంగా చెప్పండి. ఇదే ప్రతి భారతీయుడి వైఖరిగా మారాలి. ఇది వాస్తవ రూపం దాల్చినప్పుడు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. స్వావలంబన భారత్, స్వదేశీ అనే నినాదాలతో తయారీని వేగవంతం చేయాలని.. పూర్తి శక్తి, ఉత్సాహంతో ముందుకు సాగాలని నేను రాష్ట్రాలను కోరుతున్నాను. పెట్టుబడికిఉన్న అనుకూల వాతావరణాన్ని మెరుగుపరచాలి. కేంద్రం, రాష్ట్రాలు కలిసి ముందుకు సాగినప్పుడు స్వావలంబన భారత్ అనే కల నెరవేరుతుంది.. దేశంలోని ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.. భారత్ అభివృద్ధి చెందుతుంది. ఈ సెంటిమెంట్‌తో ఈ పొదుపు పండగకు మరోసారి నా శుభాకాంక్షలు తెలియజేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను. మరోసారి మీ అందరికీ నవరాత్రి, జీఎస్టీ పొదుపు పండగ శుభాకాంక్షలు

# జీఎస్టీ -2 మండలి కీలక సంస్కరణలు



**కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు భారీ ఊరట కల్పించేందుకు.. జీఎస్టీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. 12, 28 శాతం శ్లాబ్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ రద్దు చేస్తున్నట్లు తెలిపింది. పాలు, బ్రెడ్, రోటీ, చనాలపై ఇప్పటివరకు ఉన్న పన్నులను తొలగిస్తున్నట్లు పేర్కొంది. 5, 18 శాతం శ్లాబ్‌లు మాత్రమే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇక విలాసవంతమైన వస్తువుల పై 40 శాతం పన్నులు విధించనున్నట్లు వివరించింది. ఈనెల 22 నుంచి ఈ కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తాయని కేంద్రమంత్రి నిర్మలా సీతా రామన్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎర్రకోట పైనుంచి ప్రసంగిస్తూ భావితరం వస్తుసేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణల గురించి ప్రకటించారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు న్యూఢిల్లీలో 56వ వస్తుసేవల పన్ను (జీఎస్టీ) మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.**

## వస్తుసేవల పన్ను మండలి కౌన్సిల్ 56వ సమావేశం కీలక నిర్ణయాలివే:

జీఎస్టీ కౌన్సిల్ సామాన్యుల జీవితాలపై దృష్టి సారిస్తూ పన్నుశాతాల హేతుబద్ధీకరణకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా కార్మికశక్తికి ప్రాధాన్యంగల పరిశ్రమలపైనా దృష్టి నిలిపింది. మరోవైపు రైతులు, వ్యవసాయం సహా కీలక ఆరోగ్య రంగంపైనా శ్రద్ధ పెట్టింది. ఒక్కవాక్యంలో చెబితే- ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కీలక చోదకాలైన రంగాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పన్ను శాతాల హేతుబద్ధీకరణకు నిర్ణయించింది.

వ్యక్తిగత జీవిత బీమాకు సంబంధించి టర్మ్ లైఫ్, యూలిప్, ఎండోమెంట్ సహా అన్నిరకాల పాలసీలను, రీఇన్సూరెన్సును కూడా జీఎస్టీ నుంచి మినహాయించింది. దేశవ్యాప్తంగా సామాన్యులందరికీ బీమా రక్షణను మరింత అందుబాటులోకి తేవాలన్న లక్ష్యం దిశగా ఈ నిర్ణయం తీసుకుంది.

అలాగే అన్నిరకాల వ్యక్తిగత ఆరోగ్య బీమా (ఫ్యామిలీ ఫ్లోటర్, సీనియర్ సిటిజన్ పాలసీలు సహా) పాలసీలపైనా జీఎస్టీ మినహాయింపును ప్రకటించింది. ఇది రీఇన్సూరెన్సుకూ వర్తిస్తుంది. సామాన్య ప్రజానీకానికి ఆరోగ్య బీమాను మరింత చేరువ చేయడం దీని లక్ష్యం. తద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు ఆరోగ్య బీమా రక్షణ పెరుగుతుంది.

ప్రస్తుత జీఎస్‌టీ వ్యవస్థలో నాలుగంచెల పన్ను శాతాలున్నాయి. వీటి స్థానంలో సరికొత్త "సరళీకృత పన్ను" స్వరూపాన్ని మండలి ప్రతిపాదించింది. ఈ కొత్త వ్యవస్థలో రెండు ప్రధాన పన్ను శాతాలు మాత్రమే ఉంటాయి. ఈ మేరకు ప్రామాణికపన్ను 18 శాతంగానూ, మెరిట్ పన్ను 5 శాతంగానూ ఉంటాయి. ఇక డీ-మెరిట్ పన్ను 40 శాతం కాగా, ఇది తక్కువ సంఖ్యలోగల నిర్దిష్ట వస్తువులు- సేవలకు మా-త్రమే వర్తిస్తుంది.

అనేక సాధారణ వస్తువులపై జీఎస్‌టీని 18 శాతంగా లేదా 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ మండలి నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో హెయిర్ ఆయిల్, టాయిలెట్ సబ్బు బార్లు, షాంపూలు, టూత్ బ్రష్షులు, పేస్టులు వంటివి ఉన్నాయి. సైకిళ్ళు, టేబుల్ సామగ్రి, వంటింటి సామగ్రి, ఇతర గృహోపకరణాలకూ ఈ తగ్గింపు వర్తిస్తుంది.

అల్ట్రా-హై టెంపరేచర్ (యూహెచ్‌టీ) పాలపై ప్రస్తుత 5 శాతం పన్నును పూర్తిగా రద్దు చేసింది. ప్రీప్యాకేజ్డ్, లేబుల్డ్ శనగలు, పనీర్ కూడా ఇప్పుడు పన్నురహిత జాబితాలోకి వస్తాయి. అలాగే దేశీయంగా తయారయ్యే (చపాతీ లేదా రోటీ, పరాఠా/పరోటా వంటివి సహా) అన్నిరకాల బ్రెడ్‌పైనా జీఎస్‌టీ ఉండదు.

అన్నిరకాల ఆహార పదార్థాలపై పన్ను తగ్గిస్తూ మండలి నిర్ణయం ప్రకటించింది. ఈ మేరకు ప్రస్తుతం 12శాతం లేదా 18 శాతంగాగల పన్నును 5 శాతానికి తగ్గించింది. ప్యాక్ చేసిన నమ్కీన్, భుజియా, సాస్, పాస్తా, ఇన్‌స్టంట్ నూడుల్స్, చాక్లెట్లు, కాఫీ, నిల్వ (శీతల ప్రక్రియతో) చేసిన మాంసం, కార్న్ ఫ్లేక్స్, వెన్న, నెయ్యి వంటి వస్తువులు ఈ తగ్గింపు పరిధిలోకి వస్తాయి.

ఎయిర్ కండిషనర్లపై జీఎస్‌టీ 28 శాతం నుంచి

18 శాతానికి తగ్గుతుంది. అలాగే 32 అంగుళాల వరకు పరిమాణంగల టీవీలపై 18 శాతంగా ఉంటుంది. ఈ మేరకు (దాదాపు అన్నిరకాల) టీవీలు ఇప్పుడు 18 జీఎస్‌టీకి లోబడి పన్నుతో లభిస్తాయి. పాత్రలు కడిగే (డిష్ వాషింగ్) యంత్రాలపై పన్ను కూడా తగ్గుతుంది.

ఇక 350 సీసీ లేదా అంతకన్నా తక్కువ సామర్థ్యంతో నడిచే ఇంజిన్ల చిన్న కార్లు, మోటార్ సైకిళ్లపైనా పన్ను తగ్గుతుంది.

వ్యవసాయ సామగ్రిపై పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ మండలి నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో ట్రాక్టర్లు కూడా ఉన్నాయి. అలాగే వ్యవసాయ, ఉద్యాన లేదా అటవీ భూముల దున్నడం లేదా పంటల సాగుకు వినియోగించే యంత్రాలకూ ఈ తగ్గింపు వర్తిస్తుంది. కోత లేదా నూర్పిడి యంత్రాలు సహా గడ్డి లేదా పశువుల మేత బేళ్ల తయారు చేసేవీ, గడ్డి లేదా ఎండుగడ్డి కోత యంత్రాలు, కంపోస్టింగ్ యంత్రాలు కూడా ఈ జాబితాలోకి వస్తాయి.

శ్రామికులు ఎక్కువగా అవసరమయ్యే హస్తకళలు, చలువ రాయి, ట్రావెర్టైన్ బ్లాకులు, గ్రానైట్, మాధ్యమిక తోలు వస్తువుల వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు

సిమెంటుపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు

ప్రాణాల్ని కాపాడే 33 ఔషధాలు, మందులపై 12 శాతం ఉన్న జీఎస్టీ పూర్తిగా తొలగింపు.. అలాగే క్యాన్సర్, అరుదైన వ్యాధులు, ఇతర తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే 3 ఔషధాలు, మందులపై 5 శాతంగా ఉన్న జీఎస్టీ పూర్తిగా తొలగింపు.అన్ని ఇతర మందులు, ఔషధాలపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు.

వైద్యం, శస్త్రచికిత్స, దంత లేదా పశు వైద్యపరంగా వినియోగం, లేదా భౌతిక, రసాయన విశ్లేషణ కోసం ఉపయోగించే వివిధ వైద్య పరికరాలు, ఉపకరణాలపై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు.






వివిధ వైద్య పరికరాలు, సరఫరా పరికరాలైన వాడింగ్ గాజ్, బ్యాండేజీలు, రోగ నిర్ధారణ కిట్లు, రియాజెంట్‌లు, రక్తంలో గ్లూకోజ్ పర్యవేక్షించే పరికరాలు (గ్లూకోమీటర్) వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు.

350సీసీ లేదా అంతకన్నా తక్కువ సామర్థ్యమున్న చిన్న కార్లు, మోటార్ సైకిళ్లపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు.

బస్సులు, ట్రక్కులు, అంబులెన్సులు మొదలైన వాటిపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు

హెచ్ఎస్ కోడ్‌తో నిమిత్తం లేకుండా అన్ని వాహన విడిభాగాలపైనా 18 శాతంతో ఒకే విధమైన రేటు... త్రిచక్ర వాహనాలపై 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు

రసాయనాలనుపయోగించి కృత్రిమంగా చేసిన (మ్యాన్ మేడ్) ఫైబర్‌పై జీఎస్టీ రేటును 18 నుంచి 5 శాతానికి, రసాయనాలను ఉపయోగించి కృత్రిమంగా చేసిన నూలుపై జీఎస్టీ రేటును 12 నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా.. సంబంధిత జౌళీ రంగంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న విలోమ సుంకం నిర్మాణంలో దిద్దుబాటు.

సల్ఫ్యూరిక్ ఆమ్లం, నైట్రిక్ ఆమ్లం, అమ్మోనియాపై జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా ఎరువుల రంగంలో విలోమ సుంకం నిర్మాణంలో దిద్దుబాటు.

పునరుత్పాదక ఇంధన పరికరాలు, వాటి తయారీకి ఉపయోగించే విడిభాగాలపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గింపు

రోజుకు యూనిట్‌కు రూ. 7,500 లేదా అంతకన్నా తక్కువ విలువ కలిగిన 'హోటల్ వసతి' సేవలపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు

జిమ్‌లు, సెలూన్‌లు, క్షురకులు, యోగా సెంటర్లు మొదలైనవి సహా సామాన్యులు ఉపయోగించే సౌందర్య, శరీర పరిరక్షణ సేవలపై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు

# ఉగ్రవాదంపై సమిష్టి పోరాటం అవసరం



సంస్కరణ విధానమే ఉండాలని కోరారు. ఇంకా ఆయన ఇలా అన్నారు.....

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) ఇరవై అయిదో శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటున్నందుకు సంతోషిస్తున్నాను. సాదర స్వాగతం పలికినందుకు, చక్కని ఆతిథ్యాన్ని అందించినందుకు అధ్యక్షుడు శ్రీ శీ జిన్‌పింగ్‌కు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు ఉజ్బెకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం. నిన్న కిర్గిజిస్థాన్ జాతీయ దినోత్సవం. ఈ సందర్భంగా, ఇద్దరు నేతలకూ నేను శుభాకాంక్షలతో పాటు శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

గత ఇరవై నాలుగేళ్లుగా యూరేసియా ప్రాంతంలోని విస్తారిత కుటుంబాన్ని సంధానించడంలో ఎస్‌సీవో కీలక పాత్రను పోషించింది. భారత్ ఒక క్రియాశీల సభ్యదేశం ఎల్లప్పుడూ ఫలప్రదమైన, సానుకూలమైన రీతిన తన తోడ్పాటును అందిస్తోంది.

## షాంఘై సహకార సంస్థ 25 శిఖరాగ్ర సదస్సులో నరేంద్రమోడీ పిలుపు

చైనాలోని టియాంజిన్ నగరంలో 2025 ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నిర్వహించిన 25వ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ సదస్సులో షాంఘై సహకార సంస్థ బలోపేతం, అంతర్జాతీయ పాలన సంస్కరణ, ఉగ్రవాద నిర్మూలన, శాంతి– భద్రత, ఆర్థిక సహకారం, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయి.

సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, ఎస్‌సీఓ విధానాలను బలోపేతం చేయటానికి భారత్ తీసుకుంటున్న విధానాన్ని వివరిస్తూ, భద్రత, అనుసంధానం, అవకాశం అనే మూడు స్తంభాల ద్వారా భారతదేశం మరిన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. శాంతి, భద్రత, స్థిరత్వం అనేవి పురోగతికి, శ్రేయస్సుకు కీలకమని చెబుతూ, అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి సభ్య దేశాలు బలమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి నిధుల సమీకరణ, తీవ్రవాద ధోరణులపై సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. పహల్గామ్ ఉగ్రదాడి సమయంలో సభ్య దేశాలు చూపించిన బలమైన సంఘీభావానికి ధన్యవాదాలు తెలుపుతూ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని, సరిహద్దుల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రేరేపించి, ప్రోత్సహించే దేశాలను బాధ్యులను చేయాలని సభ్యదేశాలను కోరారు.

అభివృద్ధి, నమ్మకాన్ని పెంచడంలో అనుసంధానత కీలకమనీ, చాబహార్ పోర్టు, అంతర్జాతీయ ఉత్తర–దక్షిణ రవాణా కారిడార్ వంటి ప్రాజెక్టులకు భారత్ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, యువ సాధికారత, ఉమ్మడి వారసత్వం వంటి రంగాల్లోని అవకాశాల గురించి ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, వీటిని ఎస్‌సీఓ పరిధిలో కొనసాగించాలని, ప్రజల మధ్య సంబంధాలను, సాంస్కృతిక అవగాహనను పెంపొందించటానికి ఒక సివిలైజేషన్ డైలాగ్ ఫోరం(సంస్కృతుల సంభాషణ వేదిక) ప్రారంభించాలని ప్రధానమంత్రి ప్రతిపాదించారు. సభ్యదేశాల సంస్కరణల ఆధారిత అజెండాకు ప్రధానమంత్రి మద్దతు తెలుపుతూ, సంఘటిత నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ భద్రత వంటి సమస్యల పరిష్కారానికి కేంద్రాల ఏర్పాటును స్వాగతించారు. గ్రూపులోని ఐక్యరాజ్యసమితితో సహా వివిధ సంస్థల్లో కూడా ఈ విధమైన


ఎస్‌సీవో విషయంలో భారత్ దార్శనికత, అనుసరిస్తున్న విధానం మూడు ముఖ్య స్తంభాలపై ఆధారపడి ఉంది. అవి:

**ఎస్ అంటే సెక్యూరిటీ (భద్రత)**

**సీ అంటే కనెక్టివిటీ (సంధానం)**

**ఓ అంటే ఆపర్చునిటీ (అవకాశం).**

ముందుగా మొదటి స్తంభం 'ఎస్'ను గురించి. 'ఎస్' భద్రతను సూచిస్తుంది. భద్రత, శాంతి, స్థిరత్వం.. ఇవి ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా మూలాధారంగా ఉంటాయని నేను స్పష్టం చేయదలచుకున్నాను. ఏమైనా, ఉగ్రవాదం, వేర్పాటువాదం.. వీటితో పాటు అతివాదం.. ఇవి ఈ దారిలో ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. ఉగ్రవాదం ఏ ఒక్క దేశ భద్రతకు ముప్పు అని కాక పూర్తి మానవాళికి ఒక ఉమ్మడి సవాలును విసురుతోంది. ఈ సవాలు విషయంలో ఏ దేశం, ఏ సమాజం, ఏ పౌరుడు/ పౌరురాలు




గాని సురక్షితులం అని భావించ జాలవు. ఈ కారణంగానే ఉగ్రవాదంపై పోరాడే అంశంలో అంతా ఏకతాటి మీద నిలవడానికి ప్రాధాన్యాన్నివ్వాలని భారత్ తరచు స్పష్టం చేస్తోంది.

ఈ విషయంలో ఎస్‌సీవో-ఆర్‌ఏటీఎస్ చాలా ముఖ్య పాత్రను నిర్వహించింది. ఈ సంవత్సరం, జాయింట్ ఇన్ఫర్మేషన్ ఆపరేషన్‌కు నాయకత్వాన్ని వహిస్తూ 'అల్-ఖైదా'తో పాటు దాని అనుబంధ ఉగ్రవాద సంస్థలతో పోరాడేందుకు భారత్ నడుం బిగించింది. సమూల సంస్కరణవాదానికి విరుద్ధంగా సమన్వయాన్ని ఇప్పటి కన్నా పెంచాలని, కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని కూడా మేం ఒక ప్రతిపాదనను తీసుకువచ్చాం.

ఉగ్రదాద సంస్థలకు ఆర్థికంగా సహాయం చేయడాన్ని మేం తీవ్రంగా వ్యతిరేకించాం. ఈ ప్రయత్నంలో మీరంతా మీ మద్దతును తెలియజేసినందుకు నేను నా మనసారా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత నలభై ఏళ్లుగా, భారత్ చాలా సందర్భాల్లో ఉగ్రవాదం వల్ల తీవ్రాతితీవ్ర గాయాలకు గురవుతోంది. ఎంతోమంది తల్లులు పిల్లలను కోల్పోవాల్సి వచ్చింది. ఎంతో మంది పిల్లలు అనాధలుగా మారాల్సి వచ్చింది.

ఇటీవల, పహల్గామ్ ఉగ్రవాదం అత్యంత ఘోర రూపాన్ని మనమంతా చూశాం. ఈ దు:ఖ భరిత ఘడియల్లో మా వెన్నంటి నిలిచిన మిత్ర దేశాలన్నిటికి నేను నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ దాడి భారత్ అంతరాత్మపై చేసిన దాడే కాక మానవతను నమ్మే ప్రతి ఒక్క దేశం పైన, ప్రతి ఒక్క వ్యక్తి పైన కూడా రువ్విన ఒక నేరు సవాలు.

ఇలాంటి పరిస్థితుల్లో, ఒక ప్రశ్న రావడం సహజం.. ఉగ్రవాదాన్ని కొన్ని దేశాలు బహిరంగంగా సమర్థించడం మనకు ఆమోదయోగ్యమేనా? అనేదే ఈ ప్రశ్న.

మనం స్పష్టంగాను, ముక్తకంఠంతోను స్పష్టం చేసి తీరాల్సిన అంశం.. అది.. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలు ఆమోదయోగ్యం కానే కాదు అనే అంశం. మనమందరం కలిసికట్టుగా.. ఉగ్రవాదాన్ని దాని ప్రతి రంగులోను, ప్రతి రూపంలోను ఎదిరించి తీరాలి. ఇది మానవత పట్ల మన ఉమ్మడి బాధ్యత.

ఇప్పుడు ఇక రెండో స్తంభం "సి" గురించి నా ఆలోచనలు తెలియజేస్తాను . 'సి' అనేది కనెక్టివిటీని (సంధానాన్ని) సూచిస్తుంది. బలమైన సంధానం వాణిజ్యానికి అనుకూలంగా ఉండటం మాత్రమే కాకుండా విశ్వాసానికి, అభివృద్ధికి కూడా తలుపులను తెరుస్తుందని భారత్ ఎల్లవేళలా నమ్ముతోంది.

ఈ ఆలోచనతోనే చాబహార్ ఓడరేవు, ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ వంటి కార్యక్రమాల విషయంలో మనం ముందుకు పోతున్నాం. వీటి ద్వారా మనం అఫ్గానిస్తాన్‌తో పాటు మధ్య ఆసియాతో కూడా సంబంధాలను పెంచుకొనేందుకు వీలుంది.

సంధానాన్ని ఏర్పరిచే దిశగాసాగే ప్రతి ప్రయత్నంలో సార్వభౌమత్వంతో పాటు ప్రాదేశిక సమగ్రతా సిద్ధాంతాలను కూడా పరిరక్షించుకోవాలి. ఈ అంశాన్నే ఎస్‌సీవో చార్టర్ కీలక సిద్ధాంతాల్లోనూ ప్రస్తావించుకొన్నాం. సంధానం అనేది సార్వభౌమత్వానికి మించి ఎది గితే, అంతిమంగా విశ్వాసంతో పాటు అర్థాన్ని కూడా నష్టపోతుంది.

మూడో స్తంభం 'ఓ'.. అంటే అవకాశం. సహకరించుకోవడానికి, సంస్కరణలకు సంబంధించిన అవకాశం.

భారత్ అధ్యక్షత వహించిన 2023లో, ఎస్‌సీవోకు సరికొత్త ఉత్సాహం, ఆలోచనలు లభించాయి. అంకుర సంస్థలు, నవకల్పన, సాంప్రదాయ వైద్యం, యువతకు సాధికారత కల్పన, డిజిటల్ సమ్మిళితత్వాలతో పాటు మన ఉమ్మడి బౌద్ధ వారసత్వం.. ఇలాంటి కొత్త విషయాలను మన సహకార ప్రాధాన్య రంగాల్లో చేర్చుకున్నాం.

ఎస్‌సీవోను ప్రభుత్వాల పరిధికి మించి కూడా పనిచేయించే దిశగా తీసుకుపోవాలనేదే మన ప్రయత్నం. సామాన్య ప్రజానీకాన్ని, యువ శాస్త్రవేత్తలను, పండితులను, అంకుర సంస్థలను కూడా పరస్పరం సంధానించాలి.

మన దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పటిష్ఠ పరిచేందుకు ఇవాళ, నేను ఒక ప్రతిపాదన తీసుకురాదలిచాను. అది.. ఎస్‌సీవోలో భాగంగా ఒక సివిలిజేషనల్ డైలాగ్ ఫోరమ్ (నాగరికత ప్రధానమైన చర్చా వేదిక)ను ఏర్పాటు చేయాలి.. అనే ప్రతిపాదన.

**మిగతా 27 లో...**

# ప్రధాని నరేంద్ర మోడీ జపాన్ పర్యటన



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 29, 30 తేదీల్లో చేసిన జపాన్ అధికారిక పర్యటన భారత్-జపాన్ సంబంధాలను "స్పెషల్ స్ట్రాటజిక్ అండ్ గ్లోబల్ పార్ట్నర్‌షిప్"గా ఉన్నతీకరించింది. రాజకీయ, ఆర్థిక, సాంకేతిక, పర్యావరణ రంగాలలో కుదిరిన ఒప్పందాలు రెండు దేశాల భవిష్యత్ ప్రగతికి బలమైన పునాది వేశాయి. ఈ పర్యటన భారత్‌ను గ్లోబల్ ఆర్థికశక్తిగా, జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామిగా నిరూపించింది. రెండు దేశాల మధ్య సహకారానికి కొత్త దిశను చూపించింది. భారత్-జపాన్ సంబంధాలలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోడీ 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. జపాన్ ప్రధానమంత్రి శ్రీ షిగెరు ఇషిబాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 16 మంది ప్రిఫెక్చర్ గవర్నర్లతో సమావేశం భోజన సమావేశాలు వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేయడం, క్వాడ్ (భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా) సహకారాన్ని పెంచడం, అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని భర్తీ చేయడం వంటి రాజకీయ, ఆర్థిక లక్ష్యాలను సాధించింది.

## టోక్యోలో ఘన స్వాగతం - ఆహ్వానం

టోక్యోలో ప్రధానమంత్రి మోడీకి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా, ఆయన జపాన్ ప్రధానమంత్రి షిగెరు ఇషిబాను భారత్‌లో జరిగే క్వాడ్ శిఖరాగ్ర సమ్మిట్‌కు ఆహ్వానించారు. ఈ ఆహ్వానం రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించబడింది.

## 15వ వార్షిక శిఖరాగ్ర సదస్సు

ఆగస్టు 29న జరిగిన భారత్-జపాన్ 15వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ తన ప్రసంగంలో "మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్" నినాదాన్ని ఉటంకిస్తూ, జపాన్ కంపెనీలను భారత్‌లో పెట్టుబడులు పెట్టమని ఆహ్వానించారు. జపాన్ కంపెనీలు భారత్‌లో ఉపాధి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్నాయని, మరిన్ని పెట్టుబడుల కోసం రెగ్యులేటరీ సంస్కరణలు చేపడతామని ప్రకటించారు. సాంకేతికత, బుల్లెట్ ట్రైన్, యూనికార్న్ స్టార్టప్‌లు, వాణిజ్యం, రక్షణ రంగాలలో సహకారాన్ని పెంచడంపై దృష్టి సారించారు. అదనంగా, జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి (ఏప్రిల్ 22, 2025)ని ఖండిస్తూ, టిఆర్ఎఫ్ బాధ్యత వహించినట్లు పేర్కొన్నారు. భారత్-జపాన్ మధ్య భద్రతా సహకారాన్ని మరింత లోతుగా చేయాలని పిలుపునిచ్చారు. ఈశాన్య చైనా సముద్రం, ఉత్తర కొరియా, మయన్మార్, ఉక్రెయిన్, , మధ్య ప్రాచ్య సమస్యలపై ఐక్యత చూపాలని కోరారు. యూఎన్ఎస్‌సి స్థిర సభ్యత్వం కోసం రెండు దేశాలు పరస్పర మద్దతు ఇవ్వాలని ప్రతిపాదించారు.

## ప్రిఫెక్చర్ గవర్నర్ల సమావేశం

ఆగస్టు 30న జరిగిన ప్రిఫెక్చర్ గవర్నర్ల సమావేశంలో, మోడీ రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్య ప్రణాళికను ప్రారంభించారు. ఇది వాణిజ్యం , పెట్టుబడులకు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. ఎక్స్‌పో 2025 ఒసాకాలో భారత్ పాల్గొనడానికి జపాన్ మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మియాగి ప్రిఫెక్చర్‌లో ఇషిబాతో కలిసి పరిశీలనలు చేశారు.

## ఒప్పందాలు - ప్రకటనలు

శిఖరాగ్ర సదస్సులో భారత్ – జపాన్ మధ్య 13 ముఖ్యమైన ఒప్పందాలు, ఎంఓయూలు కుదిరాయి. ఈ ఒప్పందాలు ఆర్థిక, భద్రత, సాంకేతికత, మానవ వనరులు, పర్యావరణ రంగాలపై దృష్టి సారించాయి. ముఖ్య ఒప్పందాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- భారత్-జపాన్ దశాబ్ద విజన్: రెండు దశాబ్దాల కాలానికి సంబంధించిన సహకార దృక్పథం. ఇది ఆర్థిక, భద్రత, మొబిలిటీ, పర్యావరణం, సాంకేతికత, ఆరోగ్యం, ప్రజల మధ్య సంబంధాలపై దృష్టి సారిస్తుంది.
- భద్రతా సహకార జాయింట్ డిక్లరేషన్: భౌగోళిక రాజకీయాలు, రక్షణ, ఉగ్రవాద వ్యతిరేకతపై సహకారాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం.
- మానవ వనరుల ఎక్స్ఛేంజ్ యాక్షన్ ప్లాన్: 5 సంవత్సరాలలో 5 లక్షల మంది సభ్యుల ఎక్స్ఛేంజ్, నైపుణ్య ఉన్నతీకరణ కోసం జపాన్‌లో 50 వేల మందికి శిక్షణ
- క్రిటికల్ మినరల్స్ సహకారం: సరఫరా చైన్ రక్షణ, ఆర్థిక భద్రతను బలోపేతం చేయడం.



జాయింట్ క్రెడిటింగ్ మెకానిజం: క్లీన్ ఎనర్జీ, కార్బన్ క్రెడిట్‌లపై సహకారం.

- క్లీన్ హైడ్రోజన్, అమ్మోనియా జాయింట్ డిక్లరేషన్: పర్యావరణ స్థిరత్వం, గ్రీన్ టెక్నాలజీపై దృష్టి.
- ఇండియన్ బీమ్‌లైన్ ఎంఒయూ విస్తరణ: కేఈఏ, ట్సుకుబాలో 6 సంవత్సరాల సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధన విస్తరణ.
- ఇండియా-జపాన్ ఎకనామిక్ సెక్యూరిటీ ఇనిషియేటివ్: టెలికాం, ఫార్మా, సెమీకండక్టర్స్, క్లీన్ ఎనర్జీలో సహకారం.
- డిజిటల్ పార్ట్‌నర్‌షిప్ 2.0, ఏఐ కోఆపరేషన్: ఫిబ్రవరి 2026లో భారత్‌లో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో డేటా సెంటర్లు, జాయింట్ రీసెర్చ్.
- ఇవి కాకుండా, ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం షింకాన్‌సెన్ టెక్నాలజీ పరిచయం. 2022 నుంచి 10 ట్రిలియన్ యెన్ ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ టార్గెట్ (ఇందులో 5 ట్రిలియన్ యెన్ ఇప్పటికే పురోగతిలో ఉంది) వంటి ప్రకటనలు కూడా జరిగాయి.

## పర్యటన యొక్క విశేషాలు

### రాజకీయ ప్రాముఖ్యత

ఈ పర్యటన క్వాడ్ సహకారాన్ని బలోపేతం చేసి, చైనా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు భారత్-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఉన్నత సా-థయికి తీసుకెళ్లింది. ఉగ్రవాదం, ఉత్తర కొరియా, యూఎన్ఎస్‌సి సంస్కరణలపై ఐక్యతను ప్రదర్శించింది.

### ఆర్థిక పునరుద్ధరణ

10 ట్రిలియన్ యెన్ ఇన్వెస్ట్‌మెంట్ టార్గెట్, ఎకనామిక్ సెక్యూరిటీ ఇనిషియేటివ్ ద్వారా భారత్ గ్లోబల్ సప్లై చైన్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. జపాన్ కంపెనీలు భారత్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి ఈ పర్యటన ఊతం ఇచ్చింది.

### సాంకేతిక పర్యావరణ దృష్టి

ఏఐ, క్లీన్ ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్‌లో కొత్త సహకారాలు 2025ను సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్ఛేంజ్ సంవత్సరంగా ప్రకటించాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ స్థిరత్వానికి, గ్రీన్ టెక్నాలజీకి దోహదపడతాయి.

### మానవ సంబంధాలు

5 లక్షల మంది ఎక్స్ఛేంజ్, రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్యం ద్వారా రెండు దేశాల ప్రజల మధ్య బంధాలు బలపడతాయి. ఈ కార్యక్రమం సాంస్కృతిక, ఆర్థిక సహకారాన్ని పెంచుతుంది.

## ఉగ్రవాదంపై సమిష్టి పోరాటం

25 వ పేజీ తరువాయి... చక్కని పనితీరు ను కనబరుస్తూ, మార్పును తీసుకురావాలనే ధ్యేయంతో ముందుకు కదులుతోంది. కోవిడ్ సంక్షోభం నుంచి ప్రపంచంలోని ఆర్థిక అనిశ్చితుల వరకు, మేం సవాళ్లను అవకాశాలుగా మార్చుకొనేందుకు శ్రమించాం. విస్తృత శ్రేణి సంస్కరణ లను తీసుకువచ్చేందుకు మేం నిరంతరంగా కృషి చేస్తున్నాం. దీంతో దేశంలో అభివృద్ధితో పాటు అంతర్జాతీయ సహకారా నికి కూడా కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. భారత ప్రగతి ప్రయాణంలో పాల్గొనాల్సిం దిగా నేను మీ అందరినీ స్నేహపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. కాలంతో పాటు ఎస్‌సీవో మారుతుండడం ఎంతో సంతృప్తినిస్తోంది. వ్యవస్థీకృత నేరం, మత్తుమందుల అక్రమ రవాణా, సైబర్ భద్రతల వంటి ఈ కాలపు సవాళ్లను పరిష్కరించడానికి నాలుగు కొత్త కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నారు. సంస్కరణల వైపు మొగ్గు చూపుతున్న ఈ విధానాన్ని మేం స్వాగతిస్తున్నాం. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలను తీసుకువచ్చే విషయంలో ఎస్‌సీవో సభ్యులు పరస్పర సహకారాన్ని ఇప్పటి కన్నా పెంచేందుకు అవకాశం ఉంది.

ఐక్యరాజ్యసమితి 80 వ వార్షికోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు తీసుకురావాలంటూ మనం ముక్తకంఠంతో విజ్ఞప్తి చేయొచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలను కాలం చెల్లిన వ్యవస్థలు అంటూ గిరి గీయడమంటే అది భావి తరాలకు అన్యాయం చేస్తున్నట్లే. నవతరం వర్ణమయ స్వప్నాలను మనం నలుపు, తెలుపుల తెర మీద ప్రదర్శించలేం. తెరను మార్చాల్సిన అవసరముంది. బహు పక్షవాదంతో పాటు సమ్మిళిత ప్రపంచ వ్యవస్థ .. వీటి విషయంలో మార్గదర్శక భూమికను పోషించే అవకాశం ఎస్‌సీవోకు ఉంది. ఈ ముఖ్య అంశంపై ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేస్తుండడాన్ని నేను స్వాగతిస్తున్నాను మేం భాగస్వామ్య దేశాలన్నిటితోను సమన్వయ, సహకారాలతో ముందుకువెళ్తున్నాం. ఎస్‌సీవో తదుపరి చైర్మన్, కిర్గిజ్-స్థాన్ అధ్యక్షుడు, నా స్నేహితుడైన శ్రీ జాపారోవ్‌కు నేను

నా శుభాకాంక్షలు

తెలియజేస్తున్నా. మీకందరికీ ధన్యవాదాలు.

# రాష్ట్ర పునర్ నిర్మాణమే లక్ష్యం




## 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభలో చంద్రబాబు, మాధవ్, పవన్ కల్యాణ్

రాష్ట్ర పునర్ నిర్మాణం లక్ష్యంగా కూటమిలోని మూడు పార్టీలూ పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో తెదేపా, భాజపా, జనసేన పార్టీలూ కలసి అనంతపురం నగరంలో భారీ బహిరంగ సభను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, టిడిపి, జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలు, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరయ్యారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని చెబుతూ రాయలసీమ ప్రాంతీయ సభలా దీన్ని నిర్వహించారు. నాలుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనాలు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ అమలు చేయలేరంటూ వైసిపి నాయకులు హేళన చేశారన్నారు. 'పింఛన్ల పెంపు అంటే అసాధ్యమన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు. దీపం వెలగదన్నారు. ఫ్రీ బస్సు కదలదని ఎగతాళి చేశారు. ఇప్పుడు వాటన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపించింది' అని అన్నారు. మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు ఏదేదో మాట్లాడుతున్నాడని వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. రాష్ట్రంలో 17 కాలేజీలు ఉంటే ఒక్కటి మాత్రమే పూర్తయిందన్నారు. శంకుస్థాపన చేసి రిబ్బన్ కట్ చేసి ఏదో చేశానని చెప్పుకుంటున్నారని జగన్‌పై నిప్పులు చెరిగారు. అసెంబ్లీకి వస్తే మెడికల్ కాలేజీలపై చర్చిద్దామన్నారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాకుండా ఈ ప్రాంతానికి డిఫెన్సు, స్పేస్, సెమీ కండక్టర్, ఆటోమొబైల్, సోలార్, విండ్ ఇలా అనేక రకాల





పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన వాహనమిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు. మూడు పార్టీలూ కలిసి రాష్ట్ర పునర్ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ బంధంగా సుదీర్ఘకాలం కొనసాగుతుందని, వైకుంఠపాళి ఉండబోదని పేర్కొన్నారు.

## మోడీ సహకారంతో రాష్ట్రం పురోగతి దిశగా - మాధవ్

రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే టీడీపీ, భాజపా, జనసేన కూటమి ప్రభుత్వ లక్ష్యమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రం పురోగతి పథంలో దూసుకెళ్తోందని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అవినీతి, అరాచకాలతో ధ్వంసం చేసిందని, మాతృభాషను కూడా తొలగించే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ, మాతృభాషను కాపాడుతోందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ఆలోచనాత్మకంగా రూపొందినవని, ఇవి ప్రతి ఇంటికీ వెలుగునిచ్చే పథకాలని మాధవ్ అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం కృషి చేస్తోందని వివరించారు. ఎన్డీఏ కూటమిపై ప్రజలు చూపిన నమ్మకం, విశ్వాసానికి సూపర్ సిక్స్ పథకాలు ప్రతిరూపమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు వేల కోట్ల నిధులను కేటాయించిందని, రెండేళ్లలో పోలవరం పూర్తి కానుందని మాధవ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కృష్ణా బేసిన్, రాయలసీమకు 215 టీఎంసీల నీటిని అందిస్తుందని, త్వరలోనే అమరావతి ప్రజా రాజధానిగా పూర్తవుతుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. రాష్ట్రంలో రూ.1.30 లక్షల కోట్ల విలువైన 59 జాతీయ రహదారి ప్రాజెక్టులు, పోర్టులు, విమానాశ్రయాలు, పర్యాటక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్రలో అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రాయలసీమలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటవుతున్నాయని, స్టీల్ ప్లాంట్ మరింత ప్రగతి సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రెండు శ్లాబుల జీఎస్టీ విధానంతో రైతులు, మధ్య తరగతి, చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరుతోందని, వెయ్యికి పైగా వస్తువుల ధరలు తగ్గాయని గేమ్ చేంజర్‌గా మారనున్నాయని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులు, చేనేత వస్తువులకు ప్రాధాన్యమివ్వాలని ప్రజలను కోరిన మాధవ్, దేశం స్వయం సమృద్ధి దిశగా ప్రయాణిస్తోందని, రాష్ట్రం కూడా ఈ లక్ష్యంలో భాగస్వామ్యమవుతోందని తెలిపారు. కూటమి ఐక్యత చెక్కుచెదరదని, సూపర్ సిక్స్ పథకాల విజయంతో డబుల్ ఇంజన్ సర్కారు తన సత్తాను చాటిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లలో పోలవరం నిర్మాణం, అమరావతి రాజధాని, రాయలసీమకు జలాలు అందించడం వంటి లక్ష్యాలను సాధిస్తామని స్పష్టం చేశారు.

## ప్రజాశ్రేయస్సుకోసమే కలిసి పనిచేస్తున్నాం పవన్ కల్యాణ్

"రాష్ట్రం బాగుండాలి. ఇంకా ఇంకా బాగుపడాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలి. ఈ ఆకాంక్షతోనే కూటమి ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పనిచేస్తోంది." అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రగతి, ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు నాయకత్వంలో హామీలను అమలు

# ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల ఆధిక్యంతో గెలిచి.. భారతదేశ 15వ ఉప రాష్ట్రపతిగా నిలిచారు. ఈ ఎన్నికలో విజయానికి 377 ఓట్లు అవసరం కాగా రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి 300 ఓట్లు సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 767 మంది పార్లమెంట్ సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ పార్టీలకు చెందిన 12 మంది సభ్యులతోపాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. 15 మంది సభ్యుల ఓట్లు చెల్లలేదు. ఎన్డీఏ కూటమి సభ్యులందరూ రాధాకృష్ణన్‌కు ఓటు వేయగా.. విపక్షాలకు చెందిన సభ్యుల్లో 15 మందికి పైగా క్రాస్ ఓటింగ్ చేసి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు పలికారని స్పష్టమైంది. తెలుగు ఆత్మ గౌరవం పేరుతో ఇండియా కూటమి పక్షాలు తెలుగు ఎంపీల ఓట్లను చీల్చేందుకు చేసిన ప్రయత్నాలు దాదాపు విఫలంకాగా, డీఎంకేకు చెందిన పలువురు సభ్యులు తమిళ ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చి రాధాకృష్ణన్‌కు ఓటు వేయడం గమనార్హం. ఇక..ఎన్డీఏ అభ్యర్థికే తమ మద్దతు అని వైసీపీ ప్రకటించినప్పటికీ.. కనీసం ముగ్గురు వైసీపీ ఎంపీలు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

### 98 శాతం పోలింగ్..

పార్లమెంట్ కొత్త భవనంలోని 'ఎఫ్–101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. ఏడున్నర తర్వాత... 152 ఓట్ల ఆధిక్యంతో రాధాకృష్ణన్ గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్‌చంద్ర మోదీ ప్రకటించారు. ఎన్నికల్లో సుమారు 98% పోలింగ్ జరిగింది.

### ఓటింగ్‌కు దూరంగా...

ఎన్డీయే కూటమి.. ఇండియా కూటమి.. రెండింటికీ తాము సమానదూరం పాటిస్తామంటూ నవీన్‌పట్నాయక్ నేతృత్వంలోని బిజు జనతాదళ్ (బీజేడీ) ఈ ఎన్నికకు దూరంగా ఉంది. ఆ పార్టీకి లోక్‌సభలో ఒక్క ఎంపీ కూడా లేరు. రాజ్యసభలో ఏడుగురు సభ్యులున్నారు. ఇక.. రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయంటూ తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ ఈఎన్నికకు దూరంగా ఉంది. ఆ పార్టీకి కూడా లోక్‌సభలో ఎంపీలు లేరు. రాజ్యసభలో నలుగురు ఎంపీలున్నారు. ఇక.. దేశానికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి ముందుండే పంజాబ్‌కే ఇప్పుడు వరదలతో తీవ్ర కష్టం వస్తే అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆదుకోలేదంటూ శిరోమణి అకాలీదళ్ ఈ ఎన్నికకు దూరంగా ఉంది. ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక ఎంపీ.. కేంద్ర మాజీ మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్. వీరు కాక మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు.

### ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్‌కు రాష్ట్ర పతి, ప్రధాని శుభాకాంక్షలు

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి. రాధాకృష్ణన్ కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభి

## 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభ

చేస్తున్నట్టు చెప్పారు. ప్రజ లకు ఇచ్చిన హామీ మేరకు త్వరలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అమలు చేయనున్నట్టు తెలిపారు. "రాళ్లసీమను రతనాల సీమగా మార్చే ప్రణాళికలతో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం. గ్రామ స్వరాజ్యం స్థాపన లక్ష్య సాధనలో భాగంగా 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించాం. 'పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 2,007 కిలోమీటర్ల పరంగా ఈ మేర బీటీ రోడ్ల నిర్మాణం పూర్తిచేశాం. రైతులకు అండగా లక్షా 55 వేల నీటి కుంటలు నిర్మించాం. వీటి ద్వారా ఒక టీఎంసీ నీటిని నిల్వచేయగలిగాం. ప్రధాని మోదీ సహకారంతో 'పీఎం జన్ 'మన్' పథకం అమలు చేస్తున్నాం. ఉపాధి హామీ పథకం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూ.1,005 కోట్లతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానంచేస్తూ 1,069 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మిస్తున్నాం. తద్వారా గిరిజన ప్రాంతాల్లో నివసించే గర్భిణులకు డోలీ మోతల నుంచి విముక్తి కల్పించనున్నాం. రాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో అటవీ ఏనుగుల బెడద నుంచి రక్షణ కల్పించేందుకు కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చాం." అని పవన్ చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అత్యంత కీలకమని, ఈ విషయంలో తరతమ బేధాలు లేకుండా ముందుకు వెళ్తామని శాసన సభ సాక్షిగా సీఎం అన్నారని గుర్తు చేశారు. తాను అదే మాట చెప్పానని, దానికి కట్టుబడి ముందుకు వెళ్తున్నా మని తెలిపారు. 2047 నాటికి ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతా మని అన్నారు.

### మారీచుల్ని తరిమి కొడదాం - సత్యకుమార్

ప్రధాని నరేంద్రమోడీ, చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌లు ఇచ్చిన హామీ మేరకు ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే వాటిని నెరవేరుస్తూ, సుపరిపాలన అందిస్తూ కూటమి ప్రభుత్వం ఫీల్‌గుడ్ వాతావరణాన్ని అందిస్తోంది. 65 లక్షల మందికి సామాజిక పింఛన్లు, 68 లక్షల మందికి తల్లికి వందనం, కోటి మందికి పైగా దీపం పథకం, 2 కోట్ల మందికి పైగా ఉచిత బస్సు ప్రయాణం, రహదారులు, రైళ్లు, పోర్టులు, పోలవరం పూర్తిచేస్తూ, రాజధానిని నిర్మిస్తూ అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తూ కోట్ల మందికి ఉపాధికి అవకాశం కల్పిస్తోంది. 25 లక్షల హెల్త్ పాలసీ ఇస్తున్నాం. దేశంలోనే ఇదొక గొప్ప పథకంగా మారనుంది. నాణ్యమైన వైద్య విద్యకోసం మెడికల్ కళాశాలలను నిర్మిస్తుంటే పరదాలు, బారికేడ్ల చాటున తిరిగిన వైకాపా నాయకత్వం ఓర్వలేక పసలేని విమర్శలు చేస్తోందదన్నారు. వైకాపా హయాంలో నింగి, నేల, ఆకాశం.. ఇలా అన్నింటినీ దోచుకున్న క్లెప్టోక్రసీ గ్యాంగ్ దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతోంది. రాష్ట్ర వనరుల్ని దోపిడీ చేసిన మారీచుల్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి. ఈ మాయామశ్చీంద్రులను భూస్థాపితం చేస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది.



## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

నందనలు తెలిపారు. 'ప్రజా జీవితంలో మీ దశాబ్దాల గొప్ప అనుభవం దేశ పురోగతికి గణనీయంగా దోహదపడుతుంది. విజయవంతమైన, ప్రభావవంతమైన పదవీకాలం కోసం మీకు నా శుభాకాంక్షలు.' అని భారత రాష్ట్రపతి ఆకాంక్షించారు.

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్‌కు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. రాధాకృష్ణన్ జీవితం ఎల్లప్పుడూ ప్రజాసేవకే అంకితమైందని ప్రధాని మోడీ ప్రశంసించారు. అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేసిన వ్యక్తి రాధాకృష్ణన్ అని మోడీ అన్నారు. అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ నిలుస్తారని భావిస్తున్నానని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను రాధాకృష్ణన్ బలోపేతం చేస్తారని ఆశిస్తున్నానని మోడీ చెప్పారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి. రాధాకృష్ణన్‌కి అభినందనలు తెలిపారు. 'సమాజంలో అట్టడుగు స్థాయి నుండి ఎదిగిన నాయకుడి గా మీ వివేకం, పరిపాలన గురించిన లోతైన జ్ఞానం, అణగారిన వర్గాలకు సేవ చేయడం లో సహాయపడతాయని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. ఎగువ సభ పవిత్రతకు సంరక్షకుడిగా మీ ప్రయాణానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు న్నాను.' అని అమిత్ షా అన్నారు.

# భాజపా క్షేత్ర స్థాయి బలోపేతానికి కొత్త ఊపు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీ ఎన్ మాధవ్ చేపట్టిన 'సారథ్యం' యాత్ర, ఆంధ్ర ప్రదేశ్‌లో భాజపాకు ఒక నూతన ఉత్తేజాన్ని, స్పష్టమైన దిశానిర్దేశాన్ని ఇచ్చింది. ఇది కేవలం ఒక పర్యటన కాదు, పార్టీ బలోపేతానికి వేసిన బలమైన పునాది. ఈ యాత్ర ద్వారా కార్యకర్తలలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ప్రజలతో పార్టీకి సంబంధాలు మెరుగుపడ్డాయి. రాష్ట్ర సమస్యలపై పార్టీకి స్పష్టమైన అవగాహన ఏర్పడింది. యాత్ర ముగింపు ఒక ఆరంభం మాత్రమే. ఇక్కడి నుండి బూత్ కమిటీల నిర్మాణం, విస్తృత సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు వంటి కార్యక్రమాలతో ప్రజలలో మరింతగా మమేకం కావాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. 'సారథ్యం' యాత్ర రగిలించిన స్ఫూర్తితో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటి, ఆంధ్రప్రదేశ్‌లో ఒక నిర్ణయాత్మక రాజకీయ శక్తిగా ఎదగడానికి భాజపా సర్వశక్తులూ ఒడ్డటానికి సిద్ధంగా ఉందని ఈ యాత్ర నిరూపించింది.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై తనదైన ముద్రవేసి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరిలూదే లక్ష్యంతో అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ నిర్వహించిన 'సారథ్యం' యాత్ర ఒక వ్యూహాత్మక ముందడుగు. ఇది కేవలం ఒక రాజకీయ పర్యటనగా కాకుండా, పార్టీ శ్రేణులను జాగృతం చేసే ఒక మహాయజ్ఞంగా, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ఒక ప్రజాసంప్రదింపుల వేదికగా, రాష్ట్రంలో భాజపాను ఒక బలమైన రాజకీయ శక్తిగా నిలబెట్టే బృహత్ ప్రణాళికలో కీలక భాగంగా నిలిచింది. 2025 జులైలో ప్రారంభమై, 15 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 25 జిల్లాల్లో సుడిగాలి పర్యటన జరిపి, సెప్టెంబర్ 14న విశాఖపట్నంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ జేపీ నడ్డా సమక్షంలో జరిగిన భారీ బహిరంగ సభతో ఈ యాత్ర విజయవంతంగా ముగిసింది.

## యాత్ర యొక్క వ్యూహాత్మక లక్ష్యాలు

'సారథ్యం' యాత్ర వెనుక స్పష్టమైన, బహుముఖ వ్యూహం ఉంది. ప్రధానంగా కార్యకర్తలను ఉత్తేజపరచడం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, రాజకీయ శక్తి ప్రదర్శన వంటి లక్ష్యాలతో మాధవ్ ఈ యాత్రను రూపొందించారు. ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే పునాది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వారిని సన్నద్ధం చేయడం ఈయాత్ర యొక్క ప్రాథమిక లక్ష్యం. శ్రీ మాధవ్ ప్రతి జిల్లాలోనూ గంటల తరబడి కార్యకర్తలతో ముఖాముఖిగా సమావేశమయ్యారు. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, వారి సమస్యలను ఓపికగా విన్నారు. "ప్రతి కార్యకర్తే పార్టీ నాయకుడు" అనే నినాదంతో వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తప్పక గుర్తింపు, పదవులు లభిస్తాయని, అందుకు తానే ఒక నిదర్శనమని చెప్పడం ద్వారా వారిలో స్ఫూర్తిని రగిలించారు. తమకు ప్రజలకు మధ్య దూరాన్ని తగ్గించి, వారి సమస్యలను, ఆకాంక్షలను నేరుగా తెలుసుకుని, తద్వారా పార్టీ విధానాలను ప్రజారంజకంగా మలచుకునే ప్రయత్నం చేశారు. అలాగే గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని వివరించేందుకు గట్టిగా ప్రయత్నించారు. భారీర్యాలీలు, సమావేశాల ద్వారా పార్టీ బలాన్ని ప్రదర్శించి, అధికార, ప్రతిపక్ష పార్టీలకు బలమైన రాజకీయ సందేశాన్ని పంపి, రాష్ట్రంలో భాజపాను ప్రధాన ప్రతిపక్ష స్థానానికి పోటీదారుగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.

## "ప్రతి ఇంటిపై బీజేపీ జెండా" పిలుపు

"ప్రతి ఇంటిపై బీజేపీ జెండా" అనే పిలుపు కేవలం ఒక నినాదంగా కాకుండా, ఒక స్పష్టమైన కార్యాచరణగా రూపుదిద్దుకుంది. బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడం, సభ్యత్వ నమోదును వేగవంతం చేయడం, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను గుర్తించి వారిని పార్టీకి అనుకూలంగా మలచుకోవడం వంటి అంశాలపై కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల, కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఈ విజయ గాథలను ప్రతి గడపకూ చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని ఉద్బోధించారు. కృష్ణా, ఏలూరు, రాజమండ్రి, పల్నాడు వంటి జిల్లాల్లో సమావేశాలకు కార్యకర్తలు భారీసంఖ్యలో హాజరు కావడం, పార్టీలో దీర్ఘకాలంగా సేవ చేస్తున్న సీనియర్ కార్యకర్తలను ప్రత్యేకంగా సత్కరించడం వంటివి కేడర్‌లో కొత్త జోష్‌ను నింపాయి. ఈ యాత్ర

ద్వారా, రాబోయే స్థానిక ఎన్నికల యుద్ధానికి భాజపా తన సైన్యాన్ని సిద్ధం చేసుకుందనడంలో సందేహం లేదు.

## ప్రజల వద్దకు పాలన: 'చాయ్ పే చర్చ'తో జనహృదయాల్లోకి

రాజకీయ నాయకులు సాధారణంగా వేదికలెక్కి ప్రసంగాలు చేస్తారు. కానీ, మాధవ్ అందుకు భిన్నంగా 'చాయ్ పే చర్చ' అనే వినూత్న కార్యక్రమం ద్వారా సామాన్యులతో మమేకమయ్యారు. స్థానిక టీ కొట్టుల వద్ద, గ్రామ కూడళ్లలో ప్రజలతో కలిసి కూర్చొని, వారి దైనందిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్య, వైద్యం, అధ్వాన్నమైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు వంటి అనేక స్థానిక సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తమ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు కొరవడ్డాయని తల్లిదండ్రులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కొల్లేరు ప్రాంతంలోని సుమారు 3 లక్షల మంది పేదల సమస్యలను ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ చర్చల ద్వారా ప్రజలకు, పార్టీ అధ్యక్షుడికి మధ్య ఉన్న అడ్డుగోడలు తొలగిపోయాయి. తమ సమస్యలను వినే ఒక నాయకుడు ఉన్నాడనే భరోసా ప్రజల్లో కలిగింది. కొన్నిసమస్యలపై తక్షణమే అధికారులతో మాట్లాడటం, మరికొన్నింటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం ద్వారా ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచారు. యాత్రలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు నివాళులర్పించడం ద్వారా, స్థానిక ప్రజలతో భావోద్వేగ బంధాన్ని ఏర్పరచుకున్నారు.

## ప్రాంతీయ ఆకాంక్షలకు పెద్దపీట

'సారథ్యం' యాత్రలో మాధవ్ కేవలం సమస్యలను వినడానికే పరిమితం కాలేదు, వాటి పరిష్కారానికి ఒకస్పష్టమైన అభివృద్ధి నమూనాను ప్రజల ముందుంచారు. ప్రతి ప్రాంతం యొక్క భౌగోళిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి హామీలను ప్రకటించడం ఈ యాత్ర




యొక్క మరొక బలం. వలసల నివారణే లక్ష్యంగా, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పైనాపిల్ హబ్ ఏర్పాటు, జంఝావతి, తోటపల్లి ప్రాజెక్టుల పూర్తి వంటి హామీలతో ఉత్తరాంధ్ర ప్రాంత సమగ్రాభివృద్ధికి ఒక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. రైతులు, ఆక్వా రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం, ఆక్వా కల్చర్‌కు రూ.550 కోట్ల కేంద్ర సహాయం, పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, పర్యాటక రంగ అభివృద్ధికి 'స్వదేశీ దర్శన్' పథకం కింద నిధులు వంటి హామీలు కోస్తాంధ్ర ప్రాంతానికి ఇచ్చారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట వేశారు. బెంగళూరు-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే, కడప స్టీల్ ప్లాంట్, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి హామీలతో ఈ ప్రాంత ప్రజలలో కొత్త ఆశలు రేకెత్తించారు.

ఇవే కాకుండా, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కట్టుబడి ఉందని, ఇప్పటికే రూ.15,000 కోట్లు కేటాయించిందని స్పష్టంచేశారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ప్రకటించారు. శాంతి-భద్రతల అంశాన్ని కూడా మాధవ్ బలంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారి విస్తరిస్తోందని, విద్యాసంస్థల వద్ద నిఘా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రవాద కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ విధంగా, అభివృద్ధి, భద్రత అనే రెండు అంశాలను సమన్వయం చేస్తూ, ఒక బాధ్యతాయుతమైన పార్టీగా భాజపాను ప్రజల ముందు నిలిపారు.

## శక్తి ప్రదర్శన - మేధోమథనం

ప్రతి జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీలు, బహిరంగ సభలు భాజపా యొక్క పెరుగుతున్న బలానికి నిదర్శనంగా నిలిచాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. ఈ బలప్రదర్శన ప్రత్యర్థి పార్టీలకు ఒక స్పష్టమైన హెచ్చరిక పంపింది. విశాఖలో జరిగిన ముగింపు సభకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరుకావడం యాత్రకు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిపెట్టింది. నడ్డా తన ప్రసంగంలో, మునుపటి వైసీపీ పాలనను 'అంధకార యుగం'గా అభివర్ణించడం, రాష్ట్ర అభివృద్ధికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించడం, అమరావతి రాజధాని, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీల వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని స్పష్టం చేయడం వంటివి యాత్ర యొక్క రాజకీయ ప్రాధాన్యతను పెంచాయి.

యాత్రలో మరో ముఖ్యమైన అంశం, సాయంత్రం వేళల్లో మేధావులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు నిర్వహించడం. ఒంగోలులో విద్యావేత్తలు, కర్నూలులో న్యాయవాదులు, విశాఖలో పారిశ్రామికవేత్తలతో జరిపిన చర్చలు, రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికపై పార్టీకి ఒక విస్తృత దృక్పథాన్ని అందించాయి. ఇది కేవలం ప్రజాకర్షక రాజకీయాలకే కాకుండా, విధాన రూపకల్పనకు కూడా భాజపా ప్రాధాన్యత ఇస్తుందనే సందేశాన్ని ఇచ్చింది.

# విజయనగరం సర్వతోముఖాభివృద్ధే భాజపా లక్ష్యం




## భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్. మాధవ్

విజయనగరం జిల్లాను అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ పీవీఎన్ మాధవ్ భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "సారథ్యం" కార్యక్రమంలో భాగంగా ఆయన ఆగస్టు 18న విజయనగరం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'చాయ్ పే చర్చా' కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో నేరుగా సంభాషించారు. వారి సమస్యలను ఓపికగా విని, కూటమి ప్రభుత్వం తరపున వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చారు.




### ఉపాధి లేక యువత వలస..

### తల్లిదండ్రుల ఆవేదన

'చాయ్ పే చర్చా' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ గోడు ను మాధవ్ ముందు వెళ్లబోసుకున్నారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివినా, స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఉద్యో గాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వలస వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పారిశ్రామికంగా కళకళలాడిన ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమల స్థాపన జరగకపోగా, ఉన్న పరిశ్రమలు కూడా మూతపడటం తమ పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని వాపోయారు. ఈసమస్యపై తక్షణమే దృష్టి సారించి, యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించే మార్గాలను అన్వేషించాలని వారు కోరారు.

### మూతపడిన ఫెర్రో అల్లాయిస్

### పరిశ్రమలకు పునరుజ్జీవం

ప్రజల సమస్యలపై స్పందించిన మాధవ్, గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్లే జిల్లా పారిశ్రామికంగా వెనుకబడిపోయిందని విమర్శిం



చారు. ముఖ్యంగా, విపరీతంగా పెంచిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తట్టుకోలేక ఎన్నో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోయి మూతపడ్డాయని గుర్తుచేశారు. దీనివల్ల వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తోందని, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించి, మూతపడిన పరిశ్రమలను తిరిగి తెరిపించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. ఉగ్రవాద కుట్రలపై అప్రమత్తత

జిల్లాలో శాంతిభద్రతల అంశాన్ని కూడా మాధవ్ ప్రస్తావించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిపై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. విద్యాసంస్థల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రగ్స్ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇదే సందర్భంలో, ఒక తీవ్రమైన విషయాన్ని ఆయన ప్రజల దృష్టికి తెచ్చారు. విజయనగరం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఇద్దరు యువకులకు పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు తేలడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. దేశంలో మత ఘర్షణలు సృష్టించి, శాంతికి




విఘాతం కలిగించాలని చూస్తున్న ఉగ్రవాదుల కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిఘా వ్యవస్థలు మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సాంస్కృతిక రాజధానిలో శోభాయాత్ర

విజయనగరం కేవలం రాజకీయ కేంద్రం మాత్రమే కాదని, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి నిలయమని మాధవ్ కొనియాడారు. తన పర్యటనలో భాగంగా ఆయన తొలుత ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శి అయిన మహాకవి గురజాడ అప్పారావు స్వగృహాన్ని సందర్శించి, ఆయన స్మృతులను స్మరించుకున్నారు. అనంతరం, కోట కూడలి వద్ద ఉన్న గురజాడ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి ఎస్వీఎన్ నగర్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ శోభాయాత్ర నిర్వహించారు. పర్యటన ముగింపులో, ఆరాధ్య దైవమైన పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని, జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. కాగా, ఈనెల 30న విజయవాడలో 'సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించనున్నట్లు మాధవ్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జంఝావతి, తోటపల్లి జలాలతో సస్యశ్యామలం చేస్తాం



పార్వతీపురం మన్యం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసి, ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఆయన చేపట్టిన పర్యటనలో భాగంగా పార్వతీపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి స్పష్టమైన హామీలు ఇచ్చారు.

## సమస్యలకు శాశ్వత పరిష్కారం

మన్యం జిల్లా జీవనాధారమైన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తామని శ్రీమాధవ్ అన్నారు. జిల్లాలోని కీలకమైన జంఝావతి, తోటపల్లి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి, ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేయవచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా పార్వతీపురం పట్టణ ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, అమలు చేస్తామని స్పష్టం చేశారు. నీటి సమస్యల పరిష్కారం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు.




## పైనాపిల్ హబ్, అటవీ ఉత్పత్తులతో ఆర్థికాభివృద్ధి

మన్యం ప్రాంత సహజ వనరులను సద్వినియోగం చేసుకొని, ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. జిల్లాలో విరివిగా పండే పైనాపిల్‌కు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే లక్ష్యంతో, ఇక్కడ ఒక 'పైనాపిల్ హబ్' ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. దీని వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని వివరించారు. అదేవిధంగా, అటవీ ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి గిరిజనుల ఆదాయం పెంచుతామని, వలసలను అరికట్టడానికి ఇది



ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి పూర్తయితే జిల్లా ముఖచిత్రమే మారిపోతుందని, రవాణా సౌకర్యాలు మెరుగుపడి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఉగ్ర కదలికలపై అప్రమత్తత అవసరం

ప్రశాంతతకు మారుపేరైన మన్యం జిల్లాలో ఉగ్రవాదుల కదలికలు ఉన్నాయన్న సమాచారం ఆందోళన కలిగిస్తోందని, ప్రజలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని శ్రీమాధవ్ సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ వ్యతిరేక, అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని, దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎలాంటి కుట్రలనైనా భగ్నం చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు.

## విద్యాభివృద్ధి, నామినేటెడ్ పదవులపై స్పష్టత

జిల్లా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్రీయ విద్యాలయం, నవోదయ పాఠశాల ఏర్పాటు అత్యవసరమని, కొత్త జిల్లాల గెజిట్ విడుదలైన వెంటనే వాటి మంజూరుకు కృషి చేస్తామని చెప్పారు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణ పనులు 30 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే, రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. కూటమిలో నామినేటెడ్ పదవుల పంపకాలపై కార్యకర్తల్లో ఉన్న అసంతృప్తిని ఆయన ప్రస్తావించారు. ఈ విషయంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో ఇప్పటికే చర్చించ మని, రేషియో ప్రకారం బీజేపీకి రావాల్సిన వాటా కచ్చితంగా దక్కుతుందని భరోసా ఇచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు.

అంతకుముందు, పట్టణానికి విచ్చేసిన మాధవ్‌కు జిల్లా అధ్యక్షుడు డి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పాత బస్టాండ్ వరకు భారీ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ నెల 30న విజయవాడలో 'స్ఫూర్తి' కార్యక్రమం పేరిట సంచార-అర్ధ సంచార విముక్తి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జి.సీతారామాంజనేయ చౌదరి, రెడ్డి పావని, జిల్లా పరిశీలకుడు ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామాన కాషాయ జెండా ఎగరడమే లక్ష్యం



ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీని క్షేత్ర స్థాయి నుండి మరింత బలోపేతం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని, రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కాషాయ జెండా సగర్వంగా ఎగిరే రోజు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ఈ పర్యటన పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## ఘన స్వాగతం, భారీ ర్యాలీ

శ్రీకాకుళం చేరుకున్న పీవీఎన్ మాధవ్‌కు పార్టీ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికాయి. స్థానిక ఏడు రోడ్ల కూడలి నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ, జి.టి. రోడ్డు, సూర్యమహల్, అరసవల్లి జంక్షన్ మీదుగా సన్‌రైజ్ హోటల్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. జై శ్రీరామ్, భారత మాతాకీ జై, భాజపా జిందాబాద్ వంటి నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. రోడ్లన్నీ కాషాయ జెండాలు, ఫ్లెక్సీలతో రెపరెపలాడాయి. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నాయకులు,




యువజన విభాగం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

అనంతరం సన్‌రైజ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాధవ్ ప్రసంగించారు. తన తొలి పర్యటనకు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి అపూర్వ స్వాగతం పలకడం పార్టీ పట్ల వారికున్న అంకితభావానికి నిదర్శనమని, ఇది తనలో నూతనోత్సాహాన్ని నింపిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కుంటుపడిందో గుర్తించి, ఆ ప్రాంతాలపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా వెనుకబడలేదని, గడిచిన ప్రభుత్వాల నిర్లక్ష్యం, రాజకీయ సంకల్ప లోపం కారణంగా ఉద్దేశపూర్వకంగా వెనక్కి నెట్టివేయబడిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## వ్యవసాయ, పర్యాటక రంగాలకు పెద్దపీట

జిల్లా వెనుకబాటుతనాన్ని ప్రస్తావిస్తూ, వ్యవసాయ రంగంలో శ్రీకాకుళం వెనుకబడి ఉండటం బాధాకరమన్నారు. రైతులు ఇప్పటికీ రెండో పంట కోసం ఆకాశం వైపు చూడాల్సిన దుస్థితి నెలకొందని, ఆధునిక సేద్య పద్ధతులు, శాస్త్రీయ విధానాలు అందించి వారి దిగుబడులు పెంచా





ల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. జిల్లాలో జీవవైవిధ్యానికి, పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని, మడ అడవులు, అరుదైన పక్షులు, సుందరమైన తీరప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. 'ప్రసాద్' పథకం ద్వారా అరసవల్లి, 'స్వదేశీ దర్శన్' ద్వారా మహేంద్రగిరి వంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని వివరించారు.

## సంక్షేమం, సామాజిక న్యాయం

కేవలం అభివృద్ధి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కూడా భాజపా సిద్ధాంతమని శ్రీ మాధవ్ అన్నారు. జిల్లాకు చెందిన మహనీయులు, సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి, వారి సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు. చెంచులు, బుడగజంగాలు, ఎరుకల వంటి సంచార జాతులను ఆదరించి, వారికి గౌరవం కల్పించడం ద్వారా మన సంస్కృతికి పునర్జీవం పోసిన వారం అవుతామని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే డీఎన్టీ (డీనోటిఫైడ్ ట్రైబ్స్) సర్టిఫికెట్లు అందించి వారిని గుర్తిస్తున్నారని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా వాటిని అమలు చేసి వారి సంక్షేమానికి బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. వారి జీవన విధానాన్ని వెలుగులోకి తెచ్చేందుకు ఆగస్టు 30న భారీ సదస్సు నిర్వహిస్తామని ప్రకటించారు.

## భవిష్యత్ కార్యాచరణ

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే జిల్లాలో పారిశ్రామిక ప్రగతి ఊపందుకుంటుందని, మూలపేట పోర్టు, కొత్త ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు కేంద్రం అందించిన చేయూత జిల్లా అభివృద్ధి ముఖచిత్రాన్ని మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతామని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమానికి ముందు గాంధీ మందిరంలో 'చాయ్ పే చర్చ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పూడి తిరుపతిరావు, పైడి వేణుగోపాలం, శవ్వాన ఉమామహేశ్వరి, అట్టాడ బాబ్జి, బి. ఉమామహేశ్వరరావు సహా పెద్ద సంఖ్యలో భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ♣♣♣





# గిరిజన సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం






గిరిజనుల సమగ్రాభివృద్ధి, వారి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని ఆయన ఉద్ఘాటించారు. స్థానిక వీఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ శ్రేణులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రాంత అభివృద్ధికి, గిరిజన సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు.

## ప్రతి గిరిజన గడపకూ కేంద్ర పథకాల ఫలాలు

ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి గిరిజనుడి ఇంటిని పరోక్షంగా సందర్శిస్తున్నారని శ్రీమాధవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలద్వారా ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరుతోందని తెలిపారు. “జల్ జీవన్ మిషన్ ద్వారా మారు మూల తండాలకు సైతం స్వచ్ఛమైన తాగునీటిని అందించి, తల్లుల నీటి కష్టాలను తీర్చాం. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్వై) కింద ప్రతి మారుమూల గూడేనికి తారు రోడ్లు నిర్మించి, వారిని బయటి ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల విద్య, వైద్యం, మార్కెట్ సౌకర్యాలు వారికి మరింత చేరువయ్యాయి,” అని వివరించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానించి, గిరిజనులకు స్థానికంగానే ఉపాధి కల్పిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తున్నామని అన్నారు.

## వేగవంతం కానున్న ఏజెన్సీ అభివృద్ధి

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని మరింత వేగవంతం



చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మాధవ్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి విజయనగరం జిల్లాను కలుపుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లా మీదుగా నిర్మించనున్న జాతీయ రహదారి ఈ ప్రాంత ముఖచిత్రాన్నే మార్చబోతోందన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే రవాణాసౌకర్యాలు మెరుగుపడి, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పాడేరులో ఎప్పటినుంచో ఉన్న మెడికల్ కాలేజీ కలను సాకారం చేసి, గిరిజన ప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని, దీనివల్ల అత్యవసర సమయాల్లో ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు.

## విద్యాభివృద్ధికి పెద్దపీట

గిరిజన విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని శ్రీ మాధవ్ పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా 17 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను అందుబాటులోకి తీసుకువచ్చామని గుర్తు చేశారు. "ఈ పాఠశాలల్లో కేవలం చదువు మాత్రమే కాదు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తూ, విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తున్నాం. నాణ్యమైన విద్య ద్వారానే గిరిజన సమాజంలో అసలైన మార్పు సాధ్యం," అని



ఆయన అన్నారు.

## గిరిజన ఉత్పత్తులకు ప్రపంచ ఖ్యాతి

గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకల్పించి, వారికి ఆర్థిక భరోసా ఇచ్చేందుకు ప్రధానమంత్రి వన్‌దన్ వికాస కేంద్రాలను ఏర్పాటు చేశామని మాధవ్ తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఉత్పత్తుల విలువ జోడింపు, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటివి చేపట్టి, గిరిజనులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇక, ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీకి మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. "ప్రధాని మోడీ ప్రత్యేక చొరవతో పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు దాని రుచిని చూపించాం. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కాఫీసాగు విస్తరణకు, రైతులకు ప్రోత్సాహం అందించేందుకు నూతన ప్రాజెక్టును మంజూరు చేశారు. 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' నినాదంతో అరకు కాఫీని అంతర్జాతీయ బ్రాండ్‌గా నిలబెడతాం," అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జీవో 3 పునరుద్ధరణకు కృషి

గిరిజనుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, అందులో భాగంగానే జీవో 3 పునరుద్ధరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మాధవ్ భరోసా ఇచ్చారు. "గత జగన్ ప్రభుత్వం కోర్టులో సరైన వాదనలు వినిపించకపోవడం వల్లే గిరిజనుల ఉపాధి హక్కులకు భంగం కలిగిస్తూ జీవో 3 రద్దయ్యింది. న్యాయపరమైన చిక్కులను అధిగమించి, స్థానిక గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు దక్కేలా చూస్తాం," అని స్పష్టం చేశారు.



# కేరళ స్ఫూర్తితో కోనసీమ సమగ్రాభివృద్ధి



అందమైన గోదావరి పాయలు, పచ్చని కొబ్బరి తోటలతో కేరళను తలపించే కోనసీమ ప్రాంతాన్ని అదే స్థాయిలో పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం చేపట్టిన 'సారథ్యం యాత్ర'లో భాగంగా ఆగస్టు 25న ఆయన అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ, బహిరంగ సభ, 'చాయ్ పే చర్చ' వంటి పలు కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### కొబ్బరి కార్మికులకు మోదీ ప్రభుత్వం భరోసా

కోనసీమ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న కొబ్బరి, తాటిచెట్లు ఎక్కే కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీమాధవ్ అన్నారు. అత్యంత ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న ఈ కార్మికులకోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం ఒక ప్రత్యేక బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం కింద చెల్లించాల్సిన ప్రీమియంలో కేంద్రం 75 శాతం భరిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 25 శాతం చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. ఈ స్కీమ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది కొబ్బరి కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని, ఇది వారి జీవితాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



అంబేద్కర్ కోనసీమ

### 'ప్రధాని ప్రతి ఇంటి గడప దాటారు'

అనంతరం కాపు కల్యాణమండపంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ మాధవ్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. "ప్రధాని మోదీ కేవలం ఢిల్లీకి మాత్రమే పరిమితం కాలేదు. ఆయన ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్, పీఎం కిసాన్, ఉజ్వల యోజన వంటి అనేక పథకాల ద్వారా





ప్రతి ఇంటి గడప దాటిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో నిలిచారు" అని ప్రశంసించారు. ఈనెల 30న విజయవాడలో 'డీనోటిఫైడ్ ట్రైబ్స్' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, సంచార జాతులుగా పిలవబడుతున్న వారిని 'సదాచార్య వారసులు'గా గౌరవించి, వారి అభ్యున్నతికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన ఘనత మోదీకే దక్కుతుందని అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరినీ భాజపా అధిష్ఠానం గుర్తిం చి తగు ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు.

ఎమ్మెల్సీ, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని, మారుమూల ప్రాంతం నుంచి ఆయన చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత భాజపా కార్యకర్తలపై ఉందన్నారు.

బహిరంగ సభకు జిల్లా భాజపా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, యువమోర్చా రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి, అయిలా సత్యనారాయణ, తమనంపూడి రామకృష్ణారెడ్డి, రామ్మోహనరావు, జిల్లాశాఖ మాజీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యిళ్ల సత్యనారాయణ, చీకురుమెల్లి శ్రీనివాస్, పాలూరి సత్యానందం, కర్రి చిట్టిబాబు, మోకా వెంకటసుబ్బారావు, మాలే శ్రీనివాసనగేష్, అయ్యల బాషా పాల్గొన్నారు.

## అట్టహాసంగా సారథ్య యాత్ర

అంతకుముందు, అమలాపురం గడియారస్తంభం సెంటర్‌కు చేరుకున్న పీవీఎన్ మాధవ్‌కు పార్టీ శ్రేణులు మేళతాళాలు, జై మోడీ నినాదాలతో అఖండ స్వాగతం పలికాయి. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, జిల్లా మాజీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, నల్లా పవన్ కుమార్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. గడియారస్తంభం సెంటర్ నుంచి ముమ్మిడివరం గేట్ మీదుగా కాపునాడు కల్యాణ మండపం వరకు సాగిన ఈ యాత్రలో వేలాదిగా కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## చాయ్ పే చర్చలో అభివృద్ధిపై స్పష్టత

ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జరిగిన 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో మాధవ్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి చిరకాల స్వప్నమైన కోనసీమ రైల్వే లైన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. "గోదావరి నదులు, సముద్రతీరంతో ఉన్న ఈ ప్రాంతంలో కొంకణ్ రైల్వే తరహాలో ప్రాజెక్టులు అభివృద్ధి చేసి పర్యాటక రంగాన్ని బలోపేతం చేస్తాం. ఇక్కడి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన అంతర్వేది, వాడపల్లి, ద్రాక్షారామం వంటి అన్నింటినీ ఒక సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి 'టెంపుల్ టూరిజం'ను ప్రోత్సహిస్తాం" అని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని ఆటో కార్మికులు తన దృష్టికి తెచ్చారని, వారి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, యువమోర్చా రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి, యాళ్ల దొరబాబు, నల్లా పవన్‌కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలి




భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేవలం పార్టీ బాధ్యతలు నిర్వర్తించడంతో సరి పెట్టుకోకుండా, సమాజానికి దిశానిర్దేశం చేస్తూ, రాజకీయాల్లో 'నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీ ఎన్ మాధవ్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉన్నప్పుడే రాజకీయంగా గౌరవం, ప్రాధాన్యత లభిస్తాయని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ బలోపేతంకోసం చేపట్టిన 'సారథ్యం యాత్ర' లో భాగంగా కాకినాడ విచ్చేసిన ఆయన, నగరం లో పలు కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు.

## నగరంలో పర్యటనలు, భారీ ప్రదర్శన

తన పర్యటనలో భాగంగా మాధవ్ తొలుత నాగ మల్లితోట జంక్షన్ వద్ద 'చాయ్ పే చర్చ' కార్యక్ర మంలో పాల్గొన్నారు. అక్కడ స్థానిక ప్రజలు, కార్యకర్తలతో కలిసి తేనీరు సేవిస్తూ, వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగ ర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (వనమా డి కొండబాబు)తో కలిసి అన్నమ్మటీ సెంటర్ లోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త మల్లాడి సత్యలింగ నాయకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆ తర్వాత టూటౌన్‌కు చేరుకున్న మాధవ్‌కు జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలి




కాయి. అక్కడి నుంచి సూర్యకళామందిరం వర కు వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా ముందుకు సాగారు. ఏలేశ్వ రం నుంచి బీజేపీ సీనియర్ నేత పైలా బోస్ సారథ్యంలో సుమారు నాలుగు వందల స్కూటర్ల తో యువకులు భారీ ప్రదర్శనగా తరలివచ్చి ఈ ర్యాలీలో కలవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సూర్యకళామందిరంలో జరిగిన పార్టీ విస్తృతస్థా యి సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ, రాజ కీయాల్లో గౌరవం దక్కాలంటే క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలని స్పష్టం చేశారు. "ప్రతి కార్యకర్త పార్టీకి బలమైన స్తంభం లాంటి వాడు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి పార్టీ లోకి కొత్త చేరికలను ప్రోత్సహించాలి. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలను, వాటి లక్ష్యాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిం చాలి. లబ్ధిదారులకు అవి చేరేలా చొరవ చూపా లి," అని ఆయన సూచించారు.

## జిల్లా అభివృద్ధికి కేంద్రం చేయూత

జిల్లా సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పు డూ అండగా ఉంటుందని మాధవ్ భరోసా ఇచ్చా రు. "కాకినాడసెజ్‌లో కొత్త పరిశ్రమలను స్థాపిం చి, వేలాది మంది యువతకు ఉపాధి కల్పించేం దుకు కేంద్రం కృషి చేస్తోంది. అదేవిధంగా, కాకినాడ పోర్టు అభివృద్ధి, విస్తరణ ద్వారా ఈ ప్రాంతాన్ని ఒక కీలకమైన వాణిజ్య కేంద్రంగా





తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుంది," అని ఆయన వివరించారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు.

సాయంత్రం ది కోకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాణిజ్యవేత్తలతో మాధవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి సమస్యలను సావధానంగా విని, పరిశ్రమల అభివృద్ధికి, వ్యాపార అనుకూల వాతావరణం కల్పిం చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు.




ఈ కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మీప్రసన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కార్యదర్శులు పైడా కృష్ణమోహన్, యెనిమిరెడ్డి మాలకొండయ్య, నాయకులు కర్రి చిట్టిబాబు, శ్రీనివాసరాజు, యార్లగడ్డ రాంకుమార్, పెద్దిరెడ్డి రవికిరణ్, తోట సర్వారాయుడు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో స్మార్ట్‌సిటీ నిధుల దుర్వినియోగం

అంతకుముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ హయాంలో కాకినాడ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుకు కేంద్రం కేటాయించిన నిధులు భారీగా దుర్వినియోగం అయ్యాయని తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రం వందల కోట్లు మంజూరు చేసినా, ఆ నిధులతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగలేదని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పుడు ఏర్పడిన 'డబుల్ ఇంజిన్ సర్కార్' (కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం)తో అభివృద్ధి పరుగులు పెడుతుందని, రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ప్రతి కార్యకర్త ప్రజాప్రతినిధిగా ఎదగాలి



భారతీయ జనతా పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త కేవలం పార్టీ సేవకే పరిమితం కాకుండా, రానున్న రోజుల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యే లక్ష్యంతో పనిచేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎస్ మాధవ్ పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు చేపట్టిన 'సౌరభ్యం' యాత్రలో భాగంగా ఆయన రాజమహేంద్రవరం నగరానికి విచ్చేశారు. ఈ పర్యటనలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు.




రాజమహేంద్రవరం

## రోజు మొత్తం జనంలోనే..

తన పర్యటనలో భాగంగా ఉదయం 'చాయ్ పే చర్చ' కార్యక్రమంతో ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం మధ్యాహ్నం సుబ్రహ్మణ్య మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో ప్రసంగించారు. మీడియా మిత్రులతో ప్రత్యేకంగా చిట్‌చాట్ నిర్వహించి, పార్టీ విధానాలను వివరించారు. సాయంత్రం పార్టీ ముఖ్య కార్యకర్తలు, న్యాయవాదులు, వైద్యులు, వ్యాపారులు వంటి వివిధ రంగాల నిపుణులతో సమావేశమై వారి అభిప్రాయాలను స్వీకరించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, భాజపా రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రీమధుకర్ జీ, ప్రచార కార్యదర్శి దయాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## పోలవరంపై ప్రత్యేక దృష్టి

ఈసందర్భంగా శ్రీ మాధవ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిఅండగా నిలుస్తుందని స్పష్టంచేశారు."గత వైసీపీ ప్రభుత్వ హయాం



లో పోలవరం పనులు నత్తనడకన సాగాయి. కానీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పోలవరంపై ప్రత్యేక దృష్టి సారిం చింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.15 వేల కోట్లు విడుదల చేసింది. రానున్న రెండేళ్లలో పోలవరం ఎడమకాలువ ద్వారా నీళ్లు ప్రవహిం చేలా పనులు శరవేగంగా జరుగుతున్నాయి" అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్త యితే ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల ప్రజల దశాబ్దాల సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామస్థాయిలో పార్టీ పటిష్టం

రాష్ట్రవ్యాప్తంగా భాజపాని గ్రామస్థాయిలో మరిం త పటిష్టం చేయడానికి "మన పార్టీ మన జెం డా" అనే పేరుతో ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు శ్రీమాధవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిఇంటికీ భాజపా జెండా ను చేరవేసి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కూటమిలో సముచిత స్థానం లభించడం లేదని కొందరిలో ఉన్న అసంతృప్తి వాస్తవమే అయినా, మూడు పార్టీలమధ్య సమన్వయంతో, అందరికీ న్యాయం జరిగేలా పదవుల పంపిణీ జరుగుతోందని కార్యకర్తలు గమనించాలని సూచించారు.

## రాజమహేంద్రవరంపై హామీల వర్షం

రాజమహేంద్రవరం తనకు అత్యంత ఇష్టమైన ప్రాంతమని, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశ లింగం నడయాడిన ఈ నేలపై అడుగుపెట్టడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గంగా నది తీరాన జరిగే కుంభమేళా తరహాలో, అంతకంటే గొప్పగా రాజమహేంద్రవరంలో గోదావరి పుష్క రాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. భాజపా పాలనలోనే నగరానికి అనుసంధానంగా జాతీయ రహదారులు, మోరంపూడి, జోన్నాడ, ఉంౖడాజ వరం, తేతలి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూర య్యాయని గుర్తుచేశారు. దేవుడి దర్శనానికి వెళ్లా లంటే డబ్బులు ఇవ్వాల్సి రావడం బాధగానే ఉం దన్నారు. అయోధ్య రామాలయంలో దర్శనం, ప్రసాదాల విషయంలో ఆదర్శవంతమైన వ్యవస్థ నిర్మాణమైంది. అలాంటి వ్యవస్థ అన్ని చోట్లా



జరగాలన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి: పురందేశ్వరి

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉండటంతో డబుల్ ఇంజిన్ సర్కార్ ఫలాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. రాష్ట్ర సమగ్రా భివృద్ధికి ప్రధాని మోడీ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనపై పోరాడిన ఘనత భాజపా కార్యకర్తలదేనని ప్రశంసించారు. ప్రధాని మోడీ తల్లిని కించపరిచేలా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఆయన సంస్కారానికి నిదర్శన మని, ఇలాంటి విమర్శలను ప్రతి కార్యకర్త సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆమె పిలుపు నిచ్చారు.

## దిశానిర్దేశం చేసే నాయకుడు మాధవ్: సోము వీర్రాజు

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీకి సరైన దిశ, దశను చూపించగల శక్తియు క్తులు పీవీఎన్ మాధవ్‌లో ఉన్నాయని కొనియా డారు. ఆయన నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థా యిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

అనపర్తి ఎమ్మెల్సీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, రాష్ట్రానికి అవసరమైన నిధులను, సహకారాన్ని అందిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ, జగన్మోహన్ రెడ్డి పరిపక్వత లేని విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

## అట్టహాసంగా శోభాయాత్ర

మాధవ్ పర్యటన సందర్భంగా నగరంలో భారీ శోభాయాత్ర నిర్వహించారు. తొలుత కందుకూరి వీరేశలింగం పంతులు సమాధి వద్ద పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాళులర్పించారు. అనంతరం కోలాటాలు, తప్పెటగుళ్లు వంటి జానపద కళాకారుల ప్రదర్శనల నడుమ వై జంక్షన్ నుంచి దేవీ చౌక్ వరకు యాత్ర అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు బొమ్ముల దత్తు, స్వప్నకుమారి, దిలీప్, రేలంగి శ్రీదేవి, కృష్ణభగవాన్, రొంగల గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బూత్ స్థాయి నుంచే భాజపాకి పునాది పటిష్టం కావాలి



భారతీయ జనతా పార్టీలో అట్టడుగు స్థాయి కార్యకర్తకే అగ్రపీఠం లభిస్తుందని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే మనందరి లక్ష్యం కావాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే వారికే పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు లభిస్తాయని ఉద్ఘాటించారు. “ఒక సాధారణ కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి, అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు రాష్ట్ర పగ్గాలు చేపట్టాను. నా ప్రయాణమే పార్టీ సిద్ధాంతాలకు, కార్యకర్తలకు ఇచ్చే గౌరవానికి ప్రత్యక్ష నిదర్శనం” అని ఆయన పేర్కొన్నారు. తన ‘సారథ్యం యాత్ర’లో భాగంగా ఏలూరులో పర్యటించిన ఆయన, పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపారు.




## ఛాయ్ పే చర్చతో ప్రజా సమస్యల మథనం

యాత్రలో భాగంగా, మాధవ్ తన దినచర్యను ప్రజలతో మమేకమవుతూ ప్రారంభించారు. ఏలూరులోని బిర్లాభవన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ‘ఛాయ్ పే చర్చ’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ సామాన్య ప్రజలు, పేదలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, స్థానిక సవాళ్లపై ఆరా తీశారు. అణగారిన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ధ్యేయమని, వారి రాజకీయ, సామాజిక గుర్తింపునకు భాజపా ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రభుత్వాసుపత్రి రోడ్డులోని మూర్తిరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, గారపాటి తపనాచౌదరి, అంబికా కృష్ణ తదితరులు ఉన్నారు.

## నగరంలో హోరెత్తిన శోభాయాత్ర

అనంతరం పాతబస్టాండ్ నుంచి జూట్‌మిల్లు వరకు భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈయాత్ర నగరంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. బ్యాండ్ మేళాల హోరు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, కార్యకర్తల జయజయధ్వానాల మధ్య యాత్ర ఉత్సాహంగా సాగింది. నాయకులు, వందలాది మంది కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ మాస్కులను ధరించి పాల్గొనడం యాత్రకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శోభాయాత్ర నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

## త్యాగం, కృషితో ప్రజల్లోకి వెళ్లాలి

బైపాస్ రోడ్డులో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాధవ్ దిశానిర్దేశం చేశారు. “త్యాగం, నిరంతర కృషి, పట్టుదల, క్రమశిక్షణ,



అవసరమైతే బలిదానాలకు కూడా సిద్ధపడాలనే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా వెళ్లాలి. వారిలో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి సైనికుల్లా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి

"రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలలో సింహభాగం నిధులు నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న వాస్తవాన్ని ప్రతీ గడపకూ చేర్చాలి. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి వంటిది. దాని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు కేంద్రం ఇటీవల రూ.15 వేల కోట్లు కేటాయించి తన చిత్తశుద్ధిని చాటుకుంది. కొల్లేరు ప్రాంతంలోని దాదాపు మూడు లక్షల మంది పేదల దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపి, వారికి న్యాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉంది" అని మాధవ్ వివరించారు.

## అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

"కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమిష్టి కృషితో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఏలూరు జిల్లాకు గుండెకాయ వంటి ఆక్వా, నిమ్మ రైతుల సమస్యలపై మాకు పూర్తి అవగాహన ఉంది. వారి ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, గిట్టుబాటు ధర లభించేలా చూస్తాం. ఆక్వా కల్చర్ అభ్యున్నతి, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కోసం రాబోయే రోజుల్లో రూ.550 కోట్లతో ఒక సమగ్ర ప్రణాళికను రూపొందిస్తున్నాం. జిల్లాలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రతి





సమస్యకూ పరిష్కారం చూపే బాధ్యత నేను తీసుకుంటాను" అని మాధవ్ భరోసా ఇచ్చారు.

## స్థానిక సమస్యలపై నేతల గళం

ఈ సమావేశంలో ఇతర నాయకులు కూడా స్థానిక సమస్యలను ప్రస్తావించి, పార్టీ బలోపేతానికి తమ సూచనలు అందించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తపనా చౌదరి, నిర్మలా కిషోర్ మాట్లాడుతూ, "ఒకప్పుడు సాధారణ కార్యకర్తలుగా ఉన్న ఎందరో నేడు జిల్లా నుంచి జాతీయ స్థాయిలో మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. ఈ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకుని, పార్టీ పటిష్టతకు కంకణబద్ధులు కావాలి" అన్నారు.

జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ మాట్లాడుతూ, "కొల్లేరు కాంటూరు కుదింపు సమస్యను తక్షణమే పరిష్కరించాలి. ఇది లక్షలాది మంది జీవితాలతో ముడిపడి ఉన్న అంశం. అదేవిధంగా, గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపడితే రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయి" అని కోరారు.

పార్టీ రాష్ట్ర ముఖ్య ఆహ్వానితులు అంబికాకృష్ణ మాటాడుతూ, "నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్న బీసీ నేత పాకా సత్యనారాయణకు రాజ్యసభ సభ్యత్వం, మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడమే బీజేపీలో సామాన్య కార్యకర్తకు లభించే గౌరవానికి నిదర్శనం" అని హర్షం వ్యక్తం చేశారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కొల్లేరు సమస్యపై స్పందిస్తూ, "కాంటూరు కుదింపు సాంకేతికంగా సాధ్యం కాకపో వచ్చు, కానీ జిరాయితీ, పట్టా భూములు కలిగిన వేలాది మంది రైతులకు న్యాయం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు.

యాత్రలో భాగంగా సాయంత్రం, మాధవ్ అంబికా కృష్ణ ఆధ్వర్యంలో నగరంలోని మేధావులు, పురప్రముఖులు, పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమై జిల్లా అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమాలో పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి ఎమధుకరజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లక్ష్మీప్రసన్న నాగోతి రమేష్ నాయుడు, రాష్ట్ర మహిళా నాయకురాలు శరణాల మాలతీ రాణి, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గాది రాంబాబు, కొరళ్ల సుధాకరకృష్ణ, జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి నరేంద్రప్రకాష్, కట్నేని లక్ష్మీప్రసాద్, ఇందుకూరి అశోక్‌చక్రవర్తి, కారంకి శ్రీనివాస్, నగరపాటి సత్యనారాయణ, గుమ్మడి చైతన్య, నారాయణ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్ర అభివృద్ధి





గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన వేలాది కోట్ల నిధులు దారి మళ్లాయని, రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని భాజపా సర్కార్ సహకారంతో "డబుల్ ఇంజన్" పాలన అందిస్తోందని, దీని ఫలితంగా అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పీవీఎన్ మాధవ్ మచిలీపట్నంలో సారథ్యం పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై మాట్లాడారు.

## నిధుల దుర్వినియోగంతో ఐదేళ్ల తిరోగమనం

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కి వెళ్లిపోయిందని మాధవ్ ఆరోపించారు. 'కేంద్రం 'జల్ జీవన్ మిషన్', 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' వంటి ఎన్నో పథకాలకు వేలాది కోట్లు విడుదల చేస్తే, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి తమ సొంత పథకాలకు వాడుకుంది. దీనివల్ల అసలైన లబ్ధిదారులకు ప్రయోజనం చేరలేదు. అభివృద్ధి ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారు," అని ఆయన విమర్శించారు.




మచిలీపట్నం

## కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంపూర్ణ సమన్వయం ఏర్పడిందని మాధవ్ తెలిపారు. "ఇప్పుడు ఢిల్లీలో అడిగితే, ఇక్కడ అమరావతిలో పనులు జరుగుతున్నాయి. నిధుల ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేవు. చిన్న ఓడరేవుల నిర్మాణానికి కేంద్రం ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఇది రాష్ట్ర తీరప్రాంత



అభివృద్ధికి, మత్స్యకారుల జీవనోపాధికి ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు. రాష్ట్రంలో రైల్వే లైన్ల అభివృద్ధికి, ప్రయాణికుల సౌకర్యా లకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శ్రీమాధవ్ స్పష్టం చేశారు. "రాష్ట్రంలోని పలు కీలక రైల్వే లైన్ల విస్తరణ, విద్యుద్దీకరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతున్నాం. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మచిలీపట్నం-తిరుపతి రైలును ప్రతిరోజూ నడిపేలా చూడాలని కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి త్వరలోనే తీసుకెళ్తాం. దీంతో వాణిజ్య కేంద్రమైన బందరు నుంచి ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతికి ప్రయాణం సులభతరం అవుతుంది," అని ఆయన హామీ ఇచ్చారు. బందరు రైల్వే స్టేషన్‌ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## స్థానిక అంశాలపై ప్రత్యేక దృష్టి

మచిలీపట్నం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు, స్వాతంత్ర్య సమరయోధులు భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో వ్యక్తిగతంగా చర్చిస్తానని చెప్పారు. అలాగే, ఎన్టీఆర్ జిల్లాకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలనేది ప్రజల చిరకాల ఆకాంక్ష అని, ఈ విషయాన్ని పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్తామని శ్రీమాధవ్ ప్రకటించారు.

## బందరు పోర్టుతో యువతకు ఉపాధి

బహుళ ప్రయోజనకారి అయిన మచిలీపట్నం పోర్టు పనులు త్వరలోనే పూర్తవుతాయని, దీని ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. "పోర్టు కేవలం సరుకు రవాణాకే పరిమితం కాదు. దానికి అనుబంధంగా పరిశ్రమలు స్థాపించేలా ప్రోత్సహిస్తాం. ఇక్కడ ఒక పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసి, యువత వలసలు వెళ్లకుండా స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం," అని ఆయన పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా 'స్వదేశీ దర్శన్' పథకం కింద మచిలీపట్నంకు కేంద్రం రూ. 11 కోట్లు విడుదల చేసిందని, ఆ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## జీఎస్టీ తగ్గింపు, స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం

దేశవ్యాప్తంగా జీఎస్టీ రేట్లను తగ్గించడం వల్ల లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో వెసులుబాటు కలిగిందని శ్రీమాధవ్ అన్నారు. నిత్యావసర వస్తువులపై పన్నుల భారం తగ్గడం వల్ల ప్రజలకు ఎంతో ఊరట లభించిందన్నారు. స్థానిక ఉత్పత్తులైన బందరు రోల్డ్ గోల్డ్, పెడన కలంకారీ వస్త్రాలు, బందరు లడ్డూకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, వృత్తికారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం యూరియాను విడుదల చేసినా, క్షేత్రస్థాయిలో రైతులకు చేరడంలో ఇబ్బందులు ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశానిర్దేశం

రానున్న కాలంలో "మన ఊరు - మన జెండా" కార్యక్రమాన్ని ప్రారంభించి, పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరిగే మునిసిపల్, పంచాయతీ ఎన్నికలలో భాజపా నేతలు పోటీ చేసి గెలవాలని, ప్రజాసేవలో ముందుండాలని సూచించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, అధికార ప్రతినిధి బుచ్చిబాబు, జిల్లా అధ్యక్షుడు తాతినేని శివరాం మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## బందరులో ఘన స్వాగతం, భారీ ర్యాలీ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా మచిలీపట్నం వచ్చిన పీవీఎన్ మాధవ్‌కు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. కార్యకర్తలు ఆయనను గజమాలలతో ఘనంగా సత్కరించారు. వేదికపైకి వచ్చిన గీత కార్మికులు వినూత్న రీతిలో ఆయనకు స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం కోనేరు సెంటర్ నుంచి జిల్లా పరిషత్ సెంటర్ వరకు ట్రాక్టర్లు, ఆటోలు, వందలాది బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీతో నగర వీధులు కాషాయమయమయ్యాయి.

# ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకెళ్దాం




ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మనమంతా ముందుకు వెళ్లాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ శ్రీమాధవ్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ విజయవాడ జిల్లా కార్యకర్తల సమావేశం సితార ఎన్ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీ మాధవ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన, భారతదేశం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న తీరును కొనియాడారు. ముందుగా టీచర్స్ డే సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణను కొనియాడుతూ గురువులందరికి నమస్కారాలు తెలిపారు. అదేవిధంగా ముస్లింలకు పర్వదినం మిలాదున్నబి పండుగ సందర్భంగా. మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు వారందరికీ ఉండాలని ప్రార్థించారు.




విజయవాడ

### సాంస్కృతిక - రాజకీయ ప్రాముఖ్యత

విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, శ్రీమాధవ్ ఈ ప్రాంతం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని కొనియాడారు. విజయవాడ అనేక ప్రముఖ వ్యక్తుల జన్మస్థలంగా ఉందని, ఇది చారిత్రకంగా, రాజకీయంగా కీలకమైన నగరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉదహరిస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం ఒక గేమ్-చేంజర్‌గా మారనుందని, అమరావతి రాజధాని నగరం వైభవంగా నిర్మితమవుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### మోడీ నాయకత్వంలో అభివృద్ధి






ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని శ్రీమాధవ్ వివరించారు. విజయవాడలో 300 కోట్ల రూపాయల వ్యయంతో ముంపు నివారణ పనులు జరుగుతున్నాయని, ఇది నగర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా అమెరికా వంటి దేశాల ఒత్తిడులను ధిక్కరిస్తూ, రష్యా, చైనా అధ్యక్షులతో సమావేశాలలో మోడీ ప్రదర్శించిన దృఢ నిశ్చయాన్ని ఆయన కొనియాడారు. ఈ సమావేశాలలో మోడీకి లభించిన ఘన స్వాగతం భారతదేశం యొక్క పెరిగిన అంతర్జాతీయ ప్రతిష్టను సూచిస్తుందని పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలు: ప్రజలకు నేరుగా అందుతున్న ప్రయోజనాలు

మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని శ్రీమాధవ్ వివరించారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఉచిత బియ్యం పంపిణీ ద్వారా పేద ప్రజలను ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతే కాక, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా నగదు బదిలీ చేసే వ్యవస్థను మోడీ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిందని తెలిపారు. ఈ విధానం పారదర్శకతను పెంచడమే కాక, మధ్యవర్తుల జోక్యాన్ని తొలగించిందని ఆయన పేర్కొన్నారు.

## ఆత్మనిర్భర భారత్ - స్వదేశీ ఉద్యమం

కూటమి ప్రభుత్వం హయాంలో పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేయడం జరిగింది, ఇది గ్రామీణ భారతదేశ అభివృద్ధికి దోహదపడుతుందని శ్రీమాధవ్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీన ఎర్రకోట నుండి ప్రధాని మోడీ ఇచ్చిన ఆత్మనిర్భర భారత్ పిలుపును గుర్తు చేస్తూ, విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ స్వదేశీ ఉద్యమం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, అమెరికా వంటి దేశాలతో సమానంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ, పార్టీకోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని పేర్కొన్నారు. శ్రీమాధవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులవడం ఈ విషయానికి ఒక నిదర్శనమని ఆయన అన్నారు. తూర్పునియోజకవర్గానికి చెందిన క్రికెట్ వ్యాఖ్యాత దొడ్డపనేని కల్యాణ్ కృష్ణ, శ్రీకాంత్, బసవేశ్వరరావు తదితరులు భాజపాలో చేరారు. ఈ కొత్త చేరికలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సమావేశంలో భాజపా నాయకులు పాతూరి నాగభూషణం, రమేష్ నాయుడు, శివకుమార్ పట్నాయక్, బొబ్బూరి శ్రీరామ్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్‌పే చర్చ

'మంచి ఆలోచనలు, చర్చల ద్వారా ఎటువంటి సమస్యకైనా పరిష్కారం దొరుకుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ శ్రీమాధవ్ అన్నారు. ఉదయం విజయవాడలో సత్యంగారి హోటల్ వద్ద జరిగిన చాయ్ పే చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను శ్రీ మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకు వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ్ మాట్లాడుతూ... 'ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం బాగా దెబ్బతింది. కూటమి ప్రభుత్వంలో అమరావతి రాజధాని అభివృద్ధి చెందుతుంది. కేంద్రం సహకారంతో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. జీఎస్టీ తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు మోడీ ఉపశమనం కలిగించారు. గత ఏడాది ఈ రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అన్ని రకాల పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను మనం కొనుగోలు చేయాలి. మళ్లీ దేశవ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలి. ఆరాచక పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? అన్న అంశంపై చర్చ పెట్టాలి. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో ప్రజలే ఆలోచించాలి, ఆత్మనిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దాం' అని మాధవ్ పిలుపునిచ్చారు.

# స్వదేశీ ఉద్యమం చేపడదాం





ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అందరూ స్వదేశీ ఉద్యమం చేపట్టాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ కోరారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా రింగురోడ్డులోని పెంటకోట కన్వెన్షన్ హాలులో నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన అనకాపల్లిలో సత్కారం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.




అనకాపల్లి



అమెరికా సుంకాలు, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన సంక్షోభం నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదన్న భావన చాలా మందిలో ఉందన్నారు. దీన్ని తొలగించేలా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో మాట్లాడతానని చెప్పారు.

ఎంపీ శ్రీ సీఎం రమేశ్ మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనకాపల్లి రాజమహేంద్రవరం రహదారి ఆరు లైన్ల విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలిపారు. సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పలకా రవి, గేదెల స్వరూప్, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్పర్సన్ పిళ్లా రమాకుమారి, భాజపా సీనియర్ నాయకులు పొన్నగంటి అప్పారావు, సురేంద్ర మోహన్, వేణుగోపాలరావు, బొద్దేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పర్యాటక అభివృద్ధికి కృషి

అనకాపల్లి జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

సెప్టెంబరు 11న స్థానిక మెయిన్‌రోడ్డులోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన 'చాయ్ పే చర్చా' కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీ సీఎం రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, వీటికి శాశ్వత భవనాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో 74 రైల్వేస్టేషన్‌లను అమృత్‌భారత్ పథకం కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ రైల్వేజోన్‌ను ప్రధాని మోదీ నాయకత్వంలో సాధించామన్నారు. జిల్లాలోని షుగర్ ఫ్యాక్టరీలను ఇథనాల్ ప్లాంట్లుగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయని స్థానికులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపారులతో సమావేశం

అనకాపల్లి పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వివిధ వ్యాపారులతో  భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎంపీ సిఎం రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని కోరారు. వ్యాపారులను వ్యాపారస్థులుగానే చూస్తామని రాజకీయలతో ముడిపెట్టి ఎలాంటి ఇబ్బందులు కలిగించే పద్ధతులు సమాజంలో ఉండరాదన్నారు. అనకాపల్లి జిల్లాకు అనేక పరిశ్రమలు వస్తున్నాయని, వాటికి అనుబంధంగా వ్యాపారులు, యువత కొత్త ప్రణాళికలు రూపొందించి పరిశ్రమలు స్థాపించే అవసరం ఉందని వివరించారు. అంతా స్వదేశీ వస్తువులు వాడాలని, లోకల్ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ప్రధానంగా మన ప్రాంతంలో తయారయ్యే వస్తువులను మనమే ప్రమోట్ చేయాలన్నారు. అనకాపల్లి



అంటే అందరికీ గుర్తుకు వచ్చేది బెల్లం అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మన బెల్లానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, మరింత బ్రాండింగ్ తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం జీఎస్టీ వల్ల తగ్గిన వాటిని వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో భాజపా నాయకులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ

భాజపా రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో అనకాపల్లి పట్టణానికి తొలిసారి వచ్చిన శ్రీ పీవీఎన్ మాధవ్‌కు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన రాక సందర్భంగా  భాజపా యువ నాయకుడు పలకా రవి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని విజయరామరాజు పేట వద్ద  భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ప్రారంభించగా, చోడవరం రోడ్డు, నెహ్రూ చౌక్, ఎన్టీఆర్ జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ స్టేడియానికి ర్యాలీ చేరుకుంది. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ సీఎం రమేశ్, తదితరులు ఆశీనులై మెయిన్ రోడ్డు మీదుగా రింగు రోడ్డులోని ప్రైవేట్ ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. అంతకు ముందు  భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తో పాటు ఎంపీ సీఎం రమేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వ-రరావు డీసీఎంఎస్ కార్యాలయం ఎదుట ఉన్న బొడ్డేడ అచ్చియ్యనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ డీసీఎంఎస్ వ్యవస్థాపకులు బొడ్డేడ అచ్చియ్యనాయుడు చేసినకృషి మరువలేమన్నారు. సహకార ఉద్యమాన్ని రాష్ట్ర దేశవ్యాప్తంగా ముందుకు తీసుకువెళ్లి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారన్నారు.

## భాజపాలో చేరిన 'చొక్కాకుల'

వైకాపా సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు భాజపాలో చేరారు. ఆయనతో పాటు సబ్బవరం మాజీ ఎంపీపీ, ప్రస్తుత అంతకాపల్లి ఎంపీటీసీ సభ్యుడు గోవింద, అనకాపల్లికి చెందిన వైసీపీ యువ నాయకుడు పలకా రవి పార్టీలో చేరడంతో వీరికి మాధవ్, సీఎం రమేశ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చొక్కాకుల మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, జిల్లా స్థాయిలో ఎంపీ సీఎం రమేశ్ చేస్తున్న కృషికి ఆకర్షితుడినై పార్టీలో చేరినట్టు వెల్లడించారు. గతంలో చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని, భవిష్యత్తులో ప్రాణమున్నంత వరకు భాజపా లోనే కొనసాగుతానని ఆయన స్పష్టంచేశారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.

# ఆక్వా ఎగుమతుల సమస్యకు త్వరలో పరిష్కారం



ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన అధిక పన్నుల సమస్యలకు త్వరలో  పరిష్కారం లభించనుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ హామీ ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో సారథ్యం పర్యటన సందర్భంగా డీఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భాజపా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వారు అడిగిన ప్రశ్నలకు మాధవ్,  కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ,, ఎంపీ పాకా సత్యనారాయణలు సమాధానాలు ఇచ్చారు.  ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న టారిఫ్ సమస్యలపై మాధవ్ వివరంగా మాట్లాడారు. "మా పార్టీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోంది. ఆక్వా రంగం దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రధాని గారికి ఈ సమస్యలను వివరంగా చెప్పాను. టారిఫ్ సమస్యలు ఆరు నెలల్లో పూర్తిగా పరిష్కారవ–వుతాయి. అంతేకాకుండా, ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు 20 దేశాల్లో ఏర్పాటు చేశాం. ఇది రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తుంది" అని




పశ్చిమ గోదావరి

మాధవ్ తెలిపారు. గాంధేయ సోషలిజం భాజపా మూల విధానమని మాధవ్ ప్రస్తావించారు. "మహాత్మా గాంధీ దృష్టిలోని సోషలిజం, సమానత్వం, గ్రామీణాభివృద్ధి మా పార్టీ ఎజెండాలో భాగమే. ఇది మా పాలనలో ప్రతిబింబిస్తోంది" అని ఆయన చెప్పారు. వైద్య రంగంలో ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ మోడల్) ద్వారా మెరుగైన సేవలు అందించవచ్చని, ఇది రోగులకు లాభదాయకమని వివరించారు. "వైద్య



కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పని చేస్తే, మెరుగైన ఫలితాలు వస్తాయి. ఇది డాక్టర్ల లోపాన్ని తగ్గించి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మంచి చికిత్స అందిస్తుంది" అని మాధవ్ అన్నారు.

విద్యారంగంలో కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విద్యా విధానం (ఎన్ఈపీ) ద్వారా విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులు ఎంచుకోవచ్చని ఆయన తెలిపారు. "ఎన్ఈపీ ద్వారా విద్యార్థులకు స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది. వారు తమ ఆసక్తి ఆధారంగా కోర్సులు ఎంచుకోవచ్చు. ఇది యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది" అని మాధవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎన్ఆర్ అసోసియేషన్ సెక్రటరీ గాదిరాజు బాబు, భాజపా జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరానికి దేశ, విదేశాల్లో గుర్తింపు..

భీమవరానికి దేశ విదేశాల్లో వ్యవసాయం, ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందిన ప్రాంతంగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని మాధవ్ అన్నారు. భీమవరంలో నిర్వహించిన పశ్చిమగోదావరి జిల్లా భాజపా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కాకినాడ-నర్సాపురం రైల్వే లైన్ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఎన్హెచ్-165 ఎన్హెచ్-216 అనుసంధానం గోదావరి జిల్లాల అభివృద్ధిలో కీలకం



కానున్నాయన్నారు. ఎన్హెచ్-165 పూర్తి చేయడానికి మంత్రి వర్మ ప్రత్యేకంగా దృష్టి పెట్టి రూ.3,200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తేవడం కోసం రూ.11,400 కోట్లు నిధులు కేంద్రం మంజూరు చేయడంలో మంత్రి వర్మ కృషి అభినందనీయమన్నారు. ఈ నెల 14న విశాఖలో తొలి విడత సారథ్యం యాత్ర ముగింపు సందర్భంగా జరిగే భారీ సభకు భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు. కేంద్ర మంత్రి వర్మ మాట్లాడుతూ భాజపాలో కార్యకర్తల హవా ప్రారంభమైందని అందుకు ఉదాహరణ మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడు కావడం, తనను కేంద్ర మంత్రిగా, సీనియర్ కార్యకర్త పాకా సత్యనారాయణ ఎంపీగా, ఎమ్మెల్సీగా సోము వీర్రాజు వంటి వారి ఎంపికే నన్నారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోడీ దౌత్య నీతి ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు. దేవాలయాలపై వైసీపీ నాయకుడు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు దాచి నాని మాట్లాడటం సరికాదన్నారు. ఆలయాల్లో అపచారం చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. పంచారామాల ఆధ్యాత్మిక యాత్రకు ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, భాజపా కలిసి పోటీ చేస్తాయని స్పష్టం చేశారు.



## భారీ శోభాయాత్ర

భీమవరంలో శోభాయాత్ర యాత్ర భారీ ఉత్సాహంతో సాగింది. ఈ యాత్రను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి భాజపా కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ప్రకాశం చౌక్ సెంటర్లో పార్టీ స్థూపాన్ని మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం ఎడ్ల బండిపై మాధవ్, మంత్రి వర్మ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో ఎంపీ పాకా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు నార్ని తాతాజీ, శ్రీమతి ముళ్ళపూడి రేణుక, కోడూరు లక్ష్మీనారాయణ, పేరిచర్ల సుభాష్ రాజు, అల్లూరి దుర్గరాజు, కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు. యాత్రలో భాజపా జెండాలు, ప్లకార్డులు, ధమ్-డాలు మధురమైన సంగీతంతో వాతావరణం ఉత్సవ స్వరూపం రాగి చేసింది. స్థానికులు రండి మీద నిలబడి చప్పట్లు కొట్టుతూ, పార్టీ నారాలు పాడుతూ యాత్రకు స్వాగతం పలికారు.

# మధ్యతరగతి ప్రజలకు దసరా, దీపావళి కానుక



ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ సంస్కరణలు మధ్యతరగతి ప్రజలకు దసరా, దీపావళి కానుక అని కేంద్రమంత్రి శ్రీజితేంద్ర సింగ్ అభివర్ణించారు. భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా సామాన్య ప్రజలకు ఇంతటి ఆర్థిక వెసులుబాటు కల్పించలేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి ప్రజలకు వివరించడానికి భారతీయ జనతా పార్టీ విశాఖపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చింది. విశాఖ జిల్లా అధ్యక్షుడు పరుశురామ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ ఎరుకు మాంబ ఆలయం నుంచి అక్కయ్యపాలెం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్. మాధవ్ సహా పలువురు భాజపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గించడం వల్ల మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని చెప్పారు. ఇది ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన పండగ బహుమతి అని పేర్కొన్నారు. అనకాపల్లి ఎంపీ శ్రీ సీఎం రమేష్ మాట్లాడుతూ, దసరా పండుగకు ముందు ప్రధాని మోడీ దేశ ప్రజలకు గొప్ప కానుక అందించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కొంతమంది వినియోగదారులతో మాట్లాడి ఏయే వస్తువులపై జీఎస్టీ ఎంత తగ్గిందో వివరించారు. ర్యాలీలో భాజపా రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శులు కె. సురేంద్రమోహన్, యు. సుజాతరాజ్, పార్వతీపురం జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్. దానేష్, డి. రమేష్, ఎస్. నూకరాజు, జిల్లా కార్యదర్శి కె. మహేష్, జిల్లా మీడియా ఇన్‌ఛార్జ్ టి. కోటేశ్వరరావు కూడా పాల్గొన్నారు.





# పదేళ్లుగా పారదర్శక పాలన - కేంద్రమంత్రి జితేంద్రసింగ్





విశాఖపట్నం నొవోటెల్‌లో జరిగిన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా పాలనలో సంస్కరణలు తీసుకొచ్చి, అవినీతి లేకుండా, జవాబుదారీతనంతో కూడిన పారదర్శక సేవలను దేశవ్యాప్తంగా అందిస్తున్నామని తెలిపారు. సిపిజిఆర్ఎఎంఎస్ డిజిటల్ వ్యవస్థ ద్వారా ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని, దీనివల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని ఆయన చెప్పారు. ఈ వ్యవస్థలో ఫిర్యాదుల పరిష్కార రేటు 95%గా ఉందని, ఏడాదికి 26 లక్షలకు పైగా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని ఆయన వివరించారు.

**పాత చట్టాల రద్దు:**

పారదర్శక పాలన కోసం 1,600 పాత చట్టాలను, అలాగే పత్రాల ధృవీక రణ వంటి పాత పద్ధతులను తొలగించామని తెలిపారు. దీనివల్ల అవినీతికి అవకాశం లేకుం డా పోయిందని, అనేక చట్టాలకు సవరణలు కూడా చేశామని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ-ఆఫీస్ వ్యవస్థను అమలు చేయడం ద్వారా డిజి టల్ పాలనను మరింత సులభతరం చేశామని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడంలో డిజిటల్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ విషయంలో భారత్ మరింత ముందుకు వెళ్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రజలకు డిజిటలైజ్డ్ సేవలను అందించడంలో చూపిస్తున్న చొరవను ఆయన ప్రత్యేకంగా జ్యూరీ అవార్డులు మొత్తం 19 అవార్డులను వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## మంత్రి జితేంద్ర సింగ్‌కి సాదర స్వాగతం



నగరంలో జరుగుతున్న జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర) జితేంద్రసింగ్‌కు విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. అధికారులతో పాటు భాజపా జిల్లా అధ్యక్షుడు పరశు రామరాజు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో నగరానికి బయలుదేరి వెళ్లారు. సదస్సులో పాల్గొని తిరిగి సాయంత్రం 5.30 గంటలకు మంత్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం 5.50 గంటల కు ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

# ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌తో మరో స్వదేశీ ఉద్యమం




భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన 'స్వదేశీ' పిలుపును మరోసారి రాష్ట్రవ్యాప్తంగా ఉత్తేజితం చేసేందుకు భారతీయ జనతా పార్టీ ఈ నెల 25 నుంచి 'ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్' కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంతో పాటు ఆర్థిక స్వావలంబనను సాధించడమే లక్ష్య మని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధ వ్ తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరి గిన 'ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్' వర్క్‌షాప్ సందర్భంగా విలేకరులతో మాట్లాడా రు. "ప్రధాని మోడీ ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా దేశ ఆర్థిక ప్రయోజనాలను స్వదేశీయులే పొందా లనే సంకల్పంతో ఈ ఉద్యమాన్ని ప్రారంభించా రు. అంత్యోదయ, సర్వోదయ సిద్ధాంతాలను అనుసరించి ఈ కార్యక్రమం రూపొందించారు. రాష్ట్రంలో ప్రజల్లో ఈ ఉద్యమం గురించి అవగాహన కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడ తాం," అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆత్మ నిర్భ ర్ భారత్ సంకల్ప అభియా న్ జాతీయ కో–కన్వీనర్ శ్రీ హెచ్. రాజా మాట్లాడుతూ, స్వతంత్ర ఉద్యమ కాలంలో కూడా ఆత్మ నిర్భర్ భారత్ భావనకు ప్రాధాన్యత ఉందని గుర్తు చేశారు.

## భారత్‌పై అధిక పన్నులు

"అమెరికా వంటి దేశాలు మల్టీలేటరల్ ట్రేడ్ అగ్రిమెంట్ పేరుతో భారత్‌పై అధిక పన్నులు విధిస్తున్నాయి. అయినప్పటికీ, భారత్ ఎగు మతులు అమెరికాకు కేవలం 7.25 శాతం మాత్రమే. దీనివల్ల భారత్‌కు ఎటువంటి నష్టం లేదు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపే తం చేయవచ్చు," అని రాజా వివరించారు. అదే విధంగా, జీఎస్టీ 2.0 ప్రవేశపెట్టడం ద్వారా కేం ద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాజా తెలిపారు. "2007లోనే మాజీ ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ జీఎస్టీ అవసరాన్ని ప్రస్తావించా రు. దసరా నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 ద్వారా ఎగుమతులు ఆగినప్పటికీ ఆర్థిక నష్టం లేకుండా చూసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది," అని ఆయన అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం, స్థానిక ఉత్పాదకులను ప్రోత్సహించడం, ఆర్థిక స్వావలం బనను సాధించడం వంటి లక్ష్యాలను సాకారం చేయడానికి భాజపా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ అభియాన్ విజ యవంతం కావాలని, ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల ను ఆదరించాలని ఆయన కోరారు.

మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ రాష్ట్ర కన్వీనర్, మీడి యా ఇన్‌ఛార్జ్ కిలారు దిలీప్, రాష్ట్ర కో–కన్వీనర్లు డాక్టర్ ముత్తా నవీన్, అశోక్ రాజు, సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.డి.విల్సన్ బాధ్యతల స్వీకరణ




మాతృభాష విలువను పెంచే వ్యక్తి తెలుగు, సంస్కృత భాషల అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ (శరత్ చంద్ర) అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. అకాడమీ చైర్మన్‌గా ఆర్. డి. విల్సన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. “ఉద్యమ కారుడిగా, రచయితగా, సామాజిక బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తున్న శరత్ చంద్రను అకాడమీ చైర్మన్‌గా నియమించడం ప్రశంసనీయం. విల్సన్.. సామాజిక రంగంలోనే కాకుండా గుర్రం జాషువా వారసుడిగా సాహిత్యంలో తనదైన ముద్ర వేశారు” అని చెప్పారు.

## ఏబీవీపీ విజయం



‘అఖిల భారతీయ విద్యార్థి పరిషత్’ (ఏబీవీపీ) అభ్యర్థులు.. ‘ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం’ (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో అధ్యక్ష స్థానంతో సహా మూడు కీలక పదవులు చేజిక్కించుకున్నారు. కాంగ్రెస్ అనుబంధ ఎన్ఎస్‌యూఐ కేవలం ఉపాధ్యక్ష స్థానంతో సరిపెట్టుకుంది. అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఏబీవీపీ అభ్యర్థి ఆర్యన్ మాన్.. ఎన్ఎస్‌యూఐ అభ్యర్థిపై 16,196 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి రాహుల్ ఝూంస్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఎస్ఐ), అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్‌యూ) కలిసి ఒక్క స్థానాన్నీ గెలవలేకపోయాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న 50 కళాశాలల విద్యార్థులు ఈ ఎన్నికల్లో ఓటేశారు.




## గుర్రం జాషువా జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ మహాకవి గుర్రం జాషువా జీవిత చరిత్రను “సమరసతా స్వరం –జాతీయత గళం” పేరుతో పుస్తకాన్ని రూపొందించింది. ఈ పుస్తకాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్‌డి విల్సన్, భాజపా ప్రధాన కార్యదర్శులు, నాగోతు రమేష్ నాయుడు, లక్ష్మీ ప్రసన్న, మెట్ట ప్రసాద్, రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర పాల్గొన్నారు.

# భాజపా రాష్ట్రవ్యాప్త పక్షోత్సవాలు





ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని (సెప్టెంబర్ 17) పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సేవా పక్షోత్సవాలను నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి డీకే అరుణ ప్రకటించారు. ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 (గాంధీ జయంతి) వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరగనున్నాయి. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యాలయంలో సేవా పక్షోత్సవాల నిర్వహణపై ఒక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో మాట్లాడుతూ భాజపా కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా



ఆమె పలు కీలకసూచనలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 75 ప్రాంతాల్లో రక్త దాన శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇది సమాజంలో ఆరోగ్య సేవలను ప్రోత్సహించడంతో పాటు, అవసరమైన వారికి సహాయం అందించే లక్ష్యంతో ఉంటుందన్నారు.

**స్వచ్ఛ భారత్ అభియాన్:**

గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు, పంచాయతీలు, ఇతర ప్రజా ప్రదేశాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడం ద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రాథమిక వైద్య సదుపాయాలను అందించడంలో సహాయపడతాయన్నారు.



## కేంద్ర పథకాల ప్రచారం:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడానికి మండల, జిల్లా స్థాయిలో ర్యాలీలు, సెమినార్లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా పథకాల లబ్ధిదారుల సంఖ్యను పెంచడం లక్ష్యంగా ఉంది. అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా, మైదాన ప్రాంతాల్లో మొక్కలు నాటడం ద్వారా 'నమో పార్కులు' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పార్కుల సంరక్షణ బాధ్యతను కూడా కార్యకర్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఆత్మ నిర్భర్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి అంశాలపై చిత్ర లేఖనం, క్విజ్‌లు, ఆటల పోటీలు నిర్వహించా లని సూచించారు. ఇవి యువతలో అవగాహన పెంచడంతో పాటు, సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయన్నారు.

## ప్రధానమంత్రి మోడీ ఆదర్శనేత: పీవీఎన్ మాధవ్

ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి, పట్టుదలతో సామాన్య కుటుంబం నుంచి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించడానికి, వారి త్యాగాలను గుర్తుంచుకునేలా అనేక కార్యక్రమా లను చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సమరయోధులను విస్మరించినా, మోడీ వారి గౌరవాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గౌరవాన్ని సంపాదించిందని, దేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని పీవీఎన్ మాధవ్ అన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడాన్ని అందరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.



## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి


ఈ సందర్భంగా, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని (ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి భాజపా నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాధాకృష్ణన్ విద్యా రంగంలో చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, ఆదారి ఆనంద్, మేకల హనుమంతరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



## భాజపాలో చేరికలు..

రాయదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ సహా ఐదుగురు కౌన్సిలర్లు భాజపాలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, భాజపా రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్‌లతో కలిసి విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపీవీఎన్ మాధవ్ కండువా కప్పగా పార్టీలో చేరారు. రాయదుర్గం మునిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస యాదవ్, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, ఏటూరి రమేష్, డిష్ గోవిందరాజులు, వన్నూరప్ప, ఎంపీపీ సలహాదారుడు దబ్బతి నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, గొల్ల రామాంజినేయు లు, బాబు భాజపాలో చేరినవారిలో ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై తాము భాజపాలో చేరినట్లు వారు తెలిపారు. వీరు పార్టీలో చేరడంతో రాయదర్గంలో పార్టీ బలోపేతం కానుందని శ్రీ మాధవ్ పేర్కొన్నారు.

# అందరిని కలుపుకునేదే హిందూ రాష్ట్ర



వామరాజు
సత్యమూర్తి



హిందూరాష్ట్రం కొందరికే పరిమితం కాదు. ఎవరిని వదులుకోదు. అందరిని కలుపుకుని అందరితోకలసి ముందుకు వెళ్లేదే అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ డా. శ్రీ మోహన్ భగవత్‌జీ పేర్కొన్నారు. “100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం – న్యూ హొరిజన్స్” అనే శీర్షికతో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సెప్టెంబర్ 17 నుండి 19 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగాయి. ఈ మూడురోజుల సదస్సులో శ్రీ మోహన్ భగవత్ ముఖ్యఅతిధిగా పాల్గొని “ఆర్ఎస్ఎస్ దృష్టిలో “భవిష్యత్ భారత్ ” అనే అంశంపై ప్రసంగించారు. “ హిందూ రాష్ట్రం అంటే కొందరు విపరీత అర్థాలు తీస్తారు. పలు ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తుతారు. హిందూ రాష్ట్రం ఒక వర్గానికే పరిమితమైనదని, ఇతర వర్గాలకు సంబంధించినది కాదని అంటారు. కాని ఇది సరికాదు. సంఘ్ సానుకూల దృక్పధం నుంచి పుట్టింది. వ్యతిరేకత నుండి పుట్టలేదు”. అని భగవత్ జీ స్పష్టత ఇచ్చారు.

భారతదేశం, సంస్థ కోసం ముందుకు సాగే మార్గంపై సంఘ్ అభిప్రాయాలను భగవత్ జీ వివరించారు. “హిందూ రాష్ట్రానికి” రాజకీయ అధికారంతో సంబంధం లేదని పేర్కొన్నారు. 40,000 సంవత్సరాలకు పైగా ఒకే డీఎన్ఏను పంచుకునే” “అఖండ భారత్” విశాలమైన భూభాగంలో నివసిస్తున్న ప్రజలను “బయటి వ్యక్తులు” హిందువులుగా పిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

“హిందూ రాష్ట్ర ప్రాముఖ్యతతో కూడిన పాలన ఉన్నప్పుడల్లా, అది మతం, విశ్వాసంతో సంబం ధం కలిగి ఉండేదికాదు. అందరికీ సమానన్యాయం ఉంటుంది, వివక్షత ఉండదు,” అని ఆయన తే ల్చి చెప్పారు. ఒక గ్రామంలో ముస్లింలు, క్రైస్తవు లు లేనప్పుడు సంఘ శాఖ ఎందుకు అవసరమ ని అడిగినప్పుడు, ఒకప్పుడు ఆర్ఎస్ఎస్ రెండవ సర్ సంఘచాలక్  ఎంఎస్ గోల్వాల్కర్ చెప్పిన ఒక కథను భగవత్ ఈ సందర్భంగా వివరించా రు. మొత్తం ప్రపంచంలో ముస్లింలు లేదా క్రైస్త వులు లేకపోయినా, హిందూ సమాజాన్ని నిర్వహించడానికి శాఖలు అవసరమని గోల్వాల్కర్ బదులిచ్చారు.

ఒక హిందువు ఎల్లప్పుడూ అందరినీ కలుపుకొని ఉంటాడు. వైవిధ్యాన్ని గౌరవిస్తాడు. ఇది ఐక్యతకు మూలం అని భగవత్‌జీ చెప్పారు. “ఒక హిందువు ఒకే దేవుడిని నమ్మడు. అతనికి అనేక రూపాలు ఉన్నాయి. అతనికి 33 కోట్ల రూపాలు ఉన్నాయని చెబుతారు. ఒకే గ్రంథం లేదా ఒక గురువు కాదు. బౌద్ధులు, జైనులు, శైవులు చాలా మంది ఉన్నారు. అనేక మతాలు ఉన్నాయి” అని ఆయన గుర్తు చేశారు.

“హిందువుకు అన్ని రకాల పూజలను అంగీకరించే స్వభావం ఉంది. అన్నీ ఒకే స్థానానికి చేరుకుంటాయి. ఏమార్గం తప్పుమార్గం కాదు. హిందూ అంటే అందరినీ కలుపుకోవడం. కలుపుకోవడం అనే దానికి పరిమితులు లేవు. మీ మార్గాన్ని అనుసరించండి. దానిని మార్చకండి, ఇతరులను మార్చడానికి ప్రయత్నించకండి. కానీ ఇతరుల విశ్వాసాన్ని గౌరవించండి. దానిని అగౌరవపరచకండి. విశ్వాసం కోసం పోరాడకండి. కలిసి ఉండండి’ అటువంటి సంప్రదాయాలు, సంస్కృతి ఉన్నవాడు హిందువు, ”అని భగవత్ జీ వివరించారు.

భగవత్ జీ హిందువులను నాలుగు వర్గాలుగా విభజించి, దేశ వైవిధ్యం దాని ఐక్యతకు ఆటంకం కలిగించదని పేర్కొన్నారు. “హిందువులలో నాలుగు వర్గాలు ఉన్నాయి. తమను తాము హిందువులుగా భావించుకుని దానిలో గర్వించేవారు. తమను తాము హిందువులుగా భావించుకుని దానిలో గర్వించనివారు. తాము హిందువులమని తెలిసి కూడా దాని గురించి ప్రస్తావించనివారు. తమను తాము హిందువులుగా భావించనివారు” అని ఆయన వివరించారు.

భారతదేశంలో నివసించే వారందరూ తమ ఉమ్మడి వంశపారంపర్యత, ఉమ్మడి సంస్కృతి కారణంగా హిందువులే అని సూచించారు. “ఐక్యంగా ఉండటానికి మనం ఏకరీతిగా ఉండాల్సిన అవసరం లేదు. వైవిధ్యం కూడా ఐక్యతను కలిగి ఉంటుంది. అభిప్రాయ భేదాల గురించి కూడా భగవత్‌జీ ఒక సందేశాన్ని ఇచ్చారు. “మీలో చాలామంది ఆర్ఎస్ఎస్‌ని ఇష్టపడకపోవచ్చు. ఇప్పుడు దానిని ఇష్టపడి ఉండవచ్చు. భిన్నమైన అభిప్రాయం లేదా దృక్పథాన్ని కలిగి ఉండటం నేరం కాదు. ఇది ప్రకృతి ఇచ్చిన ధర్మం. మనం విభిన్న అభిప్రాయాలను విని ఏకాభిప్రాయానికి చేరుకున్నప్పుడు, మనం అభివృద్ధి చెందుతాము.”

భగవత్‌జీ తన ప్రసంగంలో, భాజపాతో ఆర్ఎస్ఎస్ సంబంధాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. సంఘ్ స్వయంసేవకులను "రిమోట్ కంట్రోల్" చేయదని ఆయన స్పష్టంచేశారు. "సంఘ్, స్వయంసేవకుల మధ్య నిరంతరం కమ్యూనికేషన్ ఉన్నప్పటికీ, వారు "క్రమంగా స్వతంత్రులు అవుతారు. సంఘ్ అవసరం లేదు" అని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు.

"సంఘ్ స్వతంత్రమైనది, స్వయంప్రతిపత్తి కలిగినది. స్వయంసేవకులు కూడా అదే కోవకు చెందుతారు. వారు స్వతంత్రంగా కార్యరంగంలో పనిచేస్తారు. సంఘ్ వారిని ప్రత్యక్షంగా లేదా రిమోట్‌గా నియంత్రించదు. కానీ సంఘ్‌తో స్వయంసేవకుల సంబంధం విడదీయరానిది. స్వయం సేవకులు తమ అభిప్రాయలను ప్రకటిస్తారు. మాతో పంచుకుంటారు. సలహాలు తీసుకుంటారు. మాకుచెబుతారు. సహాయం తీసుకుంటారు. కాని మామాటే వినాలని వారిపై ఎటువంటి ఒత్తిడి లేదు." అని భగవత్ జీ వివరించారు. డా. భగవత్ ఒక సంస్థ ఎలా పనిచేయాలో వివరించారు. "ఒక సంస్థ, కార్యకర్తలు సరిగ్గా పనిచేయాలి. వారు తమ పనిని చేస్తూనే ఉంటారు. మేము వారికి చెబుతూనే ఉంటాము. క్రమంగా, వారు స్వతంత్రంగా, సొంత వ్యక్తిత్వంతో దృఢంగా మారతారు. వారికి ఇక సహాయం అవసరం లేదు. స్వయంసేవక్ ఆలోచనలు, ప్రవర్తన, విలువలు సరైన స్థితిలో ఉండాలనేది మా ఆలోచన.

ఆర్ఎస్ఎస్ తన గురించి సరైన, ప్రామాణికమైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరుకుంటుంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో, తరువాత దేశం పరిస్థితి గురించి కూడా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం తర్వాత "సైద్ధాంతిక జ్ఞానోదయం" అనేపాత్రను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు.

రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, దౌత్యవేత్తలు, సామాజిక కార్యకర్తలుసహా అన్ని రంగాల నుండి దాదాపు 1,300 మంది ఈ ప్రసంగంపై హాజరయ్యారు. చైనా, అమెరికా, రష్యాతో సహా 25 దేశాల నుండి దౌత్యవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, అనుప్రియ పటేల్, భాజపా ఎంపి కంగనా రనౌత్, శివసేన ఎంపి శ్రీకాంత్ షిండే, ఎన్‌డిఎ మిత్రుడు ఉపేంద్ర కుష్వాహా ఈ కార్యక్రమానికి హాజరైన రాజకీయ నాయకులలో ఉన్నారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తులు జెఎస్ ఖేహర్, రంజన్ గొగోయ్, కొంతమంది ఆర్మీ మాజీ చీఫ్‌లు కూడా ప్రేక్షకులలో ఉన్నారు.





అంతర్జాతీయ వాణిజ్యం స్వచ్ఛంధంగా జరగాలి..ఒత్తిడితో కాదు! డా. మోహన్ భగవత్ అంతర్జాతీయ వాణిజ్యం స్వచ్ఛందంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడితో కాదని డా. మోహన్ భగవత్ జీ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై అదనపు సుంకాలు విధించడం ప్రారంభమైన రోజునే ఆయన స్వదేశీ ఉత్పత్తులను ఎంచుకోవాలని భారతీయులకు విజ్ఞప్తి చేశారు. శతాబ్ది ఉపన్యాస శ్రేణిలో రెండవ రోజు ఆయన మాట్లాడుతూ "మనం స్వదేశాన్ని ప్రోత్సహించాలి, స్వావలంబన పొందాలి. స్వావలంబన అంటే దిగుమతులు లేదా ఎగుమతులను ఆపడంకాదు. అంతర్జాతీయ వాణిజ్యం కొనసాగుతుంది. కానీ అది ఒత్తిడిలో జరగకూడదు. మన వాణిజ్య విధానం స్వచ్ఛంద సహకారంపై ఆధారపడి ఉండాలి, బలవంతంపై కాదు" అని భగవత్ జీ తెలిపారు.

ప్రజలు మొదట స్థానికంగా పండించిన/ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ఎంచుకోవాలని, ఆపై ఇతర రాష్ట్రాల వస్తువులను, ఆపై ఇతర దేశాల వస్తువులను ఎంచుకోవాలని ఆయన సూచించారు "కోకాకోలా వంటి శీతల పానీయాలను ఎంచుకోవడం కంటే ఇంట్లో తయారుచేసిన నిమ్మరసం తాగండి. స్థానిక మార్కెట్ల నుండి వస్తువులను కొనండి. ఇతర రాష్ట్రాల నుండి చౌకైన పెట్రోల్ కోసం కూడా వెళ్లవద్దు" అని భగవత్ రోడ్లపై 'హర్యానాలో చౌకైన పెట్రోల్' అనే బోర్డులను ఉటంకిస్తూ పేర్కొన్నారు.

ఇతర సమాజాలు, మతాలకు చేరువ కావాలని పిలుపునిస్తూ, కులం సమాజంలో ఉందనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరని, అయితే అది 'మనందరికీ', దేశానికి చెడ్డదని భగవత్ జీ తేల్చి చెప్పారు. "కులం చెడ్డది, కానీ అది మన సమాజంలో ఉందని మనం కాదనలేము. దానిని వదిలించుకోవడానికి, మన పొరుగున ఉన్న ప్రజలను చేరుకోవాలని మనం నిర్ధారించుకోవాలి. అతను మొదటి తరగతి లేదా నాల్గవ తరగతి అనే దానితో సంబంధం లేకుండా కుల వివక్షత ఉండకూడదు ఎందుకంటే అందరికీ ఒకే దేవాలయాలు, నీరు, దహన సంస్కార స్థలాలు ఉండాలి" అని భగవత్ పిలుపిచ్చారు.

"భారతదేశం, మన సంస్కృతి, ప్రపంచం పట్ల మన ఆలోచనలను ప్రోత్సహించడానికి మన పరిధులను విస్తరించడం ముఖ్యం. మొదటి విస్తరణ పొరుగు దేశాలతో జరగాలి. భారతదేశంలోని చాలా పొరుగు దేశాలు ఒకప్పుడు

# దారిద్ర్య నిర్మూలనకు పండిట్ దీన్ దయాళ్ ఆలోచనలే ప్రేరణ




దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిని సమాజంలో ఉన్నత స్థానానికి తీసుకొచ్చేందుకు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు కీలక పాత్ర పోషించాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అన్నారు. విజయవాడలో భావ కమలం సామాజిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన, దీన్ దయాళ్ ఆలోచనలు భారతదేశంలో స్వయం సమృద్ధి, ఆత్మ నిర్భరతను సాధించే దిశగా ఎలా మార్గదర్శనం చేసాయో వివరించారు. 1965లో విజయవాడలో జనసంఘ్ సమావేశాల సందర్భంగా పండిట్ దీన్ దయాళ్ తన ప్రసిద్ధ 'ఏకాత్మ మానవవాదం' ఆలోచనలను ప్రకటించారని శ్రీమాధవ్ గుర్తు చేశారు. ఈ ఆలోచనలు భారతదేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి ఒక సమగ్ర దృష్టిని అందించాయని ఆయన పేర్కొన్నారు. "ఆత్మ నిర్భర్ భారత్ అనే ఆలోచన దీన్ దయాళ్ గారి స్ఫూర్తితోనే రూపుదిద్దుకుంది. ఈదిశగా ప్రధానమంత్రి నరేంద్రమోడీగారి నాయకత్వంలో దేశం స్వయం సమృద్ధి వైపు పయనిస్తోంది," అని ఆయన తెలిపారు. శ్రీ మాధవ్ మాట్లాడుతూ, అంతర్జాతీయ వేదికలపై భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎత్తిచూపా రు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశీ వివక్షతను ప్రదర్శిస్తున్న సమయంలో, ప్రధాని మోడీ సరళీకృత జీఎస్టీ (వస్తు సేవల పన్ను) విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణ ఫలితంగా దేశంలో 99 శాతం వస్తువుల ధరలు తగ్గాయి. ఇది చారిత్రక సాధనగా నిలిచింది." అని ఆయన వివరించారు. ఈ విధానం ద్వారా సామాన్య ప్రజల జీవన వ్యయం తగ్గడమే కాక, ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం సాధించడానికి దోహదపడిందని ఆయన అభిప్రాయపడ్డారు.

వేడుకల్లో ముఖ్య వక్తగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయుడు రాకా సుధాకర్, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనల గురించి విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యం గురించి ఇచ్చిన నిర్వచనంలో దీన్ దయాళ్ ఆలోచనలు ప్రతిధ్వనించాయని ఆయన అన్నారు. "వ్యక్తి నుంచి సమాజం వరకూ అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని దీన్ దయాళ్ గారి ఆలోచన. ప్రకృతితో సమన్వయం, సమాజంలో సమతుల్యత, వ్యక్తిగత బాధ్యతలు ఈ ఆలోచనలో కీలకమైన అంశాలు" అని సుధాకర్ వివరించారు. ఆర్థిక నిర్ణయాలు స్థానిక పరిస్థితులు, ప్రజల ఆలోచనలు, సాంస్కృతిక విలువల



ఆధారంగా ఉండాలని దీన్ దయాళ్ నమ్మినట్లు ఆయన తెలిపారు. "చివరి మనిషి వరకూ అభివృద్ధి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సిద్ధాంతం ఈ రోజు కూడా మనకు మార్గదర్శకంగా నిలుస్తోంది," అని ఆయన పేర్కొన్నారు. గో ఆధారిత వ్యవసాయ రైతుల రాష్ట్ర అధ్యక్షుడు ముత్తవరపు మురళీ కృష్ణ మాట్లాడుతూ, జాతీయవాద ఆలోచనలతో ప్రేరణ పొంది తాను సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. "దీన్ దయాళ్ గారి ఆలోచనలు సమాజంలోని అన్ని వర్గాల వారికీ స్ఫూర్తినిస్తాయి. గో ఆధారిత వ్యవసాయం ద్వారా రైతుల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు, సమాజంలో సుస్థిరతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం," అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా, గోవు ఆధారిత వ్యవసాయం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రజల్లోకి జాతీయవాదం

భావ కమలం వేదిక కన్వీనర్ చిగురుపాటి నరేష్ మాట్లాడుతూ, జాతీయవాద ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. "భావ కమలం ఒక గొంతుకగా పనిచేస్తూ, సమాజంలో సానుకూల మార్పులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. దీన్ దయాళ్ గారి ఆలోచనలు యువతకు స్ఫూర్తినిస్తూ, దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేస్తున్నాయి," అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రోటేరియన్ జివి రామారావు, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొన్నారు.

## హిందూ రాష్ట్ర

భారతదేశం మాత్రమే. వారు మన స్వంత ప్రజలు, భౌగోళికం ఒకటే. నదులు ఒకటే, అడవులు ఒకటే. ఇవి పటాలపై గీసిన కొన్ని గీతలు మాత్రమే. కాబట్టి, మానవులైన వారందరూ కలిసి రావాలి" అని భగవత్ సూచించారు. దేశాలు అవి ఉన్నట్లే ఉంటాయి కానీ "మనందరి కీ ఒకే సంస్కృతి ఉంది" అనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరని ఆయన గుర్తుచేశారు. "భారతదేశం అన్ని పొరుగు దేశాలలో అతిపెద్దది. అందువల్ల వాటిని జాగ్రత్తగా చూసుకోవడం మనబాధ్యత. మన పొరుగు దేశాలలో శాంతి, స్థిరత్వం చెక్కుచె దరకుండా ఉండేలా చూసుకోవాలి. వాటి పెరు గుదల, పర్యావరణంతో పాటు. అక్కడ వివిధ వర్గాలు, మతాలు ఉండవచ్చు, కానీ మనందరికీ ఒకే సంస్కారం (సంస్కృతి) ఉంది . దాని గురించి ఎటువంటి సందేహం లేదు," అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆర్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశ్యం "హిందూ దేశం జీవన లక్ష్యం పరిణామం" అని పేర్కొంటూ, భారతదేశంలో నివసించే ప్రతి ఒక్కరూ జాతి నిర్మాణానికి దోహదపడాలని భగవత్ హితవు చెప్పారు. "మనం స్వాతంత్ర్యం కోసం పోరాడు తున్నప్పుడు, దేశం కోసం చనిపోయే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు, మనం దేశం కోసం జీవించాలి అని సూచించారు.

"మన దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి. స్థాని క ఉత్పత్తులను ఎంచుకోండి. మీ పొరుగువారికి సహాయం చేయండి. సహజ వనరులను వృథా చేయవద్దు. మీ మాతృభాషలో మాట్లాడండి. మీ పిల్లలుకూడా అదే నేర్చుకునేలా చేయండి. అన్నిం టికంటే ముఖ్యంగా, నియమాలను పాటించండి. మీ లైసెన్స్‌లు గడువు ముగిసేలోపు పునరుద్ధరిం చుకోండి, ట్రాఫిక్ నియమాలను పాటించండి. ఎవరైనా మిమ్మల్ని రెచ్చగొడితే, దానికి పాల్ప డకండి. పోలీసులను ఆశ్రయించండి" అని భగవత్ జీ సూచించారు. చట్టాన్ని తమ చేతుల్లో కి తీసుకోకూడదని, భారతీయులు తమ పిల్లలను సమీపంలోని మురికివాడలకు తీసుకెళ్లాలని, అది వారిని వినయంగా, సున్నితంగా మారుస్తుందని ఆయన చెప్పారు.

"స్విట్జర్లాండ్‌కు తీసుకెళ్లే ముందు వారిని దేవా లయాలకు, మీ సమీపంలోని మురికివాడలకు తీసుకెళ్లండి" అని ఆయన తెలిపారు. ప్రపంచం లో పెరుగుతున్న అసహనం, తీవ్రవాదం గురిం చి ఆర్ఎస్ఎస్ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. దానిని 'వోకిజం', 'సంస్కృతిని రద్దు చేయడం'తో ముడిపెట్టారు. "మనం వారి దృక్కోణాన్ని, అభిప్రాయాలను ప్రతిఘటించకపోతే వారు మనల్ని నాశనం చేస్తారు" అని భగవత్ హెచ్చరించారు. ఈ ధోరణి ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తోందని చెబుతూ ఎందుకంటే పిల్లలే దీని బారిన ఎక్కువగా పడుతున్నారని తెలిపారు.

♣♣♣

# చరిత్ర సృష్టించిన ఉపాధ్యాయ నియామకాలు





భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ మెగా డీఎస్సీని రాష్ట్రాన్ని జ్ఞానేంద్రప్రదేశ్‌గా మార్చే చారిత్రాత్మక అడుగుగా అభివర్ణించారు. ఈ నియామకాలు ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే దిశగా ఒక మహత్తర ప్రయాణంగా ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం చేయడం ఒక చరిత్రాత్మక సంఘటనగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ చర్య రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతలో ఉత్సాహం, పండుగ వాతావరణాన్ని నింపిందని మాధవ్ తెలిపారు.

### మెగా డీఎస్సీ-2025: నభూతో నభవిష్యత్ ఘట్టం

మెగా డీఎస్సీ-2025 ద్వారా 16,000 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం ఒక అసాధారణ ఘట్టమని శ్రీ మాధవ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఉద్యోగ ప్రకటనలు లేక నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో మునిగిపోయిందని ఆయన గుర్తుచేశారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించి, 40 ఏళ్ల వయసు వారికి కూడా పరీక్షలకు అవకాశం కల్పించడం ద్వారా వేలాది మంది నిరుద్యోగుల కలలను నిజం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్య రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాక, యువతకు ఉద్యోగావకాశాలను అందించడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటిందని ఆయన అభిప్రాయపడ్డారు.

### సమాజంలో అత్యున్నత స్థానం

గురువు సమాజంలో అత్యున్నత స్థానాన్ని పొందుతారని, ప్రపంచంలో ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నవారైనా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జీవితాంతం గుర్తుంచుకుంటారని మాధవ్ అన్నారు. గురువు ఎప్పటికీ నిరంతర విద్యార్థిగా ఉంటాడని, ఈ మెగా డీఎస్సీ ద్వారా నియమితులైన కొత్త ఉపాధ్యాయులు తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన సూచించారు. ఈ నియామకాలు కేవలం ఉద్యోగాల కల్పనకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యారంగంలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకొచ్చే అవకాశంగా భావించాలని ఆయన కోరారు.

### రాష్ట్ర, దేశ ఆకాంక్షలకు అనుగుణంగా కృషి

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని శ్రీ మాధవ్ పిలుపునిచ్చారు. విద్యా రంగం ద్వారా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందంజలో నిలిపి, భవిష్యత్తులో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలని ఆయన ఆహ్వానించారు. ఈ లక్ష్య సాధనలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, వారి బాధ్యతలు అపారమైనవని ఆయన ఉద్ఘాటించారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన అన్నారు.

### 150 రోజుల్లో అద్వితీయ విజయం

మెగా డీఎస్సీ ప్రకటన నుంచి నియామక ఉత్తర్వుల పంపిణీ వరకు కేవలం 150 రోజుల్లో పూర్తి చేయడం ఒక అద్వితీయ విజయమని శ్రీ మాధవ్ కొనియాడారు. ఈ వేగవంతమైన ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమర్థతను, నిరుద్యోగుల పట్ల దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.








"Swasth Nari,
MEGA BLO
"Give Blood,
GIVE BLOOD SAVE LIFE


" Swasth Nari, Sash Parivar A
MEGA ONATION
" Give Blo : To Gether We


స్వస్థ్ నారీ
సశక్త్ పరివార్
అభియాన్

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.



# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌కు శ్రీకారం!

తన 75వ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17న ఉన్నతమైన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ గారు

దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో లక్షకు పైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు

## ప్రధాన లక్ష్యాలు

- **మహిళల సంపూర్ణ ఆరోగ్య రక్షణ:** రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం మరియు క్యాన్సర్ వంటి వ్యాధులకు సమగ్ర పరీక్షలు నిర్వహిస్తారు.
- **మాతృ, శిశు సంరక్షణ:** మాతృ మరియు శిశు మరణాల రేటును తగ్గించడానికి టీకాల మరియు పోషకాహార ప్రయోజనాలను అందిస్తారు.
- **రియల్-టైమ్ పర్యవేక్షణ:** SASHAKT పోర్టల్ ద్వారా ఈ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలవుతుంది.
- **సముదాయ భాగస్వామ్యం:** నిక్షయ్ మిత్రల వంటి వ్యవస్థల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఈ పథకం దేశవ్యాప్తంగా అమలు చేయబడుతుంది.



|apbjp.org |BJP4Andhra

Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com